

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక


GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162


**గరుడవాహనంపై లక్ష్మీవెంకటరమణుడు**




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 72 | గురువారం 12 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3


## దీక్ష విరమించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

వెలుగుమట్ల బాధితులకు ప్రభుత్వం నుంచి హామీ రావడంతో దీక్ష విరమణ - సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో దీక్ష విరమించిన కవిత,

విశారదన్ మహారాజ్ - నిమ్మరసం ఇచ్చి విరమింపజేసిన బీసీ కమిషన్ మాజీ చైర్మన్

2లో



## చంద్రబాబు ఉప ప్రధానా?..

చంద్రబాబు జాతీయ రాజకీయాల్లోకి వెళ్తారంటూ ప్రచారం

ఉప ప్రధాని అవుతారంటూ సోషల్ మీడియాలో ఊహాగానాలు

ఈ వార్తలపై తనదైన శైలిలో స్పందించిన వైఎస్ జగన్

రాష్ట్ర ప్రజలే భరించలేకపోతున్నారు.. దేశం ఏం భరిస్తుంది? అంటూ ఎద్దేవా

2లో



క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే సమస్యల ఆకళింపు

2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు

ఉగాదికి 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహప్రవేశాలు

రానున్న కాలంలో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గించేలా చర్యలు

సౌర వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలి

కలెక్టర్లకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

2లో





# సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

## నువ్వేమైనా కలెక్టరా?

పంచాయతీ కార్యదర్శిపై వైసీపీ నాయకుడి చిందులు

2లో



'నన్ను కమర్షియల్ ట్యాక్స్ కట్టమని అడిగేందుకు నువ్వెవరు? నువ్వేమైనా జిల్లా కలెక్టరా? లేక జిల్లా స్థాయి అధికారివా'? అంటూ ఓ వైసీపీ నాయకుడు పంచా యతీ కార్యదర్శిపై మంగళవారం చిందులు తొక్కాడు. వ్యాపార సము దాయాలకు హౌస్ ట్యాక్స్ కాకుండా కమర్షియల్ ట్యాక్స్ కట్టాలని పంచా యతీ కార్యదర్శి మహేష్ మంగళవారం నోటీసులు తీసుకుని ఆ వైసీపీ నాయకుడి ఇంటికి వెళ్లాడు. దీంతో ఆ నాయకుడు కార్యదర్శిపై తీవ్ర స్థాయిలో చిందులు తొక్కాడు.

## పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా

కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని

గల్ఫ్‌లో చిక్కున్న వారిని ఇండియాకు తీసుకుని వస్తున్నాం

అక్కడి ప్రభుత్వాలు భారత్‌కు అండగా నిలిచాయి

రాహుల్‌కు అభివృద్ధి గురించి తెలియదు

విమర్శించడమే రాహుల్‌కు తెలిసిన పని

కేరళం పర్యటనలో మోడీ గాటు విమర్శలు

2లో






## దోచుకో.. పంచుకో.. తినుకో..

2లో

## నినాదం వైసీపీ పేటెంట్

వైసీపీ నేతలపై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నిప్పులు చెరిగారు. బుధవారం రాజధాని అమరావతిలో దేవినేని ఉమా మాట్లాడుతూ.. దోచుకో.. పంచుకో.. తినుకో.. ఆ నినాదం వైసీపీ పేటెంట్ హక్కు అని స్పష్టం చేశారు. ఐదేళ్ళ ఆర్థిక విధ్వంసానికి పాల్పడి ఇప్పుడు కాగ్ నివేదకను వక్రీకరించి ప్రజలను మభ్యపెట్టే పనులు చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ శ్రీరంగ నీతులు చెప్పి.. ఢిల్లీలో తెల్లజెండా ఎత్తుతున్నారంటూ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంతో పోల్చితే దాదాపు 45 శాతం వరకు సంక్షేమ పథకాలకు కూటమి ప్రభుత్వం అదనంగా ఖర్చు చేస్తుందని వివరించారు. అభివృద్ధి - సంక్షేమంతో రాష్ట్రంలో కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కార్..

లెట్ వేగంతో నడుస్తుందని పేర్కొన్నారు. పరదాలు కట్టుకొని పరిపాలన చేయడం చేతగాక 11 సీట్లకు పరిమితమయ్యారంటూ వైసీపీ నేతలను ఎద్దేవా చేశారు.

## తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ్ ప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం



తెలుగులో ప్రమాణం చేసి అందరినీ ఆశ్చర్యపరిచిన శుక్లా

ప్రమాణం చేయించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్

కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులు

ఈ నెల 16 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం

2లో

## లోక్‌సభ స్పీకర్‌కు ఊరట..

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం తిరస్కరణ

మూజువాణి ఓటుతో వీగిపోయిన ప్రతిపక్షాల తీర్మానం

చర్చలో రాహుల్ గాంధీపై అమిత్ షా తీవ్ర విమర్శలు

చైర్‌లో కూర్చోకుండా కొత్త సంప్రదాయానికి తెరతీసిన ఓం బిర్లా

స్పీకర్‌ను ఇరుకున పెట్టాలనుకున్న విపక్షాల వ్యూహం విఫలం

2లో



# సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

సంక్షేమం, అభివృద్ధిపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలన్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. కలెక్టర్లకు వివిధ అంశాలపై లక్ష్యాలను సీఎం నిర్దేశించారు. అధికారులు-ప్రజాప్రతినిధుల కార్యక్రమాలపై సీఎం కార్యాచరణ ప్రకటించారు. గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చాం. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయి. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చాం. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా అమలు చేయాలి. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలి. ఎక్కడా చిన్న పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహప్రవేశాలు చేయిస్తాం. గత పాలనలో ట్రూ అప్ పేరిట విద్యుత్ ఛార్జీల భారం వేస్తే.. మేం ట్రూడౌన్ చేశాం. రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం అని తెలిపారు. మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టి ప్రభత్వ విధానాలపై క్లారిటీ ఇస్తున్నామని తెలిపారు. వెల్ఫేర్, డెవలప్‌మెంట్, గుడ్ గవర్నెన్స్ బ్యాలెన్సింగ్ చాలా అవసరమని చెప్పారు. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ ఈరోజు రీయాలిటీగా మారుతోందని సీఎం అన్నారు. 'పర్వాలేదు' అనే ఉదాసీనత కూడా చేయాల్సిన పనులపై ప్రభావం చూపుతాయని తెలిపారు. గతంలో విజన్ 2020 పెట్టినప్పుడు చాలామంది విమర్శించారని.. ఇప్పుడు అది ఫలితాన్ని ఇవ్వడంతో 2047వైపు అందరూ చూస్తున్నారని సీఎం అన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో నిర్దిష్టమైన టార్గెట్‌లను ఫిక్స్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈసారి 15 పాయింట్లను ఈ ఏడాది లక్ష్యాల కింద ఇస్తున్నట్లు చెప్పారు. 20 నెలల్లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని అన్నారు. ఏ సంక్షేమ కార్యక్రమం ఎప్పుడు చేస్తామో ముందే చెబుతామని.. దానికి తగ్గ ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఈ నెలలో 13వ 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు సీఎం. కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్రం కూడా రైతుల ఖాతాల్లో మిగతా సొమ్మును జమ చేస్తుందన్నారు. రైతు సంఘాలు, సాగునీటి సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు ఇలా వేర్వేరు ప్రతినిధులతో కలిసి 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని సమర్ధంగా తీసుకెళ్దామని సీఎం తెలిపారు. ఖరీఫ్‌కు ఇప్పటి నుంచే ప్రిపరేటరీ వర్క్ చేయాలని సీఎం సూచించారు. మే 15న నీటిని విడుదల చేస్తున్నామని, ఈ సీజన్లో ముందుగానే నీరు ఇస్తామన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తామని చెప్పారు. దివ్యాంగులకు 'ఇంద్రధనస్సు' పేరుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. చరిత్రలోనే తొలిసారి విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీలను ప్రవేశపెట్టామని.. వినియోగ దారులకు బెనిఫిట్ వచ్చేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యుత్ చార్జీలను 39 పైసలు తగ్గిస్తున్నామని.. తద్వారా వినియోగదారులపై భారం భారీగా తగ్గనుందన్నారు. 6 లక్షల సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలనేది టా÷-గ్గ÷ట్‌గా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా లక్ష మంది మహిళా పారిశ్రమికవేత్తలను తయారు చేయాలని నిర్ణయించామని సీఎం అన్నారు. అయితే ఏడాదిలోనే లక్షా 15వేల మందిని తయారు చేశామన్నారు. ఈ ఏడాది 5 లక్షల మందిని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఎస్టోనియా, ఇజ్రాయిల్, సింగపూర్‌లు ఎంట్రపెన్యూర్‌లను తీసుకువచ్చారని.. ఏపీలో కూడా ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినట్టు అగ్రిటెక్ కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను డీమ్డ్ యూనివర్సిటీగా తేవాలనే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పాదన ఓ సంపాదనా మార్గంగా మారాలని సీఎం చంద్రబాబు అన్నారు. వన్ ఫ్యామిలీ, వన్ ఎంటప్రెన్యూర్ కింద 1.12 లక్షల మంది మహిళా మైక్రో ఎంటప్రెన్యూర్‌లు తయారయ్యారని తెలిపారు. మే 15 నుంచే సాగుకు సిద్ధం అవుదామని.. ఏఐ అగ్రానమిస్ట్ సేవలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతీ వ్యవసాయదారుడికి ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. సమర్ధ నీటి నిర్వహణ చాలా కీలకమైన అంశమని.. నీటి భద్రత కోసం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.82 మీటర్ల మేర భూగర్భజలాలు గడిచిన రెండు నెలల్లో పెరిగాయన్నారు. మార్చి 1 నాటికి 8.10 మీటర్లలో భూగర్భ జలాలు ఉన్నాయని వెల్లడించారు. 90 రోజుల పాటు ఏప్రిల్ 1 నుంచి జూన్ నెలాఖరు వరకూ నీటి సంరక్షణా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నో సబ్ మె÷-జ్గ÷న్స్ విధానంలో కాలువల పూడికలు, చెరువుల లింకేజి లాంటి కార్యాచరణ చేపట్టాలన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 614 టీఎంసీల నీళ్లు రిజర్వాయర్లలో ఉన్నాయని సీఎం అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో సాగు సీజన్‌ను ముందుకు తీసుకువచ్చేలా ప్రణాళిక చేస్తున్నామని వెల్లడించారు. భూగర్భ జలాలు పెరిగితే ప్రభుత్వం ఇస్తున్న రూ.14 వేల కోట్ల విద్యుత్ సబ్సీడీలు భారం తగ్గుతుందన్నారు. వెలిగొండను జూలై నాటికి పూర్తి చేసి నీటిని ఇస్తామని... 30 ఏళ్ల క్రితం తానే శంకుస్థాపన చేశానని గుర్తుచేశారు. పోలవరం ప్రాజెక్ట్‌ను 2027లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు ప్రాధాన్యం క్రమంలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. 2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఎక్కడా భూ వివాదాలు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. పిటిషన్ కల్చర్‌ను తగ్గించేలా చర్యలు చేపట్టాలన్నారు. వాస్తవాలన్నీ పోర్టల్లో పెడితే వివాదాలు తగ్గుతాయన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారం కావాలని... అకౌంటబిలిటీ ఫిక్స్ చేయాలని తెలిపారు. భూ వివాదాలు లేకపోతే 70 శాతం సమస్యలు తగ్గుతాయని కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, మంత్రులు పాల్గొన్నారు.

# దీక్ష విరమించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత నిరవధిక దీక్షకు దిగిన విషయం తెలిసిందే. ప్రభుత్వం నుంచి వెలుగుమట్ల బాధితులకు హామీ వచ్చిన నేపథ్యంలో ఆమె తన దీక్షను సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విరమించారు.కవితతో పాటు ధర్మ సమాజ్ పార్టీ అధినేత విశారదన్ మహారాజ్ కూడా దీక్షను విరమించారు. జాతీయ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప జేశారు. వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కవిత ఖమ్మంలో సోమవారం రాత్రి నిరవధిక దీక్షను చేపట్టారు. పోలీసులు ఆమెను అడ్డుకుని హైదరాబాద్‌కు తరలించగా, నగరంలో ఆమె దీక్షను కొనసాగించారు. వెలుగుమట్ల భూదాన్ భూమిలో అర్హులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పంపిణీ చేశారు. వెలుగుమట్ల పేదలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. 412 మందిని అధికారికంగా గుర్తించి, పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తున్నామని అన్నారు. పట్టాలు పొందిన వారు రేపటి నుంచి తమ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని కూడా ధైర్యం చెప్పారు. వెలుగుమట్ల అంశంపై ప్రభుత్వం స్పందించడంతో కవిత దీక్ష విరమించారు. దీక్ష విరమణ సందర్భంగా కవిత మాట్లాడుతూ, తమ పోరాటం ఆగలేదని, కేవలం విరామం మాత్రమే అన్నారు. వెలుగుమట్ల బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అన్నారు. మన ఆందోళనలు, వెలుగుమట్ల ఆడపడుచుల నిరసనలతో ప్రభుత్వం దిగి వచ్చిందని అన్నారు.

# చంద్రబాబు ఉప ప్రధానా?..

టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి ఉప ప్రధాని అవుతారంటూ జరుగుతున్న ప్రచారంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాష్ట్ర ప్రజలే చంద్రబాబును భరించలేకపోతున్నారని, ఇక దేశ ప్రజలు ఎలా భరిస్తారని ఆయన ఎద్దేవా చేశారు. ఇవాళ ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ విలేకరి.. చంద్రబాబు జాతీయ రాజకీయాల్లోకి వెళతారని, ఉప ప్రధాని అవుతారని ప్రచారం జరుగుతోంది కదా అని జగన్‌ను ప్రశ్నించారు. దీనికి జగన్ బదులిస్తూ, "చంద్రబాబు ఉప ప్రధానా? ఎవరు చెప్పినారు సామీ.. గొప్ప సంగతే ఇది. చంద్రబాబును ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలే బరాయించలేకున్నారు.. ఉప ప్రధానిగా దేశ ప్రజలు ఏం బరాయిస్తారు" అంటూ సెటైర్లు వేశారు. ఇటీవల సోషల్ మీడియాలో చంద్రబాబు జాతీయ రాజకీయ ప్రవేశంపై విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన పదవిని వదులుకుని రాజ్యసభకు వెళ్లవచ్చనే వార్తల నేపథ్యంలో చంద్రబాబు కూడా అదే తరహాలో ఏపీ సీఎం పదవిని వదిలి కేంద్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలోనే ఆయన ఉప ప్రధాని అవుతారనే ప్రచారం కూడా జోరందుకుంది. ఈ ప్రచారంపై జగన్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా

ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు. బుధవారం కేరళంలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని ఇండియాకు తీసుకొస్తామని, ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని మోదీ విమర్శించారు. త్వరలో కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మోదీ అక్కడి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక ప్రసంగం చేశారు. విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని వదిలిపెట్టబోం. వారిని ఇండియాకు తీసుకొస్తాం. పశ్చిమాసియా సంక్షోభంలో మిగిలిపోయిన భారతీయులకు తగిన సాయం అందిస్తున్నాం. వాళ్ల క్షేమం, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. గల్ఫ్ కంట్రీస్‌లో ఉన్న భారతీయుల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్న అక్కడి ప్రభుత్వాలకు కృతజ్ఞతలు. మనవారి సేవలు గుర్తించి, తగిన సహాయం అందిస్తున్నాయి అక్కడి ప్రభుత్వాలు. ఆయా దేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాలు కూడా నిరంతరం పని చేస్తున్నాయి. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ దీనిపై రాజకీయం చేస్తోంది. రెచ్చగొట్టేలా, బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు చేస్తోంది. విదేశాల్లో ఉన్న భారతీయుల విషయంలో రాజకీయం చేయడం తగదన్నారు. ఒకవైపు ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంటే ఈ అంశంలో రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. డ్రోన్ల తయారీలో దేశ యువత సాధిస్తున్న విజయాల గురించి కాంగ్రెస్ యువరాజు కి అవగాహన లేదు. కేరళ సహా అనేక రాష్ట్రాల్లోని స్టార్టప్‌లు డ్రోన్లు తయారు చేస్తున్నాయి. సంకుచిత మనస్తత్వం గలవారు ఇలాంటి దేశ ప్రగతిని చూడలేరు. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి కేరళలో ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తాం. రాష్ట్రం పేరును కేరళ నుంచి కేరళంనకు మార్చినందుకు ఆనందంగా ఉంది. గత ప్రభుత్వాలు కేరళకు ఏమీ చేయలేదని మోదీ అన్నారు. ఈ పర్యటన అనంతరం తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపన చేయనుండడంతోపాటు వివిధ పథకాలను ప్రారంభించనున్నారు. ఈ రెండు రాష్టాల్లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. మరికొద్ది రోజుల్లో తమిళనాడు, కేరళలతోపాటు అసోం, మేఘాలయా, పుదుచ్చేరి అసెంబ్లీలకు మార్చి నుంచి మే మాసాల మధ్య ఎన్నికల నగారా మోగనుంది. దీంతో ఆయా రాష్టాల్లో అధికారం అందుకోవాలని బీజేపీ, కాంగ్రెస్‌తోపాటు వామపక్ష పార్టీలైన కమ్యూనిస్టు పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఆ క్రమంలో ప్రధాని మోదీ బుధవారం కేరళ, తమిళనాడుల్లో పర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

# లోక్‌సభ స్పీకర్‌కు ఊరట..

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. సుమారు 13 గంటల పాటు జరిగిన సుదీర్ఘ చర్చ అనంతరం, తీవ్ర గందరగోళం మధ్య తాత్కాలిక స్పీకర్ జగదాంబికా పాల్ నిర్వహించిన మూజువాణి ఓటుతో ఈ తీర్మానాన్ని తిరస్కరించారు. అవిశ్వాసంపై హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇస్తున్న సమయంలో ప్రతిపక్షాలు తీవ్ర నినాదాలతో సభను అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.స్పీకర్ ఓం బిర్లా పక్షపాతంతో, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఎంపీ మహ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనికి 118 మంది విపక్ష ఎంపీలు మద్దతు తెలిపారు. నిన్న చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్, ఇది వ్యక్తిగతంగా బిర్లాను లక్ష్యం చేసుకోవడానికి కాదని, పార్లమెంట్ గౌరవాన్ని కాపాడటానికే అని పేర్కొన్నారు. దీనికి బదులిచ్చిన పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, స్పీకర్ పనితీరును గట్టిగా సమర్థించారు. అయితే, చర్చకు సమాధానమిచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్షాల ఆరోపణలను తీవ్రంగా తిప్పికొట్టారు. స్పీకర్ స్థానం అత్యంత పవిత్రమైందని, ఆయన నిర్ణయాలను సుప్రీంకోర్టులో సైతం ప్రశ్నించలేమని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో, నేటి కాంగ్రెస్ మిత్రపక్షాలైన సమాజ్‌వాదీ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలే స్పీకర్లపై అవిశ్వాసం పెట్టాయని గుర్తుచేశారు. ఆ సమయంలో స్పీకర్లు చైర్‌లోనే కూర్చోగా, ఈసారి ఓం బిర్లా మాత్రం తీర్మానంపై నిర్ణయం వెలువడే వరకు చైర్‌లో కూర్చోకుండా కొత్త పార్లమెంటరీ సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని ప్రశంసించారు.ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అమిత్ షా లక్ష్యంగా చేసుకున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు రాహుల్ తరచూ విదేశీ పర్యటనలకు వెళ్తారని, బడ్జెట్, మహిళా రిజర్వేషన్ బిల్లు వంటి కీలక చర్చల్లో పాల్గొనడానికి ఎందుకు ఇష్టపడరని ప్రశ్నించారు. "సమావేశాలు వచ్చినప్పుడల్లా ఆయన విదేశీ పర్యటనలు ప్లాన్ చేసుకుంటారు. మరి విదేశాల నుంచి ఇక్కడ మాట్లాడతారా?" అని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. మొత్తం మీద స్పీకర్‌ను ఇరుకున పెట్టాలనుకున్న ప్రతిపక్షాల వ్యూహం ఫలించలేదు. పైగా ప్రభుత్వ ఎదురుదాడితో ప్రతిపక్షాలే ఆత్మరక్షణలో పడినట్లు కనిపించింది. ఈ పరిణామం విపక్షాలకు రాజకీయంగా ఇబ్బందికరంగా మారింది.

# తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ్ ప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం

తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా శివ్ ప్రతాప్ శుక్లా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ ఆయనతో ప్రమాణం చేయించారు. అయితే, ఉత్తరప్రదేశ్‌కు చెందిన శుక్లా అనూహ్యంగా తెలుగులో ప్రమాణం చేసి అక్కడున్న వారందరినీ ఆశ్చర్యపరిచారు. ఈయన తెలంగాణకు నాల్గవ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. వీరితో పాటు హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ బి.శివధర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం గవర్నర్ శుక్లాకు ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఈ నెల 16వ తేదీ నుంచి రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అదే రోజున ఉభయ సభలను ఉద్దేశించి కొత్త గవర్నర్ ప్రసంగించనున్నారు.గతవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న శుక్లాను తెలంగాణకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు తెలంగాణ గవర్నర్‌గా ఉన్న జిష్ణు దేవ్ వర్మను మహారాష్ట్రకు గవర్నర్‌గా నియమించారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు చెందిన శివ్ ప్రతాప్ శుక్లా, విద్యార్థి దశ నుంచే ఏబీవీపీలో చురుకుగా పనిచేశారు. 1989లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంలో పలు కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహించారు. అనంతరం 2016లో రాజ్యసభకు ఎన్నికై, కేంద్రంలోని మోదీ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా కూడా సేవలు అందించారు. 2023 ఫిబ్రవరిలో హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు.

## ఎస్సీ విద్యార్థుల ఖాతాల్లోకి 374 కోట్ల రూపాయల నిధులు

పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్స్ క్రింద ఎస్సీ విద్యార్థులకు బోధనా రుసుములు మరియు మెయింటెనెన్స్ చార్జీలను 2024-25 సంవత్సరం నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో చెల్లిస్తున్నాయన్న విషయమూ, అట్టి సొమ్ము విద్యార్థుల ఖాతాల్లోకి నేరుగా జమ చేయడం జరుగుతోంది. ఇందులో భాగంగా ఈ సంవత్సరంలో ఇప్పటికి రూ. 374.00 కోట్ల నిధులు, రాష్ట్రంలోని వివిధ కళాశాలలకు చెందిన 83239 మంది ఎస్సీ విద్యార్థుల ఖాతాల్లోకి నేరుగా జమ చేయడమైనది. ఇందులో రాష్ట్రప్రభుత్వం తన వాటా కింద రూ.173.00 కోట్లు విడుదల చేయగా కేంద్రప్రభుత్వం రూ. 201.00 కోట్లు విడుదల చేసింది. విద్యార్థులు తమకు చెందిన మెయింటెనెన్స్ అమౌంట్ ను మినహాయించుకుని, బోధానా రుసుమును (ట్యూషన్ ఫీజు) ఇతరేతర రుసుములను కళాశాలకు చెల్లించాల్సి ఉంటుంది. ఉపకారవేతన నిధులు జమ చేయబడిన విద్యార్థుల వివరాలు సంబంధిత కళాశాల ప్రిన్సిపల్స్ ఈ-పాస్ లాగిన్స్ లో పొందుపరచడం కూడా జరిగిందని తెలియజేస్తున్నాం.

# ధనధాన్యవర్ధినీ విశిష్టత

మంత్రాలయం మార్చి11 (నందిదినపత్రిక ప్రతినిధి) ధనధాన్యవర్ధినీ అమ్మవారు మనం ఆహారాన్ని తీసుకుంటున్నా నీకు నివేధన చేశాకే తీసుకుంటున్న భాగ్యాన్ని ప్రసాదంచు తల్లీ అని వేడుకోవాలి అమ్మవారిని. ధన ధాన్యవర్ధినీ అమ్మవారి అద్భుత నామం.ధనాన్ని, ధాన్యాన్నీ అధికగా ఇస్తారని అర్థం. ధాన్యాన్ని అధికంగా ఇస్తారని అర్థం. ధాన్యాన్ని అంటే ఆహారాన్ని అంటే అధికంగా ఇచ్చేది అమ్మవారే. అన్నీ ఆమెనే ఇస్తారు. ధర్మబద్ధంగా జీవించినపుడు తుఫాను లేదా భుకంపం వచ్చింది. బతకాలంటే అన్నపుముద్దో, గుక్కెడు పాలో కావాలి. కోట్ల రూపాయలు, బంగారం ఉన్నా ఉపయోగముండదు. అందుకని డబ్బును ధన్యత పొందటనికి ఉపయోగించాలి. ఆహారానికి మూడు దోషలు ఉంటాయి. అవి 1:జాతిదోష, ఉల్లి, ముల్లంగి మొదలైనవి తామస ఆహారం.2: ఆశ్రిత(పాత్ర)దోష-పాలు, కొబ్బరి నీరు మంచివే కానీ రాగిపాత్రలో ఉంచితే పాడౌతాయి. అనారోగ్యం తెస్తాయి. 3: నిమిత్తదోష, పండించే ప్రదేశం మంచిది కాకపోవడం. ఎక్కడ పండించాడో మాకెలా తెలుస్తుంది అనుకోవచ్చు. అందుకే అమ్మవారికి నివేధన చేసి ప్రసాదంగా తీసుకుంటే ఈదోషం ఉండదని భగవద్గీతలో పరమాత్మ అంటారు. మనుషుల స్వభావాన్ని బట్టి ఆహారం కూడా 3విధాలుగా- సాత్విక, రజో, తామస ఉంటుంది అని విష్ణు సహస్రంలో -అన్నం అన్నద ఏవచ-అని నామాలు వస్తాయి. అన్నాన్ని ఇచ్చేది ఆయనే. అన్నమే ఆయన అని అర్థం. ఈమద్యనే ఒక వ్యాసం చదివాను. పాల్ఘాట్/పాలక్కాడు గురించి అక్కడ నివసించేవారి సగటు వయస్సు 95 సంవత్సరాలు లేదా నూరు సంవత్సరాలు దాటిన వారు ఎక్కువగా ఉంటారట. ఇటు తమిళియన్ల నుంచి అటు కేరళవాసుల నుంచి ఎన్నో అనుమానాలను ఎదుర్కొంటున్నా వారు. అంత ప్రశాంతంగా ఎక్కువ కాలం జీవిస్తున్నారని ఆశ్చర్యం అందరికీ. కారణం ఏమి తేల్చారంటే వారు సాత్వికాహారాన్నే అదీ తక్కువగా తీసుకుంటారని వారి జీవితాల్లో ఆధ్యాత్మికత కూడా కొంచెం ఎక్కువగానే ఉంటుందని, అందుకని అమ్మవారిని -ఏఆహారాన్ని తీసుకుంటున్నా నీకు నివేధన చేశాకే తీసుకునే భాగ్యాన్ని ప్రసాదించు తల్లీ అని వేడుకోవాలి.



# నువ్వేమైనా కలెక్టరా?

'ఊర్లోని ప్రతీ వ్యాపార సముదాయానికి వెళ్లి కమర్షియల్ ట్యాక్స్ కట్టించుకుని నా ఇంటి ముందుకు రాపో' అంటూ దాడి చేసినంత పని చేసినట్లు స్థానికులు తెలిపారు. ఓ వైసీపీ నాయకుడు మండలకేంద్రంలో బస్టాండు సమీపంలో రోడ్డు పక్కన జీ ప్లస్ వనగా వాణిజ్య సముదాయాన్ని నిర్మించాడు.కింద ఉన్న విశాల మైన గదిని కెనరాబ్యాంకు శాఖకు అద్దెకిచ్చాడు. దీనికి ముందు భాగం లో ఏటీఎం సెంటర్ ఏర్పాటు చేశారు. ఏటీఎం పక్కనే ఫొటో స్టుడియో, దానిపై ఓ ప్రైవేట్ సంస్థకు చెందిన కార్యాలయం, దాని పక్కనే పో స్టాఫీసును ఏర్పాటు చేశారు. వీటన్నింటికి వేలాది రూపాయలు బాడు గలు వస్తున్నాయి. ఇదంతా బాగానే ఉన్నా ఆయన వాణిజ్య సముదా యానికి కమర్షియల్ ట్యాక్స్ కట్టకుండా గృహ సముదాయ పన్ను చెల్లిస్తూ చేతులు దులుపుకుంటున్నాడు. దీన్ని ప్రశ్నించిన పంచాయతీ కార్యదర్శిపై ఆయన చిందులు తొక్కాడు.

**బెదిరించాడు – పంచాయతీ కార్యదర్శి మహేష్** వ్యాపార సముదాయం యజమాని అయిన వలిపిరెడ్డి జనార్దనరెడ్డికి నోటీసులు ఇచ్చేందుకు వెళ్లిన మాట వాస్తవమే. కానీ అతను నోటీసులు తీసుకోకుండా, నాపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బెదిరించాడు. ఎవరికైనా చెప్పుకో కమర్షియల్ ట్యాక్స్ కట్టేదిలేదని చెప్పాడు. అందుకే నోటీసును జనార్దనరెడ్డి ఇంటిలోకి వేసి వచ్చా. ఇంకా రెండు నోటీసులు జారీ చేస్తాం. అప్పటికి కమర్షియల్ ట్యాక్స్ కట్టకపోతే ఉన్నతాధికారులుకు తెలిపి వారి ద్వారా కోర్టు నుంచి నోటీసులు పంపుతాం.

# దోచుకో.. పంచుకో.. తినుకో..

అన్న క్యాంటీన్, తల్లికి వందనం, ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్, అన్నదాత సుఖీభవ పథకాలతో కూటమి ప్రభుత్వం అగ్రస్థానం కల్పించిందని పేర్కొన్నారు. రూ. లక్షల కోట్లు అప్పులు చేసి, రూ. వేల కోట్ల పెండింగ్ బిల్లులు వదిలి నేడు రాష్ట్ర ఖజానా, మినిమమ్ బ్యాలెన్స్ గురించి మాట్లాడటం సిగ్గు చేటు అని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు విజన్ చూసి ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు వస్తున్నాయని సీనియర్ నేత దేవినేని ఉమా చెప్పారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం ఇద్దరు పంచాయితీ కార్యదర్శులు సస్పెన్షన్

రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' అమలులో అలసత్వం వహించిన అధికారులపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనను తీవ్రంగా పరిగణించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, సంబంధిత సిబ్బందిపై వేటు వేశారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతం చేయడంలో విఫలమైన ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫరూక్ నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం. సరోజపై ఈ చర్యలు తీసుకున్నారు. పై అధికారుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండానే విధులకు గైర్హాజరు కావడం, కార్యాలయ రికార్డుల నిర్వహణలో అస్తవ్యస్తంగా వ్యవహరించడం ఆమె సస్పెన్షన్‌కు ప్రధాన కారణాలుగా నిలిచాయి.

# వ్యవసాయానికి మరింత ప్రోత్సాహమిద్దాం



**ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేద్దాం**

**ప్రజల ప్రాణాల పట్ల అలక్ష్యం వహించడం సరికాదు**

**అధికారుల ఫీల్డ్ విజిట్లపై ప్రత్యేక పోర్టల్**

**ప్రభుత్వం పని చేసేది పేదల కోసం... సంపన్నుల కోసం కాదు**

**విద్యుత్ వినియోగదారులు... విద్యుత్ విక్రయదారులుగా మారేలా ప్రణాళిక**

**ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేపట్టాలి... ప్రజల్లో అవగాహన పెంచాలి**

**పంట కాల్వల పూడికతీత, చెరువుల లింకేజీకి 90 రోజుల యాక్షన్ ప్లాన్**

**జల్ జీవన్ మిషన్ గడువు పెంచడం శుభ పరిణామం**

**6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**అమరావతి నంది పత్రిక......**ఐటీ, క్వాంటం, ఏఐ వంటి రంగాల్లో కొత్త టెక్నాలజీలు, ల్యాబులు ఏర్పాటు చేస్తున్న తరహాలోనే.. వ్యవసాయానికి మరింత ఊతమిచ్చేలా అలాంటి వ్యవస్థలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ క్రమంలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తరహాలోనే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేద్దామని సీఎం ప్రకటించారు. రెండు రోజుల జిల్లా కలెక్టర్ల సమావేశం బుధవారం రాష్ట్ర సచివాలయంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగానికి ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజల్లో ప్రచారం కల్పించాలని.. అలాగే అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని యాక్షన్ ప్లాన్ రూపొందించారు. ఇదే సందర్భంగా ఇటీవల జరిగిన వివిధ ఘటనలపై సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వేట్లపాలెం బాణాసంచా పేలుళ్లు, శ్రీకాకుళంలో డయేరియా, రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటనల్లో అధికార యంత్రాంగం అలక్ష్యంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం బిలియనీర్ల కోసం పని చేయడం లేదని.. పేదల కోసం పని చేస్తోందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ప్రతీ మూడు నెలలకూ పాలనా అంశాలపై సమీక్ష చేసుకుని ముందుకు వెళ్తున్నాం. ఉన్న పరిమిత వనరులతోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను బ్యాలెన్సు చేస్తున్నాం. గతంలో కార్యాలయాల్లో కూర్చుని ఫైల్స్ రాసే పరిస్థితి నుంచి వర్చువల్ పని విధానాన్ని తీసుకువచ్చాం. గడచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకువచ్చాం. ప్రభుత్వం తెచ్చే విధానాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయి. వీటి అమలులో ఉదాసీనత వద్దు. 2047 స్వర్ణాంధ్ర విజన్ లో భాగంగా తెచ్చిన 10 సూత్రాలు అమలు చేస్తే సుపరిపాలన అందించేందుకు వీలవుతుంది. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా అమలు చేయాలి. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలి. ఎక్కడా చిన్న పొరపాటు కూడా దొర్లకుండా పారదర్శకంగా అమలు చేయాలి. 13 తేదీన అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులు విడుదల చేస్తున్నాం. కేంద్రం ఇచ్చే వాటితో పాటు రాష్ట్రం కూడా రైతుల ఖాతాల్లో మిగతా సొమ్ము జమ చేస్తుంది. రైతు సంఘాలు, సాగునీటి సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు ఇలా వేర్వేరు ప్రతినిధులు రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని సమర్ధంగా తీసుకెళ్దాం. ప్రజల్లోకి వెళ్లి... ఈ పథకం గురించి చెప్పాలి.. డబ్బులు విడుదల చేస్తున్నామని వివరించాలి. ఖరీఫ్ సాగు కోసం మే 15 తేదీన నీటిని విడుదల చేస్తున్నాం. సీజన్లో ముందుగానే నీరు ఇస్తాం. మే 15 నుంచే సాగుకు సిద్ధం అవుదాం. ఏఐ అగ్రానమిస్ట్ సేవలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతీ వ్యవసాయ దారుడికి ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలి"అని ముఖ్యమంత్రి సూచించారు.

**భూ వివాదాలు లేకుంటే 70 శాతం సమస్యలు తీరినట్టే...**

"ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తాం. జూన్ నెలలో మరికొన్ని ఇళ్లను లబ్దిదారులకు ఇస్తాం. ఇల్లు, ఇంటి జాగా కూడా మూడేళ్లలో ఇవ్వాల్సి ఉంది. ఇంద్ర ధనస్సు పేరిట దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు మరికొన్ని కార్యక్రమాలు అమలు చేయబోతున్నాం. గత పాలనలో ట్రూ అప్ పేరిట విద్యుత్ చార్జీల భారం వేశారు. తొలిసారి ట్రూ డౌన్ చేశాం. రూ.4,600 కోట్ల భారాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తోంది. ఈ ఏడాది 39 పైసల మేర విద్యుత్ కొనుగోలు ధర తగ్గిస్తాం. కుసుమ్ కింద 3 లక్షల పంప్ సెట్లు ఇస్తున్నాం. సబ్ స్టేషన్ యూనిట్ గా మైక్రో గ్రిడ్ ఏర్పాటుతో పాటు ప్రోజ్యూమర్ కాన్సెప్టును సమర్ధంగా అమలు చేయాలి. విద్యుత్ ఉత్పాదన ఓ సంపాదనా మార్గంగా మారాలి. విద్యుత్ వినియోగదారులు.. విక్రయదారులుగా మార్చేలా రూపొందించిన ప్రణాళికను సక్సెస్ చేయాలి. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ కింద 1.12 లక్షల మంది మహిళా మైక్రో ఎంట్రప్రెన్యూర్లను తయారు చేశాం. వచ్చే ఏడాదికి 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దేలా లక్ష్యంగా పెట్టుకున్నాం. 2047 నాటికి ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ ఏర్పాటు చేసుకునేలా లక్ష్యంగా పెట్టుకుందాం. సమర్ధ నీటి నిర్వహణ చాలా కీలకమైన అంశం. నీటి భద్రత కోసం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయి. గడచిన రెండు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 1.82 మీటర్ల మేర భూగర్భజలాలు పెరిగాయి. మార్చి 1 నాటికి 8.10 మీటర్లలో భూగర్భ జలాలు ఉన్నాయి. ఏప్రిల్ 1 నుంచి జూన్ నెలాఖరు వరకూ 90 రోజుల పాటు నీటి సంరక్షణా చర్యలు చేపట్టాలి. నో సబ్ మెర్జెన్స్ విధానంలో కాలువల పూడికలు, చెరువుల లింకేజి లాంటి కార్యాచరణ చేపట్టాలి. ప్రస్తుతం రాష్ట్రంలో 614 టీఎంసీల నీళ్లు రిజర్వాయర్లలో ఉన్నాయి. వచ్చే ఆర్ధిక సంవత్సరంలో సాగు సీజన్ ను ముందుకు తీసుకు వచ్చేలా ప్రణాళిక చేస్తున్నాం. భూగర్భ జలాలు పెరిగితే ప్రభుత్వం ఇస్తున్న రూ. 14 వేల కోట్ల విద్యుత్ సబ్సీడీలు భారం తగ్గుతుంది. వెలిగొండను జూలై నాటికి పూర్తి చేసి నీటిని ఇస్తాం. 30 ఏళ్ల క్రితం నేనే శంకుస్థాపన చేశాను. పోలవరం ప్రాజెక్టును 2027లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఉత్తరాంధ్ర, రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం. 2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తాం. ఎక్కడా భూ వివాదాలు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయాలి. పిటిషన్ కల్చర్ ను తగ్గించేలా చర్యలు చేపట్టాలి. వాస్తవాలన్నీ పోర్టల్లో పెడితే వివాదాలు తగ్గుతాయి. పీజీఆర్ఎస్ ద్వారా ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారం కావాలి. అకౌంటబిలిటీ ఫిక్స్ చేయాలి. భూ వివాదాలు లేకపోతే 70 శాతం సమస్యలు తగ్గుతాయి."అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**ప్రజల ప్రాణాల పట్ల ఉదాసీనత ఉంటే సహించం**

"శ్రీకాకుళం డయేరియా, రాజమహేంద్రవరం కల్తీ పాలు, వేట్లపాలెం బాణసంచా లాంటి ఘటనలు బాధాకరం. ప్రజల ప్రాణాలు లెక్క చేయకుండా ఎవరు వ్యవహరించినా కఠినంగా ఉంటాం. స్వార్థపరుల చేతుల్లోకి పరిస్థితులు వెళ్లడానికి వీల్లేదు. నీరు కలుషితం, పాలు కల్తీ అవుతుంటే ఆయా విభాగాలు ఏం చేస్తున్నాయి...? బాణా సంచా నిబంధనలకు విరుద్ధంగా తయారు చేస్తుంటే ఏం చేస్తున్నారు..? కలెక్టర్లు కనీసం 8 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే. సీనియర్ సెక్రటరీలు 4 రోజుల పాటు క్షేత్రస్థాయికి వెళ్లాలి. దీనిపై పోర్టల్ తయారు చేసి ఆన్ లైన్ లో పెట్టేలా సీఎస్ బాధ్యత తీసుకోవాలి. క్షేత్ర స్థాయి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాల్సింది కలెక్టర్లే...

ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదు. ఏది వాస్తవమో అధ్యయనం చేసుకుని తగిన నిర్ణయం తీసుకునే బాధ్యత కలెక్టర్లదే. ప్రభుత్వం పని చేసేది బిలియనీర్లు, ట్రిలియనీర్ల కోసం కాదనే విషయాన్ని అందరూ గుర్తు పెట్టుకోవాలి. సంజీవని ప్రాజెక్టును సమర్ధంగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలి. 72 లక్షల మందికి వివిధ ఆరోగ్య సమస్యలు ఉన్నట్టు స్క్రీనింగ్ లో తేలింది. ప్రతీ ఇంటికి సురక్షితమైన మంచినీరు అందించాలి. గత పాలకులు చేసిన తప్పు వల్ల జేజేఎం కింద నిధులు కోల్పోయాం. శాశ్వత పరిష్కారంగా ప్రాజెక్టులు పూర్తి చేసి ఉండాల్సింది. జేజేఎం కింద కేవలం రూ. 2 వేల కోట్ల నిధులను మాత్రమే గత ప్రభుత్వం ఖర్చు పెట్టింది. ఈ ప్రాజెక్టును కొనసాగించాలని కేంద్రాన్ని కోరాం. పాత స్కీంను రూ. 28 వేల కోట్లను ఖర్చు చేసేలా 2028 వరకూ పొడిగించారు. ఇది చాలా సంతోషించదగ్గ విషయం. ప్రతీ ఇంటికి సురక్షితమైన తాగునీరు ఇచ్చేలా కనెక్టు చేయాలి. స్థానిక నీటి వనరుల నుంచి నీటిని అందించేలా చూడాలి. 2 ఏళ్లలో జేజేఎం పథకాన్ని పూర్తి చేసుకుని ప్రతీ ఇంటికీ కుళాయి ఇవ్వండి. పైప్ లైను వేయడం కోసం రోడ్లను తవ్వేసి మళ్లీ సరి చేయకుండా వదిలేస్తున్నారు. ఈ విషయంలో ఖచ్చితంగా ఉండాల్సిందే. మేజిక్ డ్రెయిన్లను కూడా వేగంగా చేయండి. ఫైబర్ గ్రిడ్ ద్వారా ఇంటర్నెట్ ఇవ్వాలని ఆలోచన చేస్తున్నాం. వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు కూడా అమల్లోకి వస్తున్నాయి. ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమం చేపట్టాలి. స్వచ్ఛ సర్వేక్షణ్ మార్చి 15కు ప్రారంభం అవుతుంది. కనీసం 50 మున్సిపాలిటీలకు అవార్డులు రావాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు.. పరిసరాలను అందంగా తీర్చిదిద్దాలి. అమరావతి ప్రాంతంలో ఇరువైపులా చెట్లు, పూలతో రోడ్లు అత్యంత రమణీయంగా ఉన్నాయి. ఇతర ప్రాంతాలు కూడా అందంగా మార్చేలా చర్యలు తీసుకోవాలి."అని సీఎం చంద్రబాబు సూచించారు.

**ఈ నెల 23వ తేదీన ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన** "పాలనలో సాంకేతికతను మరింత తీసుకువచ్చేలా కార్యాచరణ. డేటా డ్రివెన్ గవర్నెన్సు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం కూడా గణనీయంగా పెరగాలి. డిజిటల్ లిటరసీని పెంచేలా ఈ ఏడాది లక్ష్యంగా పెట్టుకుందాం. మనమిత్ర వాట్సప్ గవర్నెన్సును కూడా ప్రజల్లోకి తీసుకెళ్లేలా చర్యలు తీసుకోండి. సెప్టెంబరులో ప్రాజెక్టులు పూర్తి చేసి యాక్షన్ టేకెన్ రిపోర్టు అందరి ముందు పెడతామని చెప్పాం. దానికి అనుగుణంగా కలెక్టర్లు పెట్టుబడుల ప్రతిపాదనలకు సంబంధించిన ప్రాజెక్టులపై వేగంగా నిర్ణయాలు తీసుకోవాలి. ప్రాజెక్టులన్నీ గ్రౌండ్ అయ్యే బాధ్యతను జిల్లా కలెక్టర్లు తీసుకోవాలి. మార్చి 23వ తేదీన అర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టును శంకుస్థాపన చేయబోతున్నాం. రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు కూడా త్వరలోనే ప్రారంభం అవుతాయి. 2028 మార్చిలోగా పూర్తి చేసేలా లక్ష్యం నిర్దేశించాం. కొప్పర్తి, ఓర్వకల్లు లాంటి ప్రాంతాలు పారిశ్రామిక క్లస్టర్లుగా తయారు కావాలి. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రజల్లోకి ప్రభుత్వ విధానాలు సమర్ధంగా వెళ్లాలి. పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీపై చర్చ జరగాలి. పీ4 కూడా ఓ గేమ్ చేంజర్. ఇది టేకాఫ్ కావడానికి కొంత సమయం పడుతుంది కానీ మంచి ప్రయోజనాలు వస్తాయి. కలెక్టర్లు పీ4ను మానిటర్ చేయాలి. 2047కి రూ.55 లక్షల తలసరి ఆదాయం వచ్చేలా చూడాలి. మహిళ సంఘాలు తయారు చేసే ఉత్పత్తులు స్వయం బ్రాండ్ తో మార్కెటింగ్ చేసేలా దృష్టి పెట్టాలి.

ఇరాన్ సహా ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న యుద్ధ ప్రభావాలు మనపై కూడా పరోక్షంగా పడుతోంది. ప్రవాసాంధ్రులు వేర్వేరు దేశాల్లో విస్తరించి ఉన్నారు. గుడ్లు, అరటి లాంటి ఉత్పత్తుల ధరలు ఈ కారణంగా పడిపోతున్నాయి. ప్రత్యామ్నాయ మార్కెట్లకు మన ఉత్పత్తులు చేరుకోవాలి. శాంతిభద్రతల విషయంలో రాజీ పడేదే లేదు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు పూర్తి స్థాయిలో కట్టుబడి ఉన్నాం. వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగంలో కేపీఐలు మెరుగు పడాలి. రూ.20 లక్షల కోట్లకు స్థూల ఉత్పత్తి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 15.1 శాతం మేర వృద్ధిరేటు లక్ష్యాన్ని కూడా సాధించేలా చర్యలు చేపడుతున్నాం. మన యువతకు నైపుణ్యాభివృద్ధి విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. ఏఐ, క్వాంటం లాంటి సాంకేతికతలోనూ మన యువతకు నైపుణ్యాలు పెరగాలి. జిల్లా కలెక్టర్లు, జిల్లా ఇంఛార్జి మంత్రులు, కార్యదర్శులు ఈ లక్ష్యాలపై దృష్టి సారించాలి."అని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు, సీఎస్ సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ కు అగ్ర తాంబూలం



**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 11:** ఆపదలో ఉన్న వ్యక్తులకు ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సహాయనిధికి అగ్ర తాంబూలం ఇచ్చి పేదలను ఆదుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తన స్వగ్రామమైన వేల్పనూరు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను పలువురు బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి ఆత్మకూరు మండలం ఏ కోడూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మధుసూదన్ రెడ్డి, లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ చౌటుపల్లి వెంకట సుధాకర్ లు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో బాధితుల పట్ల నాయకులు సరియైన రీతిలో స్పందించే వారు కాదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సహకారంతో సత్వరమే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద బాధితులకు అండగా నిలుస్తూ బాధితులను ఆదుకుంటూ ఉన్నారని పేర్కొన్నారు. ద్వారం రమణమ్మకు కాలు ఆపరేషన్ అయినందుకు 53000 రూపాయలు, చాకలి వెంకటలక్ష్మి అనే మహిళకు మోకాలు ఆపరేషన్ చేయించుకున్నందుకు 51 వేల రూపాయలు, పలుకూరి కావ్య శ్రీ అనే మహిళ అనారోగ్యం పాలైనందుకు 23, 300 రూపాయలు చెక్కుల రూపంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారని వారు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మధుసూదన్ రెడ్డి చౌటుపల్లి వెంకట సుధాకర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# గ్లకోమా పట్ల అప్రమత్తంగా ఉందాం..

## చూపును కాపాడుకుందాం

### జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్




**కర్నూలు, నంది పత్రిక.....**గ్లకోమా పట్ల అప్రమత్తంగా ఉండి, చూపును కాపాడుకుందామని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు.బుధవారం ప్రపంచ గ్లకోమా వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ కంటి ఆసుపత్రి నుండి రాజవిహార్ సెంటర్ వరకు నిర్వహించిన వాకథాన్ ర్యాలీని జాయింట్ కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి, కర్నూలు సంయుక్త ఆధ్వర్యంలో "ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు" మార్చి 8 నుండి మార్చి 14 వరకు ఘనంగా ప్రారంభమయ్యాయన్నారు. ఈ సంవత్సరం "గ్లకోమా రహిత ప్రపంచం కోసం ఐక్యమవ్వండి" అనే నినాదంతో ఈ అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. గ్లకోమా (నీటి కాసులు) అనేది కంటి చూపును హరించే నిశ్శబ్ద శత్రువు అని, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా అంధత్వాన్ని నివారించవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు. 40 ఏళ్లు పైబడిన వారు, కుటుంబంలో గ్లకోమా చరిత్ర ఉన్నవారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.భాస్కర్, కంటి వైద్యశాల సూపరింటెండెంట్ డా.సత్యనారాయణ రెడ్డి, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డా.యుగేందర్ రెడ్డి, జిల్లా అందత్వ నివారణ అధికారి డా.హిమబిందు, సుశీల నేత్రాలయ తరపున డా.సుధాకర్ రావు, డా.నేహా ,మోడరన్ ఐ హాస్పిటల్ తరపున డా.రాజశేఖర్, డా.అనిల్ కుమార్, రిటైర్డ్ సూపరింటెండెంట్ డా.గిడ్డయ్య , సభ్యులు డా.రామచంద్ర నాయుడు ,డా.నాగ సురేష్, డా.రాధిక, డా.పుష్పలత, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, వైద్యాధికారులు,పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పేదల వైద్యానికి సీఎం చంద్రబాబు భరోసా..

## 73 మందికి రూ.59 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

## పంపిణీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి.



**వెలుగోడు, మార్చి 11 నంది పత్రిక:** పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ఆర్థిక భరోసాగా నిలుస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర రెడ్డి తెలిపారు. బుధవారం వేల్పనూరు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 73 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.59 లక్షల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు సకాలంలో వైద్య చికిత్స అందేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుంది. పార్టీలకు అతీతంగా కేవలం అర్హత ఆధారంగానే ప్రభుత్వం ఈ నిధులను అందజేస్తోందని చెప్పారు. అవసరమైన వారు ఈ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుడ్డా

**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 11:** ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. బుధవారం ఎమ్మెల్యే స్వగ్రామమైన వేల్పనూరులో నియోజకవర్గం పరిధిలో 73 మంది లబ్ధిదారులకు 59 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యపరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులను బాధితులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా తీసుకొని సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను మంజూరు చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడిగిన సత్వరమే నిధులను మంజూరు చేస్తున్నందుకు ఎమ్మెల్యే బుడ్డా కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో 73 మందికి చెక్కులు మంజూరు కాగా బండి ఆత్మకూరు మండలంలోని ఈ దఫా అధికంగా మంజూరయ్యాయి. ఏ కోడూరులో ముగ్గురికి, ఎర్రగుంట్లలో ఇద్దరికీ, పెద్దదేలాపురంలో ఇద్దరికీ, పార్లపల్లిలో ఐదు మందికి,కడమల కాలువ, బండి ఆత్మకూరు, చిన్నదేవలాపురంలో ఒక్కొక్కరికి, సంత జూటూరులోఇద్దరికీ, సింగవరంలో ముగ్గురికి, లింగాపురంలో ముగ్గురికి, భోజనంలో ముగ్గురికి చొప్పున చెక్కుల మంజూరయ్యాయి. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు నగరపాలక సర్వసభ్య సమావేశం

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు నంది పత్రిక......** కర్నూలు నగరపాలక సంస్థ పాలకవర్గ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా ఉదయం 11 గంటలకు బడ్జెట్ సమావేశం, అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బడ్జెట్ ఆమోదం అనంతరం సర్వసభ్య సమావేశంలో మొత్తం 65 తీర్మానాలపై సభ్యులు చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారని పేర్కొన్నారు.స్థానిక ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా ఈ నెల 17న ప్రస్తుత పాలకవర్గం గడువు ముగియనున్న నేపథ్యంలో ఇది తుది సర్వసభ్య సమావేశంగా ఉండనుంది.

# జాగ్రత్తలతో కిడ్నీలను కాపాడుకుందాం

### అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం
### డా. కె. అనంతరావు
### కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ & ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్

**కర్నూలు నంది పత్రిక.....** ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మూత్రపిండాల దినోత్సవంను కిడ్నీ ఆరోగ్యంపై అవగాహన పెంచడం మరియు కిడ్నీ వ్యాధులను నివారించేందుకు జరుపుకుంటారు. 2026 సంవత్సరానికి ప్రజలను సంరక్షిస్తూడ భూమిని కాపాడుకుందాం) అనే అంశాన్ని ప్రధానంగా తీసుకున్నారు. ఈ అంశం రోగులకు మెరుగైన వైద్యం అందించడమే కాకుండా ఆరోగ్య సేవలు పర్యావరణానికి అనుకూలంగా ఉండే విధంగా నిర్వహించాల్సిన అవసరాన్ని కూడా గుర్తు చేస్తోంది. భారతదేశంలో ప్రస్తుతం దాదాపు 12 కోట్ల మంది దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధి తో బాధపడుతున్నారని అంచనా. వీరిలో ప్రతి సంవత్సరం సుమారు 2 లక్షల మంది చివరి దశ కిడ్నీ వైఫల్యం కు చేరుకుంటున్నారు. ఈ దశలో రోగులు జీవించడానికి డయాలసిస్ లేదా కిడ్నీ మార్పిడి చికిత్స అవసరం అవుతుంది. అయితే వీరిలో కేవలం 30 శాతం మందికే చికిత్స అందుతోంది. మిగిలినవారు చికిత్సా సదుపాయాల కొరత లేదా ఆర్థిక ఇబ్బందుల వల్ల చికిత్స పొందలేకపోతున్నారు. ఫలితంగా ప్రతి సంవత్సరం సుమారు 1.5 లక్షల మంది కిడ్నీ వ్యాధులతో ప్రాణాలు కోల్పోతున్నారు. వీరిలో చాలామందిని ముందుగానే గుర్తిస్తే చికిత్స ద్వారా రక్షించవచ్చు. ఈ ఏడాది థీమ్ మరో ముఖ్య అంశాన్ని కూడా ముందుకు తెస్తోంది. కిడ్నీ వైద్యంలో పర్యావరణ అనుకూల విధానాలు పాటించడం అవసరం. డయాలసిస్ జీవనరక్షక చికిత్స అయినప్పటికీ ఇది పెద్ద మొత్తంలో నీరు, విద్యుత్, ప్లాస్టిక్ వినియోగ వస్తువులు ఉపయోగించడంతో పాటు బయోమెడికల్ వ్యర్థాలు కూడా ఉత్పత్తి చేస్తుంది. దీంతో ఆరోగ్య రంగం పర్యావరణంపై కూడా ప్రభావం చూపుతుంది. అందుకే భవిష్యత్ తరాలకు సుస్థిరమైన వైద్యం అందించాలంటే పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్య సేవలు అందించాలి. కిడ్నీ వైఫల్యానికి అందుబాటులో ఉన్న చికిత్సలలో కిడ్నీ మార్పిడి (ట్రాన్స్‌ప్లాంట్) దీర్ఘకాలిక డయాలసిస్‌తో పోలిస్తే పర్యావరణానికి అనుకూలంగా ఉంటుంది. ఎందుకంటే ట్రాన్స్‌ప్లాంట్ తర్వాత నీరు, విద్యుత్, వైద్య వినియోగ వస్తువుల వినియోగం గణనీయంగా తగ్గుతుంది. అందుకే సమాజంలో అవయవ దానంపై అవగాహన పెంచడం చాలా అవసరం. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "జీవందాన్ డిసీజ్డ్ డోనర్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రోగ్రామ్" ద్వారా అవయవ మార్పిడి సేవలు మరింత విస్తరించాయి. ప్రజలు యివవఋఉఅఋఉ.అ.ఖజూ.స్త్రీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా అవయవ దాతలుగా నమోదు చేసుకోవచ్చు. జీవ దాతగా కిడ్నీ దానం చేయడం కూడా సురక్షితమే. దాతలకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నవారినే దాతలుగా ఎంపిక చేస్తారు. ఆధునిక ట్రాన్స్‌ప్లాంట్ వైద్యంలో రక్తగ్రూప్ తేడా ఉన్నా కిడ్నీ మార్పిడి చేయడం కూడా ఇప్పుడు సాధ్యమవుతోంది.

డయాలసిస్‌లో ఉపయోగించే డయాలైజర్లు, బ్లడ్ ట్యూబింగ్ సెట్లు, ఇతర వినియోగ వస్తువులు ప్రతి రోగికి సంవత్సరానికి సుమారు 300 కిలోల బయోమెడికల్ వ్యర్థం ఉత్పత్తి చేస్తాయి. ఈ ప్రభావాన్ని తగ్గించేందుకు తక్కువ బరువుతో, అధిక సామర్థ్యంతో ఉన్న డయాలైజర్లు, బయోడిగ్రేడబుల్ ప్యాకేజింగ్ పదార్థాలు, మెరుగైన రీసైక్లింగ్ విధానాలు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. సురక్షిత విధానాలను పాటిస్తూ డయాలైజర్లను మళ్లీ ఉపయోగించడం కూడా వ్యర్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. అదేవిధంగా తయారీ సంస్థలు డయాలైజర్ తయారీలో ఉపయోగించే పాలిమర్ పరిమాణాన్ని తగ్గించడం, రీసైకిల్ చేయగల ప్లాస్టిక్ వినియోగాన్ని పెంచడం ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నాయి. డయాలసిస్ యూనిట్లలో సోలార్ ప్యానెల్స్ వినియోగించడం ద్వారా కూడా కార్బన్ ఉద్గారాలను తగ్గించవచ్చు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా "గ్రీన్ డయాలసిస్" అనే భావన ప్రాముఖ్యత పొందుతోంది. ఇందులో తక్కువ నీరు వినియోగించే డయాలసిస్ యంత్రాలు, తక్కువ విద్యుత్ వినియోగంతో పనిచేసే విధానాలు, సమర్థవంతమైన చికిత్స సమయాలు, సరఫరా వ్యవస్థలో ప్యాకేజింగ్ వ్యర్థాలను తగ్గించే చర్యలు ఉంటాయి.

అయితే పర్యావరణాన్ని రక్షించే అత్యుత్తమ మార్గం కిడ్నీ వ్యాధులను ముందుగానే నివారించడం. మధుమేహం, రక్తపోటు నియంత్రణ, ఆరోగ్యకర జీవనశైలి, గ్రామీణ స్థాయిలో స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కిడ్నీ వ్యాధుల పురోగతిని తగ్గించవచ్చు. దీంతో డయాలసిస్ అవసరం కూడా తగ్గి పర్యావరణంపై ప్రభావం తగ్గుతుంది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సులభమైన పరీక్షలతోనే కిడ్నీ వ్యాధులను గుర్తించవచ్చు. రక్తపోటు కొలత, మూత్ర పరీక్ష, సీరమ్ క్రియాటినిన్ పరీక్షలు తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా 40 ఏళ్లు పైబడినవారు, మధుమేహం, రక్తపోటు, గుండె వ్యాధులు ఉన్నవారు, కుటుంబంలో కిడ్నీ వ్యాధి చరిత్ర ఉన్నవారు తప్పనిసరిగా స్క్రీనింగ్



చేయించుకోవాలి. ఆరోగ్య సిబ్బందికి కిడ్నీ వ్యాధులను ప్రారంభ దశలో గుర్తించేలా శిక్షణ ఇవ్వాలి. అవసరమైన చికిత్స ప్రారంభించి, అవసరమైతే డయాలసిస్ లేదా ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రాలకు రోగులను పంపాలి. చికిత్స ప్రణాళికలో రోగుల అవసరాలు, జీవన నాణ్యతను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. సమాజంలో కిడ్నీ వ్యాధుల కారణాలు, నివారణ, ముందస్తు పరీక్షలపై అవగాహన పెంపొందించడం ద్వారా ఈ వ్యాధి భారాన్ని తగ్గించవచ్చు. కిమ్స్ హాస్పిటల్, కర్నూలులో కూడా రోగుల ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. కిడ్నీ వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించడం, పురోగతిని తగ్గించే చికిత్సలు అందించడం, కిడ్నీ మార్పిడి కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించడం జరుగుతోంది. ఇప్పటివరకు కిమ్స్ కర్నూలులో 80కు పైగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించ బడ్డాయి. రాయలసీమ ప్రాంతంలో విజయవంతంగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ కార్యక్రమం నిర్వహిస్తున్న ఏకైక ఆసుపత్రిగా ఇది నిలుస్తోంది. ఈ ప్రపంచ మూత్రపిండాల దినోత్సవం సందర్భంగా కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, అవయవ దానాన్ని ప్రోత్సహించడం, పర్యావరణ అనుకూల వైద్య విధానాలను అనుసరించడం ద్వారా మనం ప్రజలను సంరక్షిస్తూ భూమిని కూడా కాపాడగలం.

# ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వాలి.



**వెలుగోడు మార్చి 11 నంది పత్రిక:** దరఖాస్తు చేసిన ప్రతి వ్యక్తికి ఇళ్ల స్థలాలు చూపించాలని, పక్కా గృహాలు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని , అర్హులైన వారికి పెన్షన్స్ ఇవ్వాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఏ. రాజశేఖర్,పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ కోరారు. సిపిఎం పార్టీ కమిటీ బృందం ఆధ్వర్యంలో బుధవారం వేల్పనూరు లో ఎం ఎల్ ఏ బుడ్డా రాజశేఖర్ రెడ్డి కీ అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క అర్జీదారునికి ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని, ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇవ్వడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సమస్య పరిస్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏ. రాజశేఖర్, ఏ. రణధీర్ లు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇసుక, ఇనుము, సిమెంట్, ధరలు పెరగడం వలన ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని పేద, మధ్యతరగతి కుటుంబాలు చిన్న చిన్న గదిలో నివాసం ఉంటూ ఇబ్బందులకు గురవుతున్నారని , కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో ఇంటి స్థలాల పంపిణీ చేయడానికి అంగీకారం తెలిపింది అన్నారు. తక్షణమే ఇంటి స్థలాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి సర్వే చేయాలని అర్హుల జాబితాను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఆత్మకూరు పట్టణంలో 2001, 2003లో దుద్యాల రోడ్డు, చక్రం హోటల్ వెనుక, మైనార్టీ కాలనీలో పట్టాలు వచ్చి నేటికీ స్థలాలు రానివారు అనేక మంది ఉన్నారని వారికి కూడా ఇళ్లస్థలాలు ఇవ్వాలని, జగనన్న కాలనీలలో ఇళ్ల స్థలాలు వచ్చి హైవేలో స్థలాలు కోల్పోయిన వారికి నేటికి స్థలాలు చూపించలేదని వారికి స్థలాలు చూపించాలని, ప్రభుత్వ స్థలాల్లో అనేక సంవత్సరాల నుంచి కాపురం ఉంటున్న పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్,ఏ సురేంద్ర,వీరన్న, షైక్ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పెద్దమ్మ అమ్మ వారిని దర్శించుకున్న మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ.

### శ్రీ పెద్దమ్మకు పూజలు నిర్వహించిన కోట్ల సుజాతమ్మ.




**బేతంచెర్ల మార్చి 11 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం లోగల ఆర్. బుక్కాపురం గ్రామంలో మంగళవారం నుండి జరుగుతున్న శ్రీ పెద్దమ్మ దేవర ఉత్సవాలకు, బుధవారం నాడు డోన్ మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మను బుక్కాపురం గ్రామ ప్రజలు మేళ తాళలతో స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు. పూల మాలలతో సత్కరించారు. అనంతరం కోట్ల సుజాతమ్మ శ్రీ పెద్దమ్మ అమ్మవారిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్. బుక్కాపురం గ్రామ ప్రజలను ఆత్మీయంగా మాట్లాడుతూ, ప్రజల యోగ క్షేమాలను తెలుసు కుంటూ,గ్రామంలో శ్రీ పెద్దమ్మ అమ్మ వారి దేవర మహోత్సవాలు, అంగ రంగ వైభవంగా,ఎంతో భక్తి శ్రద్దలతో గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలందరూ ఏకమై నిర్వహించడం,ఎంతో ఆనందంగా ఉందని సుజాతమ్మ తెలిపారు. గ్రామ దేవత శ్రీ పెద్దమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగాలని ఆకాంక్షించారు.



# దేశవ్యాప్త గ్యాస్ ధరల పెంపుపై నిరసన

### - కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక!



**నంద్యాల ప్రతినిధి. మార్చి 11 . (నంది పత్రిక ):** దేశవ్యాప్తంగా కోట్లాది మంది సామాన్య, మధ్యతరగతి కుటుంబాల జీవన ప్రమాణాలను గ్యాస్ ధరల పెరుగుదల అతలాకుతలం చేస్తోంది. ప్రభుత్వం చెప్పే సాకులు దేశ ప్రజల ఆకలిని తీర్చవు. గతంలో సామాన్యుడికి అందుబాటులో ఉన్న సిలిండర్ ధరను నేడు వేయి రూపాయలు దాటించి, సబ్సిడీని నామమాత్రం చేయడం దేశ ప్రజలను వంచించడమే! ధరల పెంపును వెంటనే రద్దు చేయాలి: పెంచిన గ్యాస్ ధరలను వెనక్కి తీసుకుని, దేశవ్యాప్తంగా పాత ధరలనే అమలు చేయాలి. సబ్సిడీ పునరుద్ధరణ: గ్యాస్ సబ్సిడీని సామాన్యుడికి ఉపయోగపడే విధంగా పూర్తి స్థాయిలో పునరుద్ధరించాలి. అంతర్జాతీయ కారణాలను సాకుగా చూపి, దేశ ప్రజల జేబులను గుల్ల చేయడం ఆపాలి. దేశంలోని ప్రతి గడప నుంచి వస్తున్న ఈ ఆవేదనను కేంద్ర ప్రభుత్వం గుర్తించాలి. లేనిపక్షంలో, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున పోరాటాలు తప్పవు అని నంద్యాల టౌన్ అధ్యక్షుడు దాసరి చింతలయ్య అన్నారు.

# పాఠశాల అభివృద్ధి కి విరాళం

**నంద్యాల ప్రతినిధి. మార్చి 11 . (నంది పత్రిక ):** మోడల్ ప్రైమరీ స్కూల్, రాయమాల్పురం. పాఠశాల అభివృద్ధి కోసం ప్రముఖ సీనియర్ న్యాయవాదులు, నంద్యాల అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు (రాయమాల్పురం గ్రామ వాస్తవ్యులు) కట్టుబడి హుస్సేన్ భాష గారు 10000/-(పది వేలు) విరాళాన్ని ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ నాయక్ కు అందజేశారు. అనంతరం హుస్సేన్ భాష మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషించడం నా అదృష్టమని, పాఠశాలకు ఎలాంటి సహాయ సహకారాల కోసంమైన తనను కలవచ్చని హెచ్ఎమ్ కు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఓబయ్య తదితరులు పాల్గొన్నారు




# 16 న విజయవాడలో రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఇఫ్తార్

### రాష్ట్రంలోని అన్ని జిల్లాల కేంద్రాల్లో ఇఫ్తార్ ఏర్పాట్లు
### ఇఫ్తార్ ఏర్పాట్ల కోసం రూ. 1.50 కోట్లు విడుదల

**అమరావతి మార్చి11. నంది పత్రిక:** పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రూ. 1.50 కోట్లు నిధులను విడుదల చేసింది. ముస్లిం మైనారిటీల కు అత్యంత భక్తిశ్రద్ధలతో కూడిన రంజాన్ మాసంలో సాయంకాలం ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 16వ తేదీన రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఇఫ్తార్ కార్యక్రమాన్ని విజయవాడలో ఏ-కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించేందుకు నిర్ణయించారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు రానున్న 4, 5 రోజులలో జిల్లా స్థాయి ఇఫ్తార్ కార్యక్రమాన్ని వారికి అనువైన రోజున నిర్వహిస్తారు. ఇఫ్తార్ ను జిల్లాస్థాయిలో ఆయా జిల్లాల కలెక్టర్లు, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా , మనోరంజకంగా



నిర్వహించాలని న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశించారు.

**రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు రూ.75 లక్షలు** విజయవాడ ఏ- కన్వెన్షన్ సెంటర్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేయబోయే రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కార్యక్రమానికి రూ. 75 లక్షలు మొత్తాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఇఫ్తార్ కోసం ప్రభుత్వం విడుదల చేసిన రూ. 1.50 కోట్లు మొత్తంలో రాష్ట్ర స్థాయి ఇఫ్తార్ నిర్వహణ కు పోను,మిగతా రూ. 75 లక్షలు మొత్తాన్ని జిల్లాల వారీగా కేటాయించి ఆయా జిల్లాల కలెక్టర్ల నేతృత్వంలో జిల్లాస్థాయిలో ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. ఇఫ్తార్ నిర్వహణకు నిధులు కేటాయిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లకు, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులకు నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అప్పజెప్పడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. వివిధ వర్గాల ప్రజలు ఇఫ్తార్ కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా ప్రజలందరిలో మత సామరస్యం, సోదరభావం, ఐక్యతాభావం పెంపొంది, తద్వారా సమాజ పురోగతి మరింత ముందుకు సాగుతుందని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# జాతీయ స్థాయిలో శాంతిరాం విద్యార్థుల ప్రతిభ

### -రిప్లి-2 కే26 టెక్నికల్ సింపోజియంలో మెరిసిన ఏఐఎంఎల్ విద్యార్థులు

**నంద్యాల ప్రతినిధి. మార్చి 11 . (నంది పత్రిక ):** నంద్యాల జిల్లా లోని రాజీవ్ గాంధీ మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియంలో శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) విద్యార్థులు ప్రతిభ కనబరచి కళాశాలకు గౌరవం తీసుకొచ్చారు. ఈ సింపోజియంలో దేశవ్యాప్తంగా వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులు పాల్గొని తమ సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించారు. ఇందులో భాగంగా నిర్వహించిన ఎస్క్యూఎల్ హంటర్ పోటీలో శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన అశ్వత్ కంఠ మెరిట్ సాధించి ప్రత్యేక ప్రతిభ చూపించారు. అదే విధంగా నిర్వహించిన కాగిల్ పోటీలో వై. అశోక్, కాసా క్రాంతి కిరణ్, కే. రోహిత్ కుమార్ గౌడ్ అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. ఇక అదే సింపోజియంలో నిర్వహించిన ప్రాంప్ట్ ఇంజినీరింగ్ పోటీలో శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన రాహుల్ బరికీ విశేష ప్రతిభ కనబరచి ద్వితీయ స్థానం సాధించి కళాశాలకు మరొక గౌరవాన్ని తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, విభాగాధిపతులు మరియు అధ్యాపకులు విజేత విద్యార్థులను అభినందించారు. ముఖ్యంగా డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం మరియు డా. జె. డేవిడ్ సుకీర్తి కుమార్ విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సాధించిన ఈ విజయాలు కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచాయని తెలిపారు.



# పాక్‌ను చిత్తుగా ఓడించిన బంగ్లాదేశ్

ఢాకా వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన తొలి వన్డేలో బంగ్లాదేశ్ ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. పాక్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తు చేసి సిరీస్‌లో శుభారంభం చేసింది. బౌలింగ్‌లో యువ పేసర్ నహిద్ రాణా, బ్యాటింగ్‌లో ఓపెనర్ తన్జిమ్ హసన్ తమీమ్ అద్భుతంగా రాణించి బంగ్లాకు సునాయాస విజయాన్ని అందించారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బంగ్లాదేశ్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. బౌలింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై నహిద్ రాణా తన పేస్‌తో పాక్ బ్యాటర్లను బెంబేలెత్తించాడు. క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ఐదు వికెట్ల ప్రదర్శనతో పాక్ పతనాన్ని శాసించాడు. దీంతో పాకిస్థాన్ జట్టు కేవలం 30.4 ఓవర్లలో 114 పరుగులకే కుప్పకూలింది.

అనంతరం 115 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ ఓపెనర్ తన్జిమ్ హసన్ తమీమ్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. పాక్ బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 42 బంతుల్లోనే 67 పరుగులు చేసి మ్యాచ్‌ను ఏకపక్షం చేశాడు. దీంతో బంగ్లాదేశ్ ఇంకా 209 బంతులు మిగిలి ఉండగానే కేవలం రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. పాకిస్థాన్ బౌలర్లలో షాహీన్ అఫ్రిది, మహమ్మద్ వసీమ్ చెరో వికెట్ పడగొట్టారు.

# చెర్లోపల్లెలో ఆలయాల ధ్వజస్తంభ ప్రతిష్ట

**ప్రముఖులను ఆహ్వానిస్తున్న నాయకులు, గ్రామ పెద్దలు**



**అవుకు మార్చి 11నందిపత్రిక** నంద్యాల జిల్లా, అవుకు మండలం చెర్లోపల్లె గ్రామంలో మార్చి 31 నుండి ఏప్రిల్ 2 వరకు శ్రీ గణపతి, ఉమా భోగ మల్లేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంత స్వామి, నవగ్రహాలు మరియు ధ్వజ స్థంభాల ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి మండల టిడిపి నాయకులు ఉగ్రసేనా రెడ్డి గ్రామ పెద్దలు ప్రముఖులకు ఆహ్వానాలు అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం టి.డి.పి సీనియర్ నాయకులు ఐ.వి పక్కి రెడ్డి, ఉగ్ర సేనా రెడ్డి గ్రామ పెద్దలు డోన్ డిఎస్పీ.పి శ్రీనివాసులుని ఆహ్వానించారు.వారి ఆహ్వానం మేరకు డిఎస్పీ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

# టంగుటూరు పెద్దమ్మ ను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే, ఆయన సోదరులు

**బనగానపల్లె మార్చి 11నందిపత్రిక** ప్రతి యేటా టంగుటూరు గ్రామంలో వైభవంగా జరిగే పెద్దమ్మ వారి జాతర ఈ ఏడు కూడా వైభవంగా జరుగు చున్నది బుధవారం గ్రామ వైసీపీ నాయకుల ఆహ్వానం మేరకు మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి దంపతులు, అయన సోదరులు తిరుపాల్ రెడ్డి, ప్రసాదరెడ్డి పెద్దమ్మ జాతరకు హాజరు అయి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్బంగా గ్రామ వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు పిలుపు మేరకు వారి స్వగృహాలకు వెళ్లి వారిచ్చిన విందును స్వీకరించారు కార్యక్రమం లో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు శివారెడ్డి, ఎంపిటిసి యన్నం మహానందిరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు కానాల నాగేశ్వర్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ గాలి హనుమంతు రెడ్డి,వైఎస్సార్సీపీ నాయకులు వంగాల సురేష్ కుమార్ రెడ్డి, బీరం సురేష్ రెడ్డి,దండే సుబ్బలక్ష్మిరెడ్డి, భీమిరెడ్డి జనార్ధన్ రెడ్డి,గోపాల్ రెడ్డి,వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు మాజీ శాసన సభ్యుల వెంట ఉన్నారు.



# నాగంపల్లి సొసైటీలో రైతుల తీసుకున్న అప్పులకు అధిక వడ్డీ మాఫీ చేసి రుణ విముక్తుల్ని చేయాలి : సిపిఎం



**కొత్తపల్లి – నంది పత్రిక:** మండలంలోని నాగంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో రైతులు తీసుకున్న పంట రుణాలకు వసూలు చేస్తున్న అధిక వడ్డీలను రద్దుచేసి రైతులని రుణ విముక్తుల్ని చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి స్వాములు కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి సుధాకర్ డిమాండ్ చేశారు బుధవారం కేడీసీసీ బ్యాంకు జిల్లా జనరల్ మేనేజర్ కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాంపల్లి వ్యవసాయ సహకార పరపతి సంఘం లో వడ్డీ లేకుండా పంట రుణాలు ఇస్తామని అధికారులు చెప్పడంతో చిన్న సన్న కారు రైతులు పంట రుణాలు తీసుకున్నారని అన్నారు 2019 సంవత్సరం తర్వాత సొసైటీ అధికారులు రైతుల వద్దకు వచ్చి మీరు వడ్డీలు చెల్లించండి ప్రభుత్వం మీకు తిరిగి మీ అకౌంట్ లో వడ్డీ డబ్బులు జమ చేస్తుందని చెప్పి వడ్డీ వసూలు చేశారు 2024 సంవత్సరం దాకా రైతులు వడ్డీ కడుతున్న రైతులకు తిరిగి వడ్డీ రాకపోవడం వల్ల20 24 నుండి వడ్డీ కట్టడం మానేశారన్నారు ఈ రెండు సంవత్సరాల కాలానికి రైతులు చేసిన అసలు అప్పులకు దాదాపు సమానంగా అపరాధ రుసుము పేరుతో చెల్లించాలని సొసైటీ అధికారులు నోటీసులు పంపడం దుర్మార్గమన్నారు వడ్డీ లేని రుణం అని చెప్పితేనే రైతులు రుణం తీసుకున్నారు తప్ప వడ్డీ అని చెబితే తీసుకునేవారు కాదన్నారు కొంతమంది రైతులకు ఎలాంటి అప్పులు తీసుకోకపోయినా అప్పు ఉన్నట్లు నోటీసులు పంపించారన్నారు 2015 ముందు సొసైటీలో తీసుకున్న రుణాలు రద్దయేనా అని చెప్పి 2015లో కొత్త రుణాలు ఇచ్చారని ఇప్పుడు ఆ రుణాలు రద్దు కాలేదని పాదాపులతోపాటు కొత్త అపులకు వడ్డీలకు వడ్డీలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు గతంలో పనిచేసిన సీఈవో రైతులు చెల్లించిన అప్పులకు రిసీట్లు కూడా సరి ఇవ్వలేదని ఆ రుణాలు అలాగే పేరుకుపోయారని దీనికి సొసైటీ బ్యాంక్ అధికారులు బాధ్యత వహించి రైతుల వడ్డీలను మాఫీ చేసి అప్పులు చెల్లించే విధంగా రైతులకు వెసులుబాటు కల్పించి రైతులను రుణ విముక్తుల్ని చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి. ఏసన్న రవి రైతులు దుర్గం వెంకట్ రెడ్డి కే శివారెడ్డి రమణారెడ్డి బొల్లు ప్రసాద్ బాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటాం





**-దోమల వ్యాప్తి చెందకుండా చూసుకోవాలి.**

**-వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**- మలేరియా స్టేట్ కన్సల్టెంట్ రామచంద్రుడు**

**కొత్తపల్లి – నంది పత్రిక:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటాం అని, దోషుల వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని మలేరియా స్టేట్ కన్సల్టెంట్ రామచంద్రుడు సూచించాడు. బుధవారం జిల్లా మలేరియా అధికారి చిమ్మె చంద్రశేఖర్ రావుతో కలసి స్థానిక కేజీబీవి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ముందు వంటశాల, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. వంటగది ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. పాఠశాల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమల వ్యాప్తిని అరికట్టవచ్చునన్నారు. లేకపోతే దోమలు అధికమై మలేరియా వ్యాధి భారీన పడడం కాయమన్నారు. దోమల నుంచి రక్షణ విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన నెట్స్ (దోమతెరలు) పరిశీలించి వాటిని తప్పకుండా. వాడాలని సూచించారు. దోమ తెరలు వాడడం వల్ల దోమకాటుకు గురికాకుండా ఉంటామని దానివల్ల మలేరియ సోకకుండా ఉంటుందన్నారు. విద్యార్థులు కూడా పరిశుభ్రంగా ఉండాలన్నారు. అదేవిధంగా కొత్తపల్లి, బావాపురం/గ్రామంలోని భోదకాలు వ్యాధితో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులను ఇంటింటివద్దకు వెళ్లి సమాచారం తెలుసుకున్నారు. వారికి మార్బిడిటీ మేనేజిమెంట్ డిజబులిటీ ప్రివెన్షన్ (ఎం ఎం డి పీ) (అనారోగ్య నిర్వహణ. వైకల్య నివారణ) ప్రోగ్రామ్ అనే ప్రపంచ ఆరోగ్య సంస్త ద్వారా జగ్గు, టబ్, టవల్, సోప్, అయిట్మెంట్ ఇచ్చారలేదా అని ఆరా తీశారు. భోదకాలు వ్యాధి గ్రస్తులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వ్యాధి పురోగతిని ఆపడానికి అవయవాల పరిశుభ్రత, చర్మ సంరక్షణ, ఇన్ఫెక్షన్లను రాకుండా చూసుకోవాలని సూచించారు. వీరివెంట హెల్త్ సూపర్వైజర్ గుర్రప్ప, హెల్త్ అసిస్టెంట్ శ్రీరాములు నాయక్, ఏఎన్ఎం మల్లీశ్వరి, కేజీబీవీ ప్రిన్సిపల్ క్రిష్ణాబాయి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ।

# బాల్య వివాహాలు, సైబర్ మోసాలు, మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమం



**కర్నూలు నంది 2.......** బాల్య వివాహాలు, సైబర్ మోసాలు, మహిళల భద్రత పై పోలీసులు అవగాహన పెంపొందించేందుకు గ్రామాలు, పాఠశాలలు మరియు సమావేశాల ద్వారా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ జిల్లా పోలీసు అధికారులకు సూచించారు.ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీసు అధికారులు గ్రామాలు, పాఠశాలలు సందర్శిస్తున్నారు.ర్యాలీల ద్వారా, గ్రామ సభలు , సమావేశాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్యంగా పోలీస్ సేవలపై, ×ఎ=ా కాల్స్ ప్రాముఖ్యత, విద్యార్థినులకు మహిళల భద్రత, సైబర్ మోసాల నుండి జాగ్రత్తలు, రోడ్డు భద్రత నియమాల గురించి వివరించారు. అదే విధంగా శక్తి యాప్, డయల్ 112 , చైల్డ్ లైన్ 1098, సైబర్ హెల్ప్ లైన్ 1930 టోల్ ఫ్రీ నంబర్ల వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈవ్ టీజింగ్, డ్రగ్స్ దుష్ప్రభావాలు, బాల్య వివాహాల నిరోధ చట్టం, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, మహిళల పై జరిగే నేరాల పై కూడా విద్యార్థులకు వివరించారు.

# పది విద్యార్థుల పై ప్రత్యేక ఫోకస్

**విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేస్తున్న గురువులు**

**సెలవు రోజుల్లోనూ సందేహాలు నివృత్తి . అదనపు తరగతులు**



**జూపాడు బంగ్లా మార్చి 11 (నంది పత్రిక)** పదవ తరగతి పరీక్షలకు మరో ఐదు రోజులు సమయం ఉంది. టెన్త్ లో మంచి ఫలితాలు రాబట్టేందుకు ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తున్నారు. టెన్త్ విద్యార్థులకు ప్రతిరో అదనపు తరగతులను నిర్వహించడం సెలవుల దినాలలో కూడా తరగతులు నిర్వహించి ప్రత్యేక బోధన చేయడం, విద్యార్థులను సాన పెడుతూ వారిలో పరీక్షల టెన్షన్ లేకుండా సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎప్పటికప్పుడు సలహాలు ఇస్తూ వారిలో పరీక్షల ఒత్తిడి లేకుండా చేస్తున్నారు. ప్రతిరోజు రోజుకొ సబ్జెక్టుల స్లిప్ టెస్టులు ప్రిపేర్ పరీక్షలు పూర్తవుగా, పబ్లిక్ పరీక్షల నమూనాగా ప్రస్తుతం టెన్త్ విద్యార్థులకు ప్రస్తుతం గ్రౌండ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. ఆయా పాఠశాలలో తాము బోధించే సబ్జెక్టులలో విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించాలన్న పట్టుదలతో ఉపాధ్యాయులు టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి దేశాల మేరకు వందరోజుల కార్యచరణ అమల్లో భాగంగా ప్రతిరోజు సబ్జెక్ట్ ఉపాధ్యాయులే ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రత్యేక రెమిడీయల్ తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులను సబ్జెక్టుల వారిగా చదివించి, వారి సందేహాలను ఉపాధ్యాయులు నివృత్తి చేశారు.

**మెరుగైన ఫలితాల సాధనే లక్ష్యం...** టెన్త్ పరీక్ష ఫలితాలలో మెరుగైన ఫలితాలు సాధనే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలల్లోనూ వందరోజుల కార్యాచరణ ప్రణాళిక పక్కగా అమలు చేస్తున్నారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని తెలుసుకునే వెలుసుబాటు కలిగింది. దీంతో రైజింగ్ స్టార్స్ ను షైనింగ్ స్టార్స్ గా తయారు చేస్తున్నారు. గ్రాండ్ స్లిప్ టెస్ట్ లు నిర్వహించి ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసి పిల్లల ప్రగతిని అంచనా వేసి వారిలో ఉన్న లోపాలను సరి చేస్తున్నారు. చిన్న మద్దిలేటి ఎంఈఓ

# కస్తూర్బా గాంధీ పాఠశాల లో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**- ప్రిన్సిపాల్ వి.శ్యామల**



**ఆత్మకూరు – నంది పత్రిక :** మండల కేంద్రంలోని ఆత్మకూరు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో 2026 నుండి 27 విద్య సంవత్సరానికి గాను ఆరవ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసి గ్రూపులో చేరుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ వి. శ్యామల తెలియజేశారు. ఈనెల 12వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని విద్యార్థులు ఆన్లైన్లో ఫ్ట్రజూం: // ఖజూఎస్త్రఎజ.ఖజూఎటంం.అఅ లో దరఖాస్తు చేసుకున్న తర్వాత ఆన్లైన్ జిరాక్స్ పేపర్ కస్తూరిబా పాఠశాలలు అందజేయాలని తెలిపారు. ఆరవ తరగతిలో 40- సీట్లు మరియు ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసి లో 40- సీట్లు ఉన్నాయని తెలిపారు. మధ్యలో బడి మానేసిన పిల్లలు, తల్లిదండ్రులు లేని పిల్లలు మరియు తల్లి గాని తండ్రి గాని లేని విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత కల్పించబడును అని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూర్ కేజీబీవీ కళాశాల ప్రిన్సిపల్ వి. శ్యామల తెలియజేశారు.

# 16వ వసంతంలోకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.

**వైసిపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకుందాం.**

**బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి.**



**బేతంచెర్ల మార్చి 11 ( నంది పత్రిక).** 12.03.2026 గురువారం ఉదయం 08:30 గంటలకు బేతంచెర్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, వైసిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహింతురు.వైసిపి అధినేత మాజీ సీఎం సంక్షేమ సామ్రాట్ అభివృద్ధి ప్రదాత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భవ దినోత్సవం శుభ సందర్భంగా,రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు, బేతంచెర్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వైసీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించబడును. అనంతరం శేషారెడ్డి హై స్కూల్ దగ్గర వైయస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసే కార్యక్రమం జరుగును.కనుక రేపు అనగా 12-03-2026 గురువారం ఉదయం 08:30 గంటలకు బేతంచెర్ల పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయం దగ్గరికి రావాలయునని కోరుచున్నాము.ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు, సర్పంచులు,ఎంపీటీసీలు,మాజీ ఎంపీటీసీలు,వార్డ్ మెంబర్లు,మాజీ వార్డ్ మెంబర్లు,వైసిపి వివిధ అనుబంధ విభాగం,పార్టీ విభాగం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులు,మాజీ,తాజా వివిధ చైర్మన్లు,వైయస్సార్ కుటుంబ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పోల్కొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయవలసిందిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం బేతంచెర్ల వారు తెలిపారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ లో తిరుపతిని ప్రథమ స్థానంలో నిలుపుదాం.



**కమిషనర్ ఎన్.మౌర్య.**

**తిరుపతి బ్యూరో చీప్ మార్చి 11 నంది పత్రిక** స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో తిరుపతిని మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగరపాలేక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. స్వచ్ఛంద్ర కార్పొరేషన్, ఆధ్వర్యంలో బుధవారం కచ్చపి ఆడిటోరియంలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్వర్ణ వార్డు కార్యదర్సులు, మెప్మా సభ్యులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరం స్వచ్ఛ సర్వేక్షన్ 2026 లో ప్రథమ స్థానంలో నిలిచేందుకు ప్రజలు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. గత ఏడాది చేసిన తప్పులు పునరావృతం కాకుండా అందరూ సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. చెత్తను వేరు చేయడం, తరలింపు, ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం, పలు ప్రాంతాలను సుందరీకరణ చేయడంలో వెనుకబడ్డామని తెలిపారు. ముఖ్యంగా చెత్త సేకరణ కు వెళ్లే వారు ప్రజలతో మార్యాదపూర్వకంగా మెలగాలని తెలిపారు. పారిశుద్ధ్యం, సుందరీకరణ, మరుగుదొడ్ల నిర్వహణ, డ్రైనేజి శుభ్రం చేయడం వంటివి బాగా చేయాలని అన్నారు. ఈ సంవత్సరం ఉత్తమ స్థానం సాధించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ శిక్షకులు శ్రీనివాస్, స్వర్ణ వార్డు కార్యదర్సులు, మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.



# పాడి రైతులకు 50% సబ్సిడీతో పశువుల దాణా పంపిణీ

**వెలుగోడు, మార్చి 11 (నంది పత్రిక):** పాడి రైతులకు ప్రోత్సాహం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడీతో పశువుల దాణా పంపిణీ కార్యక్రమం బుధవారం వెలుగోడులో జరిగింది. వెలుగోడు పశువైద్యశాల ఏడి పాడి రైతులకు దాణా బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెలుగోడు సబ్ డివిజన్ పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ ఆకుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలానికి మొత్తం 4.5 టన్నుల పశువుల దాణా మంజూరైన వరకు. ఇందులో వెలుగోడుకు 1.5 టన్నులు, రేగడగూడూరుకు 1.5 టన్నులు, మోతుకూరుకు 1.5 టన్నులు కేటాయించినట్లు చెప్పారు.పశువులకు ఈ దాణా ఇవ్వడం వల్ల పాల దిగుబడి పెరుగుతుందని ఆయన అన్నారు. ఒక 50 కిలోల బస్తా ధర రూ.1100 కాగా, ప్రభుత్వ 50 శాతం సబ్సిడీతో రైతులకు రూ.550కే అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిన నేపాలి గూర్ఖా కు శస్త్ర చికిత్స నిమిత్తం 80 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన ఆయుష్ యోగా , భారత్ వికాస్ పరిషత్ మరియు దాతలు



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 11 ( నంది పత్రిక )** రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోయిన నేపాలి నుంచి వచ్చిసిరివెళ్ల గ్రామంలో గుర్కా వృత్తి కొనసాగిస్తున్న 33 సంవత్సరాల కృష్ణకు నంద్యాల నెరవాటి హాస్పిటల్ నందు రేపు శస్త్ర చికిత్స చేయడం జరుగుతుంది ఈ సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షులు కందే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం సిరివెళ్ల గ్రామం నుండి శస్త్ర చికిత్స నిమిత్తం నన్ను కలవగా నంద్యాల ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ సుమన్ కుమార్ కందూరి గారిని కలవగా సిటీ స్కాన్ చేపించి పరిశీలించగా మోకాళ్ల వద్ద కట్ అయినది అని తెలిపారు,

దీనికి తప్పనిసరిగా ఆపరేషన్ చేసి నయం చేయవలసింది కానీ ఒట్టి కట్టు ద్వారా నయం కాదని తెలిపారు, ఈ విషయాన్ని యోగా సభ్యులకు, భారత్ వికాస్ పరిషత్ సభ్యులకు మరియు సోషల్ మీడియాలో స్టేటస్ లో ప్రచురించగా సుమారు 120 మంది దాకా స్పందించి 70 వేల రూపాయలు అకౌంట్ లో వేశారు, అలాగే నా వంతు సహకారంగా 10, 116 మరియు దాతల సహకారంతో అకౌంట్లో పడిన 70 వేల రూపాయలను ఈరోజు ఎస్బిసిఐ మల్లికార్జున గుప్తా గారి చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్బిసిఐ మల్లికార్జున గుప్త గారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు నుంచి యోగాతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇప్పుడు దేశం కానీ దేశం నుంచి వచ్చిన నేపాల్ వాసి కృష్ణకు కాలు విరిగిన విషయం తెలుసుకొని కండె ఆనంద్ గురూజీ బాధ్యతలు తీసుకుని గత రెండు రోజుల నుండి ఎవరికి భారం లేకుండా కేవలం 500 రూపాయలు చెల్లిస్తే గూర్ఖా అతని వృత్తి కొనసాగించుకుంటాడని సోషల్ మీడియాలో ప్రచురించడంతో అనేకమంది స్పందించి ముందుకు వచ్చినందుకు దాతలకు ధన్యవాదాలు తెలుపుతూ బాధితులకు నా వంతు సహకారం కూడా అందిస్తానని తెలిపి, ఇంకనూ తక్కువైన మొత్తాన్ని మిగిలినవారు వీరిని ఆదర్శంగా తీసుకుని మానవత్వంతో ముందుకు వచ్చి సహకారం అందించవలసిందిగా కోరుకుంటూ ఖండే ఆనంద్ గురూజీని అభినందించారు. ఇంకనూ సుమారు 70 వేల రూపాయలు పైన ఆపరేషన్కు మరియు మూడు నెలలకు పైగా గూర్ఖా కు పూట గడవడం కొరకు నిత్యావసర వస్తువులు ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం ఉన్నది, సహకారం అందించిన దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము ఇంకను అవసరమైన మొత్తం కొరకు స్పందించి సహకారం అందించవలసిందిగా కోరుకుంటున్నాము అని ఆనంద్ గురూజీ తెలియజేశారు ఈ సందర్భంగా కౌన్సిలర్ కందే శ్యాంసుందర్లాల్ గారు మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం ఆనంద్ గురూజీ భారత్ వికాస్ పరిషత్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలంలోనే సుమారు 12 లక్షల రూపాయలతో దాతల సహకారంతో కృత్రిమ దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు ఏర్పాటు చేయడం మరియు కుట్టు మిషన్లు సైకిళ్లు గ్రైండర్లు అందజేసిన విషయం అందరికీ తెలిసింది ఇప్పుడు మరలా పొట్టకూటి కొరకు నేపాల్ నుండి వచ్చి సిరివెళ్ల గ్రామంలో కృష్ణ అనే యువకునికి కాలు విరగడంతో దాతలకు తెలియజేసి సుమారు 70 వేల రూపాయలు వసూలు చేయడమే కాక తన సొంత డబ్బులు 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్న కందే ఆనంద్ గురూజీని అభినందిస్తూ గుర్కా కృష్ణకు ఆపరేషన్ విజయవంతమై తన వృత్తిని చక్కగా కొనసాగించుకోవాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ ప్రధాన కార్యదర్శి కూరాకు వీరాంజనేయ ప్రసాద్ జెట్టి వెంకటేశ్వర్లు మంచికంటి వెంకటేశ్వర్లు నాగేల్ల నాగరాజు గంతి తానేష మందుల సురేష్ ఉల్లి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.దాతలు ఎవరైనా సహాయం అందించాలనుకుంటే 9989983673 కి ఫోన్ పే చేయగలరు



# అన్న కాంటీన్లలో మరింత నాణ్యమైన ఆహార పదార్థాలు అందిద్దాం.

## దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వండి. కమిషనర్ ఎన్.మౌర్య.





**తిరుపతి బ్యూరో చీఫ్ మార్చి 11 నంది పత్రిక** అన్న కాంటీన్ల ద్వారా ప్రజలకు మరింత నాణ్యతతో, పరిశుభ్రతతో ఆహార పదార్థాలు అందించేలా చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య కమిటి సభ్యులకు, అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్న కాంటీన్ల నిర్వహణ, కమిటీ బాధ్యతలపై సలహా మండలి సభ్యులు, అధికారులతో, అక్షయ పాత్ర ప్రతినిధులు, క్యాంటీన్ నిర్వాహకులతో బుధవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఐదు రూపాయలకే నాణ్యమైన, పోషకాలతో కూడిన ఆహార పదార్థాలు అందించేలా ప్రభుత్వం అన్న కాంటీన్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. నగరంలో ఏర్పాటు చేసిన నాలుగు కాంటీన్ల ద్వారా ఇప్పటికే నాణ్యమైన, పరిశుభ్రతతో కూడిన ఆహార పదార్థలను అందిస్తున్నామని తెలిపారు. అయితే మరింత నాణ్యతతో, కాంటీన్లను మెరుగ్గా నిర్వహించేందుకు కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అన్న కాంటీన్లను శుభ్రంగా ఉంచుకోవాలని, శుభ్రమైన త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే నిర్ణీత సమయంలో ఆహార పదార్థాలు అందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా కమిటీ సభ్యులు, అధికారులు అన్న కాంటీన్లను పరిశీలించాలని తెలిపారు. ఏమైనా లోపాలు ఉంటే సరిదిద్దుకుని ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్వాహకులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమానికి సాయం అందించేలా దాతలతో సంప్రదించాలని తెలిపారు. వీల్ చైర్లో వచ్చే వారి కొరకు ర్యాంపు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్న కాంటీన్ల సి.ఈ.ఓ వంశిధర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 205 కాంటీన్లు నిర్వాహస్తున్నామని, నూతనంగా 70 కాంటీన్లు ఏర్పాటు చేసేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మన వూరు – మన కాంటీన్ అనే నినాదంతో అన్న కాంటీన్లను మరింత మెరుగ్గా నిర్వహించేలా, అభివృద్ధి చేసేలా కమిటి సభ్యులు సలహాలు ఇవ్వాలని కోరారు. పుట్టినరోజులు, పెళ్లి రోజులు వంటి ప్రత్యేక రోజుల్లో డొనేషన్ చేస్తే దాత పేరు, తదితర వివరాలను స్క్రీన్ పై ప్రదర్శిస్తామని తెలిపారు. రెండు వేలు రూపాయలు పైన విరాళం ఇస్తే పాన్ నెంబర్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. వీరికి 12జి, 80జి వంటి వారి ద్వారా ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుందని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు కూర్చుని భోజనం తినేలా కుర్చీలు ఏర్పాటు చేయాలని సభ్యులు కోరారు. సలహా మండలి సభ్యులు ఆర్.సి. మునికృష్ణ(తిరుపతి ), ఎస్.కె.బాబు(తిరుపతి), సి.కె.రేవతి (తిరుపతి), రాధ (పుత్తూరు), ప్రభావతి (వేంకటగిరి), డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవిన్యూ అధికారి సేతు మాధవ్, అక్షయ పాత్ర, హరే కృష్ణ మూవ్మెంట్ ప్రతినిధులు శివ గణేష్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో గ్యాస్ ధరల మంటలు.

**డొమెస్టిక్ గ్యాస్ బ్లాకులో 2 వేలు.**
**చిరువ్యపారులపై గ్యాస్ ధరల ఎఫెక్ట్.**
**గ్యాస్ ఏజెన్సీల నిర్వాహమా,డెలివరీ బాయ్స్ నిర్వాహమా.**
**అధికారులు దాడులు చేయకుండా సైలెంట్ కు కారణం ఏంటి.**
**యుద్ధం ఎఫెక్ట్**
**బూచితో...నిలువుదోపిడీ చేస్తున్న గ్యాస్ నిర్వాహకులు.**
**6 గ్యాస్ ఏజెన్సీల నుంచి వచ్చే గ్యాస్ సిలిండర్ లు కొన్ని అధిక ధరలకు విక్రయాలు.**
**గ్యాస్ ధరలతో వ్యాపారాలు చేయలేమంటున్న చిరు వ్యాపారులు.**

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 11 ( నంది పత్రిక )** ఇజ్రాయిల్,ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం గ్యాస్ వినియోగదారులపై భారీ ఎఫెక్ట్ పడింది.ప్రభుత్వం గ్యాస్ బుకింగ్ 21 రోజులకు పెంచడం,యుద్ధం కారణంగా గ్యాస్ సరైన రీతిలో సరఫరా కాకపోవడం గ్యాస్ ఏజెన్సీల కు కల్పవృక్షంగా మారినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.నంద్యాలలో గత మూడు రోజులుగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ చిరు వ్యాపారుల కు దొరకాలంటే 2 వేలు పెట్టీ కొనాల్సిన పరిస్థితి ఎదురైంది.చిరు వ్యాపారులు బజ్జీలు,టిఫిన్ సెంటర్లు,టీ హోటల్స్ వ్యాపారస్తులు కమర్షియల్ సిలిండర్లు వాడకుండా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు యదేచ్ఛగా వాడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం నాణ్యానికి ఒక వైపు.గ్యాస్ ఇబ్బందులు లేని సమయంలో సైతం ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యాపారాలు చేసే ప్రతి ఒక్కరు చిన్నా,పెద్ద వ్యాపారస్తులు తప్పనిసరిగా కమర్షియల్ గ్యాస్ మాత్రమే ఉపయోగించాలి.వ్యాపారస్తులు కమర్షియల్ గ్యాస్ ఉపయోగించకుండా డొమెస్టిక్ గ్యాస్ బహిరంగంగా వినియోగిస్తున్న అధికారులకు నెల,నెల మామూళ్లు ముట్టడంతో చూసి,చూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.గ్యాస్ ఏజెన్సీల నిర్వాహమా,గ్యాస్ డెలివరీ బాయ్స్ నిర్వాహమా అనేది తేల్చాల్సివుంది.అధికారులు ఎలాంటి చర్యలు లేకపోవడంతో డొమెస్టిక్ గ్యాస్ ప్రస్తుతం మార్కెట్లో 2 వేలు పెడితే కానీ దొరకని పరిస్థితి నెలకొంది.కమర్షియల్ గ్యాస్ ధర అధికంగా ఉండడంతో చిరు వ్యాపారులు డొమెస్టిక్ గ్యాస్ నే ఉపయోగిస్తున్నారు.వివరాల్లోకి వెళితే ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య యుద్ధం గత పదిరోజులుగా జరుగుతున్న విషయం విదితమే.యుద్ధం కారణంగా గ్యాస్ సమస్య అన్ని ప్రాంతాల్లో మొదలైంది.కొన్ని ప్రాంతాల్లో కమర్షియల్,డొమెస్టిక్ గ్యాస్ దొరకకపోవడతో కొన్ని వ్యాపార సంస్థలు మూసివేసే దిశగా ఉన్నారు.మరికొన్ని ప్రాంతాల్లో గ్యాస్ కంపెనీల వద్ద గ్యాస్ కోసం వినియోగదారులు ఘర్షణ పడుతున్నారు.ఈ నేపథ్యంలోనే నంద్యాల అంటేనే ఏదైనా చరిత్ర సృష్టించడం నంద్యాల కు గొప్ప పేరు ఉంది.యుద్ధం గ్యాస్ యజమానులకు కల్పతరువుగా మారిపోయింది.గతంలో చిన్న,చిన్న వ్యాపారస్తులు కమర్షియల్ గ్యాస్ ధర అధికం కావడం,డొమెస్టిక్ గ్యాస్ దొరకడంతో చిన్న,చిన్న వ్యాపారులు కమర్షియల్ గ్యాస్ ను ఉపయోగించకుండా డొమెస్టిక్ గ్యాస్ నే ఉపయోగిస్తున్నారు.అటు ఏజెన్సీలనుంచి,ఇటు వ్యాపారుల నుంచి సంబంధిత అధికారులకు నెల,నెల మామూళ్లు ఇస్తుండటంతో దాడులు,తనిఖీలు లేవనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.నంద్యాలలో దాదాపు 6 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి.వేళల్లో గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి.సాధారణ పరిస్థితుల్లో గ్యాస్ చిరు వ్యాపారులకు 100 నుంచి 150 రూపాయలకు అధిక ధరలకు విక్రయించేవారు.గ్యాస్ ఏజెన్సీల యజమానులకు తెలిసో, తెలియకో గ్యాస్ బాయ్స్ టీ హోటల్స్,చిరు వ్యాపారుస్తులకు విక్రయించారు.డొమెస్టిక్ గ్యాస్ ఉపయోగించకూడదని తెలిసిన అధికారులు పట్టించుకోకపోవడంతో వాటినే బహిరంగంగానే వాడుతున్నారు.ఈ నేపథ్యంలో యుద్ధం కారణంగా గ్యాస్ సిలిండర్ ల కొరత అధికం కావడం,ప్రభుత్వం గ్యాస్ బుకింగ్ 21 రోజులకు చేయడంతో ఒక వైపు గ్యాస్ రాక,బుకింగ్ దూరం పెరిగిపోవడంతో సమస్య ఉండదని వినియోగదారులు కొందరు గ్యాస్ బుకింగ్ చేసుకోకపోవడతో సమస్య మొదలైంది.వినియోగదారులు,వ్యాపారస్తుల అవసరాలను క్యాష్ చేసుకునేందుకు కొందరు గ్యాస్ డెలివరీ బాయ్స్ ఇష్టం వచ్చిన ధరలకు విక్రయిస్తున్నారు.పట్టణంలో పలు ప్రాంతాల్లో టీ,హోటల్,చిరు వ్యాపారస్తులను కదిలిస్తే మా అవసరం కాబట్టి ,2 వేలు పెట్టీ కొనుగోలుచేస్తున్నట్టు చెప్పుకొస్తున్నారు.గ్యాస్ పైనే ఆధారపడి వ్యాపారాలు చేస్తున్నామని ధర ఎక్కువ అని కొనుగోలు చేయకపోతే వ్యాపారం మూతపడి పస్తులతో ఉండాల్సిన పరిస్థితి ఎదురవుతుందని,ఇప్పటికే సిగరెట్ ధరలు పెరగడంతో వ్యాపారాలు లేని పరిస్థితిలో గ్యాస్ ధరలు గుదిబండగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు మామూళ్ల మత్తులో జోగకుండా పేద వారిని దృష్టిలో పెట్టుకొని అధికధరలకు గ్యాస్ విక్రయించకుండా చర్యలు చేపట్టాలని వ్యాపారస్తులు కోరుతున్నారు.అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లాలని ప్రయత్నిస్తే ఆయన ఎప్పుడూ ఎక్కడ ఉంటారో ఎవరికి తెలియదు,కనీసం ఫోన్ లో అయినా రెస్పాన్స్ అవుతారంటే రింగ్ అవుతుంది కానీ ఫోన్ లిఫ్ట్ చేయరని కొందరు వ్యాపారులు చెప్పడం విశేషం.సమస్య అధికారులకు కాకుండా ఎవరికి చెప్పాలో అర్థం కానీ పరిస్థితి.గ్యాస్ ధరలు ఇలానే ఉంటే మా వ్యాపారాలు మూసుకునే పరిస్థితి ఎదురవుతుందని పేర్కొంటున్నారు.వ్యాపారుల కు గ్యాస్ సమస్య పరిష్కారం అవుతుందని ఆశిద్దాం.

# రబీ సీజన్లో పంట ఆప్ లో 12465 హెక్టార్లలో నమోదు.



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 11 ( నంది పత్రిక )** రబీ సీజన్లో మండలంలో 12465 హెక్టార్లలో వివిధ పంటలు సాగుచేశారని ,వీటికి సంబంధించిన వివరాలను పంట ఆప్ లో నమోదుచేసినట్టు వ్యవసాయ అధికారి ప్రసాదరావు పేర్కొన్నారు. నంద్యాల మండలములోని కొత్తపల్లి, పుసులూరు, భీమవరం గ్రామములలో నిర్వహించిన గ్రామ సభలలో మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు పాల్గొనటం జరిగినది. ఈ గ్రామసభల్లో రబీ కాలంలో ఈ పంటలో నమోదు చేసిన పంటల వివరాలను రైతులకు తెలియజేయడమైనది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ రబీ కాలంలో మండలంలో 12465 హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేశారని, వీటికి సంబంధించిన వివరాలను ఈ పంట ఆప్ నందు నమోదు చేయబడినవనీ, తెలిపారు. పంట నమోదుకు సంబంధించిన రైతుల జాబితాను మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించడం జరిగిందని, రైతులు వారి పంటలకు సంబంధించిన వివరాలు చూసుకొని, ఏవైనా మార్పులు అవసరమైనచో సంబంధిత రైతు సేవా సిబ్బందికి తెలిజేసి సరి చేసుకోగలరని తెలిపారు. ఈ అవకాశం ఈ నెల 14 వ తేదీ వరకు ఉన్నదని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వరి పొలాలా సందర్శన: మండల వ్యవసాయ అధికారి నంద్యాల కొత్తపల్లి గ్రామంలో వరి పొలాలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేయడం జరిగినది. ప్రస్తుతం వరి పంటలో కంకి నల్లి ఆశించడం జరిగిందని, దీని నివారణకు ప్రొఫినోఫోస్ 2 మి. లి లీటర్ నీటికి కలిసి పిచికారి చేసుకోవాలని, అలాగే వరి లో తాలు గింజలు తగ్గించి గింజ గట్టిపడుటకు 19:19:19 అను పోషకమును 5 గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు మహేష్, బాల లింగామయ్య , గ్రామ వ్యవసాయ సహాయకురాలు లలిత, సురేష్ , మహేంద్ర గ్రామ రైతులు పాల్గొన్నారు.





# 13న అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ విడుదల

**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 11 :** అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మూడో విడత పంపిణీ కార్యక్రమం ఈనెల 13వ తేదీన జరగనున్నది. పీఎం కిసాన్ కింద 2000 అన్నదాత సుఖీభవ కింద 4000 నగదు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి జమవుతుంది. అన్నదాత సుఖీభవ 14 వేల రూపాయలు మొత్తం 20 వేల ఆర్థిక సాయం మూడు సమాన విడతల్లో అందిస్తున్నారు. పీఎం కిసాన్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రైతులకు సంవత్సరానికి 6000 రూపాయలు పంట పెట్టుబడి సాయం అందిస్తోంది మూడు విడుదల 2000 రూపాయలు చొప్పున ఈ సమయాన్ని అందిస్తోంది ఈ పథకం ద్వారా బండి ఆత్మకూరు మండలంలో 10466 మంది రైతులు సహాయం పొందనున్నారు.

# శాంతివనం వద్ద తృటిలో తప్పిన ఆర్టీసీ బస్సు ప్రమాదం

**పోరుమామిళ్ల మార్చి 11 (నంది పత్రిక ):** కడపవిజయవాడ ప్రధాన రహదారిపై తృటిలో భారీ ప్రమాదం తప్పింది. కొమరోలు నుండి పోరుమామిళ్ల రూట్లో శాంతివనం సమీపంలో విజయవాడ నుండి కడప వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు అకస్మాత్తుగా అదుపుతప్పి రోడ్డుపక్కకు ఒరిగిపోయింది. ఈ ఘటన తాజాగా చోటుచేసుకుంది. బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎటువంటి గాయాలు జరగలేదని సమాచారం.ఈ ఘటనపై కొందరు ప్రయాణికులు డ్రైవర్ నిద్రమత్తులో ఉన్నట్లు ఆరోపణలు చేశారు. అయితే డ్రైవర్ను వివరణ కోరగా, స్టీరింగ్ రాడ్ విరిగిపోవడంతో బస్సు సైడ్కు వెళ్లిపోయిందని తెలిపారు. సైడ్కు వెళ్లే సమయంలో రహదారి పక్కన ఉన్న రెండు ఇనుప సిగ్నల్ బోర్డులను ఢీకొట్టడంతో స్టీరింగ్ రాడ్ విరిగి ఉండవచ్చని సమాచారం. ఈ ఘటనతో కొంతసేపు ఆ మార్గంలో వాహనాలు జాగ్రత్తగా ప్రయాణించాయి. పెను ప్రమాదం తృటిలో తప్పినట్లు స్థానికులు చెబుతున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.




# ప్రతి ఇంట్లో స్వచ్ఛ కార్యకర్త అవసరం

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
## విద్యార్థులను స్వచ్ఛతకు బ్రాండ్ అంబాసిడర్లుగా తీర్చిదిద్దాలి
## పాఠశాల, కళాశాలల నిర్వాహకులతో సమావేశం



**కర్నూలు నంది పత్రిక.....** నగరాన్ని 'స్వచ్ఛ నగరం'గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఇంట్లో ఒక స్వచ్ఛ కార్యకర్త అవసరమని, విద్యార్థుల నుంచే మార్పుకు శ్రీకారం చుట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నగరంలోని పాఠశాల, కళాశాలల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షన్ మార్గదర్శకాల్లో భాగంగా విద్యాసంస్థల నిర్వాహకులు, విద్యార్థుల పాత్రలను కమిషనర్ వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులను స్వచ్ఛ సైన్యంగా తీర్చిదిద్దాలని సూచించారు. నగరానికి మెరుగైన ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రతి విద్యాసంస్థలో మరుగుదొడ్లు, డస్ట్బిన్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, తడిపొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించడం, హోం కంపోస్టింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు, మెప్మా సిబ్బంది ద్వారా ప్రజల్లో విస్తృతంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహించి మార్పు తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడి స్వచ్ఛత నియమాలు పాటించే ఇక్కడి పౌరులు, ఇక్కడ ఉన్నప్పుడు వాటిని పాటించకపోవడం బాధాకరమన్నారు. ప్రతి పౌరుడి భాగస్వామ్యంతో నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దవచ్చని, అందరూ సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి నాగ ప్రసాద్ బాబు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీడ్ ఫ్యాక్టరీ పొగతో పంటలపై ఎఫెక్ట్.

**నాలుగు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు.**

**పంటపొలాలు నాశనం అవుతున్నాయని రైతుల ఆవేదన.**

**నాలుగు చిమ్నీ ల నుంచి వెదజల్లుతున్న పొగ.**

**ప్రజలు అనా రోగాల భారిన పడకుండా చూడాలంటున్న ప్రజలు.**

నంద్యాల సిటీ బ్యూరో మార్చి 11 ( నంది పత్రిక ) నంద్యాల పట్టణ శివారులోని ఓ సీడ్ ఫ్యాక్టరీ చిమ్నీ ల నుంచి వెలువడుతున్న పొగతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఆ ఫ్యాక్టరీలో నాలుగు చిన్నుల నుంచి వచ్చే పొగ,బూడిద వల్ల చుట్టూ పక్కల ఉన్న పంటపొలాలపై పడటంతో పేరుకుపోతుంది అని రైతులు వాపోతున్నారు పొలాలపై పడటంవల్ల కిరణజన్య సంయోగక్రియ దెబ్బతిని పంట దిగుబడి గణనీయంగా తగ్గుతుందని ఆవేదన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే నంద్యాల నుంచి ఆళ్లగడ్డ కు వెళ్ళే హైవే లో ఈ సీడ్ ఫ్యాక్టరీ ఉంది.సీడ్ ఫ్యాక్టరీలు నాలుగు చిమ్నీలు నుంచి దట్టమైన పొగ వెదజల్లుతుంది.నిరంతరాయంగా పొగ రావడం ఒక వైపు నేషనల్ హైవే కావడంతో వాహనాలు అధికసంఖ్యలో వెళుతుంటాయి.కర్నూలు,కడప రాయలసీమ ఎక్స్ప్రెస్ కావడంతో నిరంతరం వాహనాలు వెళు తుంటాయి.గలవిచినప్పుడు ఆ పొగతో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నట్టు సమాచారం.ఫ్యాక్టరీ చిమ్నీలనుంచి వెలువడే నల్లటి పొగ చుట్టుప్రక్కల గ్రామాలపై ప్రభావం చూపుతుంది.గాలిని కలుషితం చేయడమే కాకుండా,పరిసరాల్లో పంటపొలాలపై బూడిద పేరుకుపోతుంది అని రైతులు ఆరోపిస్తున్నారు.ప్రధానంగా చాబోలు, సాంబ వరం,మసీదు పురం,అయ్యలూరు ప్రాంతాల్లో నీ సరిహద్దుల్లో పంటలు,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఫ్యాక్టరీ నుంచి వచ్చే పొగ వల్ల ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు ,కళ్ళ మంటలు,అలర్జీ సమస్యలు ఎదుర్కొంటున్నామని ఆ ప్రాంత వాసులు పేర్కొంటున్నారు.ప్రధానంగా చిన్న పిల్లలు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కాలుష్య నియంత్రణ మండలి నిబంధనల ప్రకారం సరైన ఫిల్టర్లు,కాలుష్య నివారణ చర్యలు చేపట్టడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.పగలు,రాత్రి తేడా లేకుండా ఫ్యాక్టరీ నుంచి వచ్చే పొగ వల్ల ఇళ్లలో ఉండలేకపోతున్నామని,ఇంటి ముందు బట్టలు ఆరవేసినా,గిన్నెలపైన నల్లటి పొగ పేరుకుపోతుంది అని ఆరోపిస్తున్నారు.ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ఫ్యాక్టరీ ముందు పలుమార్లు నిరసన చేసినా ఫలితం లేకపోవడానికి కారణం ఆ ఫ్యాక్టరీ యజమాని మాజీ ప్రజాప్రతినిధి కావడమే కారణం అని తెలుస్తోంది.కాలుష్య నియంత్రణ మండలి అధికారులు నంద్యాల జిల్లా అయినా కర్నూల్ లోనే



అధికారులు ఉండడంతో సమస్యలు చెప్పాలన్న కష్టంగా మారింది.కాలుష్య నియంత్రణ మండలి అధికారులు రైతులు,ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఫ్యాక్టరీని సందర్శించి కాలుష్య స్థాయిని పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.పొగను నియంత్రించే అత్యాధునిక ఎలక్ట్రోస్టేటిక్ ప్రేసిపీటైటర్లను ఏర్పాటు చేస్తే బాగుంటుందని మేధావులు పేర్కొంటున్నారు.మరో వైపు నేషనల్ హైవే కావడంతో చుట్టూ పక్కల వెంచర్లు,పొలాలకు గిరాకీ ఉంటుందని భావించిన వారికి ఫ్యాక్టరీ నుంచి వచ్చే పొగ,ధూళి వల్ల కొనుగోలు లేక యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. పొలాలు సైతం వేసిన పంటలు పై బూడిద పేరుకొని పోవడంతో పంట దిగుబడులు తగ్గి నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు వెంటనే రైతులు,ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఉత్సాహంగా మహిళా దినోత్సవ వేడుకలు.

### అహోబిలంలో మహిళలకు పోటీలు, బహుమతులు.



అహోబిలం, మార్చి 11 నంది పత్రిక: ఆళ్లగడ్డ మండలం అహోబిలం గ్రామం కొత్త కొట్టాల లో బుధవారం శ్రీనివాసన్ సర్వీస్ ట్రస్ట్ (టీవీఎస్) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్టి (టీవీఎస్) సివిల్ హెడ్ అరుణ, సీనియర్ కమ్యూనిటీ అభివృద్ధి అధికారి నితిన్ కృష్ణ మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా బలమైన స్థంభమని పేర్కొన్నారు.ఒక మహిళ చదువుకుంటే ఒక కుటుంబం చదువుకుంటుందని, మహిళ ముందుకు వస్తే సమాజం కూడా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు. మన జీవితంలో అమ్మ, అక్క, చెల్లి, భార్యగా ప్రతి మహిళ ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఇంటి బాధ్యతలు నిర్వహిస్తూ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో మహిళల పాత్ర అమూల్యమని, సమాజ అభివృద్ధిలో కూడా వారు కీలకంగా నిలుస్తున్నారని కొనియాడారు.అనంతరం మ్యాజిక్ బస్ సంస్థ సభ్యులను పరిచయం చేశారు.ఈ సందర్భంగా మ్యాజిక్ బస్ అకడమిక్ ఎడ్యుకేటర్ ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ పిల్లలు మరియు యువతకు మంచి భవిష్యత్తు అందించేందుకు కృషి చేస్తున్న ఒక సామాజిక సేవా సంస్థ అని తెలిపారు.ఈ సంస్థ స్కూల్ పిల్లలకు జీవిత నైపుణ్యాలు, ప్రాథమిక గణితం, ఇంగ్లీష్, ఆరోగ్యం మరియు పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, టీమ్ వర్క్ వంటి మంచి అలవాట్లు అలవర్చుకుంటారని పేర్కొన్నారు. పిల్లలు చదువులో ముందుకు రావడం, వారి భవిష్యత్తు మెరుగుపడటం మరియు సమాజం అభివృద్ధి చెందడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ ప్రోగ్రాంలో పాల్గొనడానికి ప్రోత్సహించాలని, అలా చేస్తే వారికి మంచి జ్ఞానం,నైపుణ్యాలు మరియు మంచి భవిష్యత్తు దక్కుతుందని సూచించారు.అనంతరం మహిళలకు పలు పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్టి సిబ్బంది ప్రభాకర్, గ్రామాలయా సిబ్బంది శ్రావణి, మ్యాజిక్ బస్ సిబ్బంది ఉమాదేవి, మయూరి బాయి, కళ్యాణ్ మరియు మహిళలు పాల్గొన్నారు.

## ఉదారత చాటుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలకు టైల్స్, పెయింటింగ్ స్టీల్ బెంచీల అందజేత.



వెలుగోడు, మార్చి 11 (నంది పత్రిక): వెలుగోడు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు తమ ఉదారతను చాటుకుంటూ పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించారు. పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో వారు తాము చదువుకున్న పాఠశాలకు టైల్స్, పెయింటింగ్‌తో పాటు స్టీల్ బెంచీలను ఏర్పాటు చేశారు. 19992000 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు రూ.52 వేల వ్యయంతో ప్రధానోపాధ్యాయుల గదికి టైల్స్ వేసి, పెయింటింగ్ చేయించారు. అలాగే 19981999 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు రూ.20 వేల వ్యయంతో రెండు ట్రిబుల్ సీటర్ స్టీల్ బెంచీలను పాఠశాలకు అందజేసారు.ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి ముందుకొచ్చిన రవి, ఆచారి, మహాభాష, మగ్బుల్ భాషలను ప్రధానోపాధ్యాయుడు మాలిక్ ఖాన్, ఉపాధ్యాయులు మొయినుద్దిన్, రామకృష్ణ, ఎం.డి. ఫైజుల్లా, పాపన్న, శ్రీనివాసులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.సన్మానితులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం కోశాధికారి మొయిద్దీన్, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## టీస్టాల్ తొలగింపుతో రోడ్డున పడ్డ కుటుంబం

జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వివాదాస్పద నిర్ణయంతో ఓ నిరుపేద దళిత కుటుంబం రోడ్డున పడింది. వివరాల్లోకి వెళ్తే..ఇందిరా మహిళా శక్తి పథకం కింద మంజూరైన వనిత టీ స్టాల్ మిల్క్ పార్లర్‌ను జిల్లా కలెక్టరేట్ ఎదురుగా పూర్వ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రారంభించారు. కాగా, దీనిని తొలగించాలంటూ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాలు జారీ చేయడంతో వనిత టీ స్టాల్‌ను మున్సిపల్ అధికారులు తొలగించారు.

## హెచ్ పి వి టీకా మహిళలకు ఒక వరం టీకా తో గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ

### తొట్టిగారిపల్లె వైద్యశాలలో నేడు టీకాలు



బద్వేల్, మార్చి 11 (నంది పత్రిక ): హెచ్ పి వి టీకా తో మహిళలకు గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ భవిష్యత్తులో రాకుండా ఉండేందుకు గురువారం నాడు టీకాలు వేయడం జరుగుతుందని, 14 నుండి 15 సంవత్సరాల బాలికలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలంలో, లక్ష్మీపాలెం హై స్కూలులో, బుధవారం విద్యార్థినులు, వారి తల్లిదండ్రులతో సమావేశం జరిగింది. ఈ టీకా వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ వచ్చే అవకాశం లేదని, వైద్య బృందం వారికి అవగాహన కల్పించారు. అలాగే తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలపై వారికి సమాధానం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులు రాజేష్ కుమార్ ,వినయ్ కుమార్లు మాట్లాడుతూ, ఈ టీకా మహిళలకు ఒక వరం లాంటిదన్నారు. అర్హత కలిగిన ప్రతి బాలిక టీకాను వేయించుకోవాలన్నారు. ఈ టీకా వల్ల ఎలాంటి భయాందోళనలు చెందవద్దన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య మాట్లాడుతూ, ఈ టీకాను గురు ,మంగళవారం తొట్టిగారి పల్లెలో, ఉదయం 9 గంటలకు వైద్యుని పర్యవేక్షణలో వేయడం జరుగుతుందన్నారు. ఈ టీకా ను వేయించుకోవాలన్నా, వారు తప్పక ఆధార్ కార్డును వెంట తీసుకొని రావాలన్నారు. ఈ టీకాలు వేయించుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ భారతి, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, వైద్య సిబ్బంది సి హెచ్ ఓ శిరీష, ఏఎన్ఎం నాగలక్ష్మి, లక్ష్మీనారాయణమ్మ, ఆశ ఈశ్వరమ్మ , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పట్టా కావాలంటే పైసలివ్వు.. కానీ బయట ఎవరికీ చెప్పొద్దు!"

### -ప్యాపిలి వీఆర్వో 'లంచం' బాగోతం..

### ఆడియో రికార్డుతో రైతు సంచలనం!

నందిపత్రిక -ప్యాపిలి "పని కావాలంటే పైసలు ఇచ్చుకోవాల్సిందే.. కానీ ఈ విషయం మాత్రం బయట ఎవరికీ చెప్పొద్దు" - ఇదీ ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వీఆర్వో నోటి నుంచి వచ్చిన మాట. ప్యాపిలి తహశీల్దార్ కార్యాలయంలో రైతులకు సేవ చేయాల్సిన అధికారి, తన అవినీతి బయటపడుతుందనే భయంతో రైతును నోరు మూయించే ప్రయత్నం చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. తాడిపత్రికి చెందిన రైతు బండి రంగారెడ్డికి గుడిపాడు గ్రామంలో తన తల్లి పేరు మీద ఉన్న భూమి వారసత్వంగా వచ్చింది. ఆ భూమిని తన పేరు మీదకు మార్చుకుని, పట్టాదారు పాసుబుక్ పొందడం కోసం ఆయన ప్యాపిలి తహశీల్దార్ కార్యాలయం కు వచ్చి ఈ క్రమంలో గుడిపాడు వీఆర్వో రమణారెడ్డిని రైతు సంప్రదించగా, పని పూర్తి చేయడానికి 3 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. రైతు అంత ఇచ్చుకోలేనని బతిమలాడినా అధికారి కనికరించలేదు. అయితే, లంచం అడిగిన విషయం ఎక్కడ బయటకు పొక్కుతుందోనని భయపడిన వీఆర్వో రమణారెడ్డి, సదరు రైతుతో మాట్లాడుతూ.. "నేను డబ్బులు అడిగిన విషయం ఎవరికీ చెప్పవద్దు, మనలోనే ఉండాలి" అని జాగ్రత్తలు చెప్పారు. రైతుకు తెలియకుండానే ఈ సంభాషణ అంతా వాయిస్ రికార్డ్ అవ్వడంతో వీఆర్వో అసలు రంగు బయటపడింది. ప్రభుత్వం అవినీతి రహిత పాలన అంటుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం అధికారులు ఇలా బహిరంగంగా లంచాలు అడుగుతూ, మళ్ళీ ఆ విషయం బయటకు చెప్పొద్దని రైతులను భయపెడుతున్నారని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## విరిగిన విమాన ల్యాండింగ్ గేర్ రన్‌వేపై థాయి విమానానికి తప్పిన ముప్ప

సాంకేతిక సమస్య, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా తరచూ విమాన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల మహారాష్ట్రలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ తో సహా ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఇది ఇలా ఉంటే.. తాజాగా హైదరాబాద్ నుంచి బయలుదేరిన విమానంకి పెను ప్రమాదం తప్పింది.హైదరాబాద్ నుంచి థాయిలాండ్ బయల్దేరిన ఎయిరిండియా విమానానికి (బోయింగ్ 737) ప్రమాదం తప్పింది. బుధవారం ఫుకెట్ ఎయిర్ పోర్టులో ల్యాండ్ అయిన వెంటనే నోస్ వీల్ (ఫ్రంట్ ల్యాండింగ్ గేర్) ఊడిపోయింది. దీంతో విమానం రన్ వే నుంచి పక్కకు జారింది. వెనుక టైర్ కూడా పేలిపోయింది. ఈ ఘటన జరిగిన సమయంలో విమానం తక్కువ వేగంతో ఉండటంతో భారీ ప్రమాదం తప్పింది. ఈ విమానంలో ఉన్న 133 మంది ప్రయాణికులు క్షేమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

## ప్రపంచ కిడ్నీ దినోత్సవం పురస్కరించుకొని ప్రజల్లో అవగాహన కార్యక్రమం



కర్నూలు నంది పత్రిక......కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నెఫ్రాలజీ విభాగం ఆధ్వర్యంలో ఈరోజు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కర్నూల ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంగణం నుండి ప్రారంభమై, రాజ్‌విహార్ సెంటర్ వరకు కొనసాగింది. తిరిగి రాజ్‌విహార్ సెంటర్ నుండి ప్రభుత్వహాస్పిటల్ వరకు కోనసాగింది.సూపరెండెంట్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు తో పాటు నెఫ్రాలజీ డాక్టర్లు మరియు, నర్సింగ్ విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండ్ ఐతీ ఖ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ :- కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అధునాతన చికిత్సలు మరియు డయాలసిస్ సేవలు అందుబాటులో ఉన్నాయి. ప్రజలు లక్షణాలను ముందుగానే గుర్తించి వైద్యులను సంప్రదించాలి. ముఖ్యంగా పర్యావరణాన్ని కాపాడుకుంటూ, ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరుచుకోవాలి," అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు తో పాటు నెఫ్రాలజీ విభాగము నుండి సోమ అనంత్ అసోసియట్ ప్రొఫెసర్ మరియు వెంకట పక్కి రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్, శ్రీధర్ శర్మ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు వైద్య సిబ్బంది, డయాలసిస్ టెక్నీషియన్స్, 200 వందలకు పైగా నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులను సన్మానించిన బీజేపీ ఎస్సీ మోర్చా



బనగానపల్లె మార్చి 11నందిపత్రిక అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుల పనతల సురేష్ సూచన మేరకు పారిశుధ్య కార్మిక మహిళల ను సత్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేయాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో బుధవారం ఎస్సీమోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షులు తప్పేట. ప్రసాద్ అధ్యక్షతన బనగానపల్లె టౌన్ మండల పరిషత్ కార్యాలయంలో పొదుపు లక్ష్మి భవనందు పారిశుద్ధ్య కార్మిక మహిళలలను సన్మానించారు. ఈ సందర్భంగా తప్పేట. ప్రసాద్ మాట్లాడుతూ! మన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ మనదేశంలో మొట్టమొదటిసారిగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని తీసుకవచ్చారు.56 సంవత్సరాలు కాంగ్రెస్ దేశాన్ని పరిపాలించిన సమయం లో ఏ రోజు కూడా పారిశుద్ధ్య కార్మికులను గౌరవించినటువంటి సాంప్రదాయం లేదని అన్నారు. ఈ దేశంలో పారిశుధ్య కార్మికులను సమాజంలో వారిని గుర్తించినటువంటి ఏకైక వ్యక్తి ఇవాళ ఉన్నారంటే భారతదేశంలో మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు, రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి పరిపాలనలో మహిళలను సంస్కరించే విధానం వైఎస్ఆర్సి ప్రభుత్వానికి లేదని ప్రసాద్ అన్నారు., ఇవాళ కూటమి ప్రభుత్వంలో మహిళలకు భరోసా భద్రతా కల్పిస్తున్నదని అన్నారు.. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారి ఆదేశాన అనుసారం ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ సూచన మేరకు రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా కార్మికులకు స్వచ్ఛత ఇన్ సేవ్ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ యొక్క మెమొంటోను మరియు 50 మంది మహిళ కార్మికులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బి లింగన్న ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బి వెంకట చలపతి , ఎస్సీ హాస్టల్ వార్డెన్ చైతన్య లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నాప్ కేసులో ప్రధాన నిందితులు అరెస్ట్ కారు మరియు పత్రాలు స్వాధీనం

### రెండో పట్టణ సీఐ నాగరాజ రావు



కర్నూలు నంది పత్రిక..... కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఐతీ.చీశీ.47/2026 ఖ/o 140(1), 351(3), , 115(2), 127(7), 308(2)ి/ష 3(5) దీచీూ, ఫీ×= ఈ. 10.03.2026 గ్రామానికి చెందిన క్లాస్-కాంట్రాక్టర్ కుమ్మరి వెంకటస్వామి ను కిడ్నాప్ చేసి బెదిరించి డాక్యుమెంట్లపై సంతకాలు చేయించుకున్న ఘటనలో ప్రధాన నింధితుడు (1) పుల్యాల నాగిరెడ్డి తో పాటు (2) మోక్షేశ్వర రెడ్డి, ౹3ం రాఘవరెడ్డి, ౹4) మద్దిలేటి రెడ్డి మరియు (5) రాజు లతో కలిసి, పగిద్యాల గ్రామానికి చెందిన కారు డ్రైవర్ (6) శివ లను ముద్దాయిల గా గుర్తించదము అయినది.కర్నూలు రేంజ్ డీఐజీ కర్నూలు జిల్లా ఎస్ పిఆదేశాల మేరకు, కర్నూలు డిఎస్పిఆధ్వర్యములో, కేసు దర్యాప్తు అదికారి అయిన జి.వి. నాగరాజా రావు అయిన నేను, నా సిబ్బందితో కలిసి ఈ కేసులో తేదీ 11.03.2026 న ముగ్గురు నిందితులు పగిద్యాల గ్రామానికి చెందిన పుల్యాల నాగిరెడ్డి (ూశ్రీ) తో పాటు గంగిరెడ్డిగారి మద్దిలేటి రెడ్డి (ూ3), రామిరెడ్డిగారి రాఘవ రెడ్డి (ూ4)లను కర్నూలు సమీపంలో అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడము అయినది.నిందితుల వద్ద నుంచి (1) ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ వారిచే తేదీ:10.03.2026 న జారీ ఇండియన్ నాన్ జుడిషియల్ సర్టిఫికెట్స్ అశీ-×చీ-ూ71775316518695, ౹2ం ప్రామిసరి నోటు ను మరియు (3) గ్రే కలరు ఇనోవా కారు రిజిస్టర్ వంబరు -ూ్రా21ూ=0786 ను స్వాధీనం చేసుకున్నాము. తెలియజేశారు.

## ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యుల డబ్బులు వసూలు చేసి రసీదుల్లో చూపలేదన్న ఆరోపణలు

### ఆనిమేటర్‌పై చర్యలు తీసుకోవాలి ఎంపీటీసీ రవి కుమార్

పోరుమామిళ్ల మార్చి 11 (నంది పత్రిక):కడప జిల్లా పోరుమామిళ్ల మండలం అక్కల్ రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని కృపానగర్‌లో ఉన్న రక్షకుని (ఎస్ హెచ్ జి ) గ్రూప్ సభ్యుల వద్ద నుండి డబ్బులు వసూలు చేసి రసీదుల్లో నమోదు చేయలేదని ఆరోపణలు వెలువడ్డాయి. ఈ విషయాన్ని అక్కల్ రెడ్డిపల్లి పంచాయతీ ఎంపీటీసీ రవి కుమార్ ఏరియా ప్రాజెక్ట్ మేనేజర్ (ఏ పి ఏం ) దృష్టికి తీసుకువచ్చారు.గ్రూప్ సభ్యుల వద్ద నుండి బ్యాంకు లోన్ రూ.10,000 మరియు శ్రీనిధి అమౌంట్ రూ.7,000 మొత్తాలను ఆనిమేటర్ ఓబ్బులేసు వసూలు చేసుకున్నారని సభ్యులు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే సభ్యులు చెల్లించిన ఈ మొత్తాలను సంబంధిత రసీదుల్లో నమోదు చేయకపోవడం, ఇప్పటివరకు ఆ డబ్బులు తిరిగి ఇవ్వకపోవడం జరిగిందని సభ్యులు ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. ఇది కేవలం రక్షకుని ఎస్ హెచ్ జి గ్రూప్‌కే పరిమితం కాకుండా అక్కల్ రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని ఇతర ఎస్ హెచ్ జి గ్రూపులలో కూడా ఇదే విధంగా సభ్యుల వద్ద నుండి డబ్బులు తీసుకుని రసీదుల్లో చూపించకుండా వ్యవహరిస్తున్నారనే సమాచారం అందుతోందని ఎంపీటీసీ రవి కుమార్ వెల్లడించారు. దీంతో మహిళా సంఘాల సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు.కాబట్టి ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి, సభ్యుల వద్ద నుండి వసూలు చేసిన మొత్తాల వివరాలను పరిశీలించి, బాధ్యులైన ఆనిమేటర్ ఓబ్బులేసు పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సభ్యుల డబ్బులు వెంటనే తిరిగి ఇవ్వేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా గ్రూప్ సభ్యులకు సరైన సమాచారం ఇవ్వకుండా, మహిళా సంఘాల అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించడంలో విఫలమైన ఆనిమేటర్‌ను తొలగించి, అర్హతలున్న మహిళను నియమించి గ్రామంలోని ఎస్ హెచ్ జి గ్రూపులను అభివృద్ధి పథంలో నడిపించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ రవి కుమార్ కోరారు.



# రైతుల పేరుతో జగన్ అబద్ధాల రాజకీయాలు

**- రైతుల కష్టాలపై రాజకీయాలు చేయొద్దని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరిక**

**- రైతుల కోసం పనిచేయని వారు ఇప్పుడు విమర్శలా? అంటూ మండిపాటు**

**- గత ఐదేళ్లు రైతులు గుర్తుకురాలేదుడ ఇప్పుడు ఈ నాటకం ఎందుకు?**

**- రైతన్నల పేరుతో జగన్ రాజకీయ డ్రామాలు ఇక సాగవు**

**- రైతుల్ని మోసం చేసిన చరిత్ర జగన్‌ది మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజం**

అమరావతి, బ్యూరో చీఫ్ మార్చి 11 నంది పత్రిక రాష్ట్రంలో వ్యవసాయం, రైతుల సమస్యలపై ఎమ్మెల్యే వైఎస్ జగన్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరితమైనవని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా మండిపడ్డారు. రైతుల పేరుతో అబద్ధాలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించడం జగన్‌కు అలవాటైపోయిందని ఆయన ఓ ప్రకటనలో ఘాటుగా విమర్శించారు. గత ఐదేళ్లలో రైతు భరోసా పేరుతో పెద్ద పెద్ద మాటలు చెప్పిన జగన్, తన పాలనలోనే రైతులకు ఇవ్వాల్సిన అనేక చెల్లింపులను నిలిపివేసిన విషయం ప్రజలు మరిచిపోలేదని మంత్రి అన్నారు. ఇప్పుడు అదే విషయంపై నైతిక హక్కు ఉన్నట్లు మాట్లాడటం జగన్ రాజకీయ కపటత్వానికి నిదర్శనమన్నారు. రైతులకు న్యాయం చేయడంలో కూటమి ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు సాగుతోందని చెప్పారు. గత ప్రభుత్వ కాలంలో రైతు భరోసా పేరుతో రాష్ట్రం రూ.13,500 ఇస్తామని ప్రకటించినప్పటికీ రాష్ట్రం నుంచి కేవలం రూ.7,500 మాత్రమే ఇచ్చి, కేంద్రం ఇచ్చిన రూ.6,000ను కలిపి మొత్తం రాష్ట్రం ఇచ్చినట్లుగా ప్రకటించారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం సంవత్సరానికి రూ.20,000ను మూడు విడతలుగా అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రెండు విడతలుగా మొత్తం రూ.6,309.44 కోట్లు రైతు కుటుంబాలకు పంపిణీ చేశామని, ఈ నెల 13వ తేదీన మూడో విడత నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. పంట బీమా ప్రీమియం చెల్లింపుల విషయంలో జగన్ వాస్తవాలను పూర్తిగా వక్రీకరిస్తున్నారని మంత్రి విమర్శించారు. గత ప్రభుత్వ కాలంలో బీమా ప్రీమియంలు చెల్లించకపోవడంతో మూడు సీజన్లకు సంబంధించిన రూ.1,990.06 కోట్ల ఆర్థిక భారం ప్రస్తుత ప్రభుత్వంపై పడిందని ఆయన వెల్లడించారు. ఇటీవల సంభవించిన తుఫాన్లకు సంబంధించి ప్రభుత్వం వెంటనే స్పందించి ఇప్పటికే రూ.25 కోట్లు, రూ.34 కోట్లు, రూ.310 కోట్ల వరకు రైతులకు నష్టపరిహారం చెల్లించిందని తెలిపారు. ఇటీవల వచ్చిన మొందా తుఫాన్‌కు సంబంధించిన నష్టాల సర్వే పూర్తయిందని, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కూడా నష్టపరిహారం అందజేస్తుందని మంత్రి పేర్కొన్నారు. 202526 సంవత్సరానికి ప్రభుత్వం రూ.300 కోట్లు బడ్జెట్‌లో కేటాయించినప్పటికీ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే సుమారు రూ.588 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు మంత్రి వెల్లడించారు. 201924 మధ్య రూ.2,140 కోట్ల బడ్జెట్ కేటాయించి కేవలం రూ.1,475 కోట్లు మాత్రమే ఖర్చు చేసి రూ.7,700 కోట్లు ఖర్చు చేసినట్లు తప్పుడు ప్రచారం చేశారని మంత్రి విమర్శించారు. మిర్చి, శనగ, మొక్కజొన్న, అరటి పంటల ధరల విషయంలో కూడా జగన్ రాజకీయ నాటకం ఆడుతున్నారని అచ్చెన్నాయుడు విమర్శించారు. రైతులకు కనీస మద్దతు ధరలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా, వాటిని ఉద్దేశపూర్వకంగా పట్టించుకోకుండా ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. రైతులకు మేలు చేశామని చెప్పుకునే జగన్ పాలనలోనే వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నదని మంత్రి గుర్తు చేశారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా ఇప్పుడు మాట్లాడటం రాజకీయ స్వార్థమే తప్ప రైతుల పట్ల చిత్తశుద్ధి కాదన్నారు. రైతుల పేరుతో అబద్ధాల ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టే రోజులు పోయాయని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అసత్య ప్రచారాలకు రైతులు కూడా సమాధానం చెబుతారని ఆయన స్పష్టం చేశారు. 2014 నుండి2019 మధ్యకాలంలో 6.58 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 5.92 లక్షల మంది రైతులకు బిందు, తుంపర్ సేద్యాన్ని రూ 2786 కోట్లతో అమలు చేయడం జరిగింది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో 2.94 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో రూ 1984 కోట్ల వ్యయంతో ఈ పథకాన్ని అమలు చేశారు. ఐదు సంవత్సర కాలంలో రెండు సంవత్సరాలు 2020-22 సంవత్సరాలలో ఈ పథకం



అమలను పూర్తిగా నిలిపివేశారు.అంతేకాకుండా ఈ పథకం అమలకు సంబంధించి రూ 1166 కోట్లు బకాయిలను మిగిల్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు 2.33లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 2.10 లక్షల మంది రైతులకు, మైక్రో ఇరిగేషన్ పథకాన్ని రూ 1857 కోట్లు వెచ్చించి విస్తరించడం జరిగింది . వరి పంటకు ఇన్‌పుట్ సబ్సిడీని రూ.17,000 నుంచి రూ.25,000కు కూటమి ప్రభుత్వం పెంచిందని చెప్పారు. జూన్ 2024 నుంచి ఇప్పటివరకు సుమారు 2 లక్షల మంది రైతులకు రూ.310 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా అందించామని వెల్లడించారు. గత ప్రభుత్వ కాలంలో ఆత్మహత్యలు చేసుకున్న 81 మంది రైతుల కుటుంబాలకు చెల్లించకుండా మిగిలిపోయిన రూ.5.67 కోట్ల నష్టపరిహారాన్ని కూడా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. అదేవిధంగా మరో 214 మంది రైతుల కుటుంబాలకు రూ.14.98 కోట్ల నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉద్యానవన పంటలు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు కూడా రూ.50 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా అందించామని చెప్పారు. అదేవిధంగా గతంలో సాంకేతిక కారణాలతో మిగిలిపోయిన 1.21 లక్షల మంది రైతులకు రూ.147.34 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ విడుదలకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని మంత్రి వెల్లడించారు. అరకు ప్రాంతంలోని కాఫీ తోటల్లో కాఫీ బెర్రీ బోరర్ వ్యాధి వలన నష్టపోయిన 81 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా రూ.7,23,825 ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు.

## ప్రజల సానుకూల అభిప్రాయం 74.1 శాతంతో పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానం







అమరావతి చీఫ్ బ్యూరో మార్చి 11 నంది పత్రిక అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన బుధవారం నుండి రెండు రోజులపాటు నిర్వహిస్తున్న కలెక్టర్ల సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించడంతో పాటు వివిధ జిల్లాల పనితీరుపై చర్చ జరిగింది. 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తృతీయ త్రైమాసికం (డిసెంబర్ 25, 2025 నుండి ఫిబ్రవరి 24, 2026 వరకు) కాలానికి ఐవీఆర్ఎస్( ఐ వి ఆర్ ఎస్) ద్వారా ప్రజల అభిప్రాయ సేకరణ నిర్వహించగా పశ్చిమగోదావరి జిల్లా 74.1 శాతం ప్రజల సానుకూల అభిప్రాయం నమోదు చేసుకుని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలు, పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సౌకర్యాలపై మొత్తం 41 అంశాలపై ఐవీఆర్ఎస్ ద్వారా సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ప్రజలు ఇచ్చిన అభిప్రాయాల ఆధారంగా జిల్లాకు అత్యుత్తమ ఫలితాలు నమోదు కావడం జరిగింది. ఈ సర్వేలో ముఖ్యంగా అన్నా క్యాంటీన్ల నిర్వహణ, ఏపీఎస్ఆర్టీసీ సర్వీసుల మెరుగుదల, మహిళలపై నేరాల నియంత్రణ చర్యలు, దీపం టు పథకం అమలు, ఎఫ్ లైన్ సేవలు, విద్యుత్ సరఫరా సేవలు, గాంజా నియంత్రణ చర్యలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు( పీహెచ్సీ), పట్టణ ఆరోగ్య కేంద్రాలు (యు హెచ్ సి) అందిస్తున్న వైద్య సేవలు, గృహ నిర్మాణ కార్యక్రమాలు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ, పంచాయతీ స్థాయిలో అందుతున్న సేవలు, ఆర్ అండ్ ఎస్ రిజిస్ట్రేషన్లు, చౌక ధరల దుకాణాల ద్వారా వస్తువుల పంపిణీ, ఆర్ అండ్ ఆర్ సర్వే, పారిశుద్ధ్య నిర్వహణ, దేవాలయ సేవలు తదితర అంశాలలో జిల్లా మెరుగైన పనితీరును ప్రదర్శించింది. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయడం, ప్రజలకు వేగవంతంగా సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించడం వల్ల ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజల అభిప్రాయాలను ఆధారంగా తీసుకుని సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడానికి జిల్లా యంత్రాంగం కృషి కొనసాగిస్తుందని పేర్కొన్నారు. మార్చి 12వ తేదీన రెండవ రోజు కూడా కలెక్టర్ల సమావేశం కొనసాగనుండగా, రాష్ట్రవ్యాప్తంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్ష జరగనుంది.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి!

**పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేసిన ఏ ఇ ఎస్ ఎఫ్**





నంది పత్రిక -ప్యాపిలి గ్రామస్థాయి విద్యే దేశాభివృద్ధికి మొదటి మెట్టు. విద్యార్థులు భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి" అని వక్తలు పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం చిన్న పూజర్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఏ ఇ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో పెన్నులు, ప్యాడ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డోన్ శ్రీ సుధా జూనియర్ కళాశాల కరస్పాండెంట్ యోగానంద రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:పరీక్షల సమయంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చదివే విధానంపై అవగాహన కల్పించారు.పరీక్షా హాల్లో ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా సమాధానాలు ఎలా రాయాలో వివరించారు. తల్లిదండ్రుల కలలను నిజం చేస్తూ, గ్రామానికి జిల్లాలోనే మంచి పేరు తీసుకురావాలని కోరారు.గ్రామీణ ప్రాంత విద్యార్థుల నుంచే దేశ భవిష్యత్తు మొదలవుతుందని, ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని నాయకులు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన రైటింగ్ ప్యాడ్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామచంద్ర రెడ్డి, కమతం భాస్కర్ రెడ్డి, చిట్టి రెడ్డి, ఏ ఇ ఎస్ ఎఫ్ నాయకులు అక్రమ్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి: ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 11, నంది పత్రిక అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆళ్లగడ్డ మండల టీడీపీ నాయకులతో, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలోని సమస్యలన్నీ టీడీపీ నాయకులు తెలుసుకొని ప్రజా సమస్యలను వెంటనే తీర్చే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించా లన్నారు. అలాగే అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలెవరు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. అందరికీ న్యాయం జరిగేవిధంగా అధికారులు, స్థానిక నాయకులు దోహదపడాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నూర్జహాన్, మండల తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి, పి ఆర్, డి ఈ వెంకటరెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్, ఎ ఈ జగ్గయ్య, టీడీపీ మండల కన్వీనర్ హరికుమార్ రెడ్డి, టీడీపీ మండల నాయకులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక పోటీల నిర్వహణ.



కేసముద్రం, మార్చి 11(నంది పత్రిక):క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక పోటీలను ఈనెల 13 శుక్రవారం రోజున కేసముద్రం మండలానికి చెందిన విద్యార్థులకు కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్, హనుమకొండలోని క్రీడా పాఠశాలల్లో నాలుగవ తరగతిలో అడ్మిషన్ల కోసం విద్యార్థులు మార్చి 12వ తేదీలోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, దీనికోసం టిజిఎస్ఎస్.టిఈఎల్ఎన్జిఎ ఎన్ఎ.జిఓవి. ఇన్ అనే వెబ్ సైట్ లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు 2017 సెప్టెంబర్ 1 నుంచి 2018 ఆగస్టు 31 మధ్యన జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు.

## వరంగల్ జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకులో 10 కోట్లకు పైగా డిపాజిట్

**త్రిచక్ర సహాయ సహకార సంఘం నాయకులకు ఘన సన్మానం**

ములుగు జిల్లా బ్యూరో మార్చి 11 ( నంది పత్రిక ) వరంగల్ లోని వరంగల్ డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లో సహకార రంగానికి గర్వకారణమైన ఒక విశేష ఘటన చోటు చేసుకుంది. త్రిచక్ర సహాయ సహకార సంఘం సభ్యుల ఐక్యత, నిబద్ధత, నాయకత్వం వల్ల అతి తక్కువ సమయంలోనే 10 కోట్ల రూపాయలకు పైగా డిపాజిట్ చేయడం గమనార్హంగా నిలిచింది. ఇది సహకార సంఘాల పట్ల ప్రజల నమ్మకం ఎంత బలంగా ఉందో స్పష్టంగా చూపిస్తోంది. ఈ విశేష విజయాన్ని పురస్కరించుకొని త్రిచక్ర సహాయ సహకార సంఘం నాయకత్వాన్ని బ్యాంకు యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ఈసాంపల్లి సంజీవ , ప్రధాన కార్యదర్శి మంద శ్రీధర్ రెడ్డి , కోశాధికారి చీకట్ల కుమార్ లను ఘనంగా సన్మానించారు. బ్యాంకు అధికారులు మాట్లాడుతూ, సహకార వ్యవస్థలో సభ్యుల ఐక్యత, నాయకత్వం, పారదర్శకత ఉంటే ఎంతటి విజయాలు సాధించవచ్చో ఈ సంఘటన స్పష్టంగా చూపిస్తోందని పేర్కొన్నారు. అతి తక్కువ సమయంలోనే 10 కోట్లకు పైగా డిపాజిట్ చేయడం ఒక గొప్ప విజయమని, ఇది సహకార రంగానికి ఒక ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.త్రిచక్ర సహాయ సహకార సంఘం నాయకులు మాట్లాడుతూ, ఈ విజయానికి ప్రధాన కారణం సభ్యుల విశ్వాసం మరియు వారి సహకారమేనని అన్నారు. సంఘం సభ్యుల ఆర్థికాభివృద్ధి, సంక్షేమం తమ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సంకల్పబద్ధంగా పనిచేస్తామని తెలిపారు. సహకార సంఘాల ద్వారా చిన్న చిన్న పొదుపులు కూడబెట్టి పెద్ద స్థాయిలో ఆర్థిక బలం సాధించవచ్చని వారు పేర్కొన్నారు.అలాగే సహకార సంఘాల ద్వారా సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో సభ్యుల ఆర్థిక స్థితి మెరుగుపడటానికి ఈ సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ఈ విజయంతో మరింత మంది సభ్యులు సహకార రంగంపై విశ్వాసం పెంచుకుని పొదుపు చేయడానికి ముందుకు వస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉన్నతాధికారులు, సంఘ సభ్యులు, సహకార రంగానికి చెందిన ప్రముఖులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని త్రిచక్ర సహాయ సహకార సంఘం నాయకత్వాన్ని అభినందించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మరియు అతిథులు సంఘం భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ ఘటన సహకార రంగంలో ఐక్యత, నిబద్ధత, సమన్వయం ఉంటే ఎంతటి విజయాలు సాధించవచ్చో చూపించిన ఒక గొప్ప ఉదాహరణగా నిలిచింది



## జిల్లాలో వంట గ్యాస్ సిలిండర్ల కొరత లేదు ప్రజలు ఆందోళన చెందవద్దు

**అవసరానికి మించిన బుకింగ్ చేయవద్దు వదంతులను నమ్మవద్దు**

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి**



భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 11 నంది పత్రిక జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి జిల్లాలో వంట గ్యాస్ సరఫరాపై సంబంధిత అధికారులు, గ్యాస్ ఏజెన్సీ ల యాజమాన్యాలతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వంటగ్యాస్ సిలిండర్ల కొరత ఎక్కడా లేదని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గృహ వినియోగానికి అలాగే ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల అవసరాలకు సరిపడా వంటగ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరా మరియు డిమాండ్ మధ్య సమతుల్యత సక్రమంగా కొనసాగుతోందని తెలిపారు. గృహ వినియోగదారులకు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల పంపిణీ ఎలాంటి అంతరాయం లేకుండా యథావిధిగా కొనసాగుతోందని పేర్కొన్నారు. జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల వద్ద తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు అవసరమైన గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థుల భోజన సదుపాయంలో ఎలాంటి అంతరాయం కలగకుండా గ్యాస్ సరఫరాను పౌర సరఫరాల శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ప్రజల అవసరాలు మరియు డిమాండ్‌కు అనుగుణంగా ఆయిల్ కంపెనీల నుండి గ్యాస్ సరఫరా క్రమం తప్పకుండా కొనసాగుతోందని చెప్పారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత ఉందంటూ వస్తున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని సూచించారు. అవసరానికి మించి గ్యాస్ సిలిండర్ల బుకింగ్ చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్యాస్ బుకింగ్ లేదా డెలివరీకి సంబంధించి వినియోగదారులకు లేదా వసతి గృహాల నిర్వాహకులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఎన్. సరోజ, సహాయ సరఫరాల అధికారి ఎం.రవిశంకర్, జిల్లా సామాజిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి.అరుణ కుమారి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఏ.వి.సూరిబాబు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి డి.పుష్పరాణి, పాల్గొన్నారు.



## ఆ ఇద్దరూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే కడియం, దానంలకు క్లీన్‌చిట్

పార్టీ మారాన్ని పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసును స్పీకర్ మొత్తంగా కొట్టివేశారు. తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంచలన తీర్పు ఇచ్చారు. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై వేసిన అనర్హత పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేశారు. వీరు పార్టీ మారినట్లు ఆధారాల్లేవని.. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిద్దరూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నట్లు స్పీకర్ ప్రకటించారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయం తెలిసిందే. ఆ తరువాత వారు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి.

## ఈనెల 12న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు శిక్షణ.

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో మార్చి 11( నంది పత్రిక )** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ లకు నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీ (గురువారం) ములుగు మండలం ఇంచర్ల లోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ల కు జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరవుతున్నారని ఆయన తెలిపారు.కాగా ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడుతుందని, ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులు, 99 రోజుల పాటు నిర్దేశిత తేదీలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే వివిధ కార్యక్రమాలపై వారికి జిల్లా అధికారులు, నిష్ణాతులైన మాస్టర్లచే పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, నాలుగు మున్సిపాలిటీల కౌన్సిలర్లు హాజరై శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటన లో కోరారు.

## విద్యార్థులు ఎంచుకున్న రంగంలో రాణించాలి:కౌన్సిలర్ రావుల వినయ్.




**కేసముద్రం, మార్చి 11(నంది పత్రిక):**విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించి, కీర్తి ప్రతిష్టలు పొందాలని కేసముద్రం మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ రావుల వినయ్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని కేసముద్రం(వి) ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ ఎం రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుదేశించి మాట్లాడుతూ ఉన్నత చదువులకు వెళ్తున్న 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, ఉజ్వల భవిష్యత్తు కోసం సాహసోపేతమైన కొత్త ప్రయాణాన్ని ప్రారంభించాలని కోరుకున్నారు. పాఠశాల జీవితం ముగిసినా, మీ విజయ ప్రస్థానం ఇప్పుడే మొదలైందని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. తరగతి గదులు, ఆటస్థలాలు, స్నేహితులతో పంచుకున్న అద్భుతమైన క్షణాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, మీ భవిష్యత్తు ఈ జ్ఞాపకాలతో మధురంగా ఉండాలని, మీరు ఎంచుకున్న రంగంలో అత్యున్నత స్థానానికి చేరుకోవాలని, కష్టపడి మీ కలలను నిజం చేసుకోవాలని కోరారు. మీరు నేర్చుకున్న విలువలు, క్రమశిక్షణతో జీవితంలో రాణించాలన్నారు. చదువుకున్న విద్యాసంస్థకు ఎప్పుడూ మంచి పేరు తెస్తారని, పాఠశాలను వదిలి వెళ్తున్నా, ఇక్కడి స్నేహబంధాలను, ఉపాధ్యాయుల బోధనలను మర్చిపోవద్దన్నారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటికన్నె గ్రామంలో మూడవ రోజు కొనసాగిన ఎన్ఎస్ఎస్ శిబిరం.




**కేసముద్రం, మార్చి 11(నంది పత్రిక):**కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా మూడవ రోజు ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి డా.రమేష్ బాబు ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తండాలో పరిసరాలను పరిశుభ్రం చేసి, ప్రజలను చైతన్యం చేసే విధంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగ్యా నాయక్, గ్రామ వార్డు సభ్యులు పెదగోని వెంకటేశ్వర్లు, నల్లమాస సందీప్, వాలంటీర్ సునీత, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి లోపల లైట్లు ఏర్పాటు చేయాలి.

### సిపిఎం టౌన్ కార్యదర్శి జల్లె జయరాజు డిమాండ్.



**కేసముద్రం, మార్చి 11(నంది పత్రిక):**మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సెంటర్లో గల రైల్వే అండర్ బ్రిడ్జిలో విద్యుత్ బల్బ్ లను ఏర్పాటు చేయాలని సిపిఎం కేసముద్రం టౌన్ కార్యదర్శి జల్లె జయరాజు డిమాండ్ చేశారు. బుధవారం కేసముద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ రైల్వే అండర్ బ్రిడ్జి నుండి నిత్యం అనేకమంది ప్రజలు రాకపోకలు కొనసాగిస్తారని, ప్రయాణికులకు, పాదాచారులకు రైల్వే అండర్ బ్రిడ్జి నుండి ప్రయాణం నరకప్రాయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసముద్రం మండల కేంద్రానికి నిత్యం చుట్టుపక్కల గ్రామాల నుండి వివిధ పనుల నిమిత్తం పాదాచారులు, వాహనదారులు ఒకటో నెంబర్ ప్లాట్ ఫామ్ నుండి ట్రైన్ దిగిన వారు అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు అండర్ బ్రిడ్జిలోంచి రావాలని, రాత్రి సమయంలో పాదచారులు రావాలంటే కరెంటు వెలుతురు లేక గత కొన్ని నెలల నుండి చిమ్మ చీకటితో వెలుతురు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, గతంలో ఏర్పాటు చేసిన విధంగా ఇప్పుడు కూడ అండర్ బ్రిడ్జి లోపల ప్రయాణికుల సౌకర్యార్థం కరెంటు లైట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ప్రజా ప్రతినిధులను కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలి.

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో, మార్చి 11, ( నంది పత్రిక )** ప్రజలకు వేసవికాలం దృష్ట్యా త్రాగు నీటి ఎద్దడి కలగకుండా చూడాలని, మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచేలా చర్యలు చర్యలు తీసుకోవాలని, నర్సరీ లలో మొక్కల పెంపకం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, సంపత్ రావు, డి ఆర్ డి ఓ, డి పి ఓ, ఆర్ డబ్ల్యు ఎస్ ఈ ఈ, హౌసింగ్ పి డి లతో కలిసి త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీల పెంపకం పై వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, మంగపేట, ఏటూరు నాగారం మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, సంపత్ రావు, డి ఆర్ డి ఓ, డి పి ఓ, ఆర్ డబ్ల్యు ఎస్ ఈ ఈ లతో కలిసి త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీల పెంపకం పై తాడ్వాయి, గోవిందరావు పేట, వెంకటాపూర్, ములుగు, మల్లంపల్లి మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.వేరు వేరు గా సమీక్షించిన సందర్భాల్లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, చేతి పంపులు, పైప్‌లైన్ల మరమ్మతులను గుర్తించి వెంటనే పూర్తి చేయాలని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికిఅందుతున్నాయా లేదా అని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.



జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని స్లాబ్ లెవెల్ పూర్తయిన ఇళ్లను గృహప్రవేశ కార్యక్రమానికి సిద్ధం చేసే విధంగా లబ్ధిదారులతో మాట్లాడాలన్నారు. రాబోయే వర్షాకాలం నాటికి మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉండేలా నర్సరీలలో మొక్కలను పెంచాలని, మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పోస్తూ, అవి ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి నర్సరీలో గ్రీనరీ పెంపొందించేలా ప్రత్యేక సంరక్షణ చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ నెల 12వ తేదీ గురువారం రోజు ఇంచేర్ల ఏం ఆర్ ఫంక్షన్ హాల్ నందు ప్రజా ప్రతినిధులకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని స్థానిక ప్రజా ప్రతినిధులకు ఆయా గ్రామాల కార్యదర్శులు సమాచారం అందించి ప్రజా ప్రతినిధులు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. 99 రోజుల ప్రణాళిక పై శాఖల వారిగా పిపిటి ప్రజెంటేషన్ ఉంటుందని ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధుల పాత్ర పై కూలకుశంగా వివరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈలు, ఏ ఈ లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, హౌసింగ్ ఏ ఈ లు, పంచాయతీ సెక్రటరీలు, ఈ డి ఎం దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యలక్ష్మి కమిటీ చైర్మన్ గా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డా.అల్లం రమ



**కేసముద్రం, మార్చి 11(నంది పత్రిక):**కేసముద్రం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులోని అంగన్వాడి సెంటర్లో ఏర్పాటు చేసిన ఆరోగ్యలక్ష్మి కమిటీ చైర్మన్ గా కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు ఎన్నికయ్యారు. సభ్యులుగా అంగన్వాడీ పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులతో కలిపి 11 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అల్లం రమ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ మూడేళ్లు పైబడిన చిన్నారులందరినీ అంగన్వాడి కేంద్రానికి పంపించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు పౌష్టిక ఆహారంతో పాటు, ఆట పాటలు, క్రమశిక్షణతో కూడిన విద్య అందిస్తారని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు బాధ్యతగా తమ చిన్నారులను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జి. రాజమణి, అరుణ, సీఏ డి.అనసూర్య, ఆశ వర్కర్స్ సుజాత, నాగమణి, ఎం.చంద్రకళ, శాంత, సింధు యాదవ్, ఎండి నగ్మా, జహీరా, మౌనిక, వెంకటలక్ష్మి, జి.రోహిణి, భద్రమ్మ, ఉదయ, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా నిలిచిన బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు



**ములుగు జిల్లా బ్యూరో మార్చి 11( నంది పత్రిక )** ఏటూరునగరం మండల కేంద్రానికి చెందిన ఒక పేద కుటుంబానికి కాకులమర్రి లక్ష్మణ్ బాబు అండగా నిలిచి మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే ఆయన, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తూ పేదల సంక్షేమానికి కృషి చేస్తూ వస్తున్నారు. ఏటూరునాగారం మండలానికి చెందిన బొల్లె ధనలక్ష్మిరామయ్య దంపతులు తమ కుమార్తె దివ్యశ్రీ వివాహం నిర్వహించడంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న లక్ష్మణ్ బాబు , ఆ కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆ యువతి వివాహానికి సహాయంగా ₹10,000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ, పేదరికం కారణంగా ఏ ఆడబిడ్డ పెళ్లి ఆగిపోవడం సమాజానికి తగదని, అలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలకు తమ వంతు సహాయం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ, లక్ష్మణ్ బాబు ఎప్పుడూ ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకొని సహాయం చేస్తారని, సామాజిక సేవలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సహాయం ఆ కుటుంబానికి ఎంతో మానసిక ధైర్యం ఇచ్చిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, ఉపసర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, వార్డు సభ్యులు అంగాల వీరన్న, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజరావు, బట్టు గోపి, గంప కిరణ్, కొండాయి చిన్ని, పెద్దబోయిన బాలకృష్ణ, గండేపల్లి నాగరాజు, కాళ్ల రామకృష్ణ, దేపాక శ్రీరామ్, ఎర్రల సారయ్య, ఎంపెల్లి రాజు, బోట రమణయ్య, వంగరి బిక్షపతి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని లక్ష్మణ్ బాబు సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సమాజంలో పేదలు మరియు అవసరమైన కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంచుతాయని పేర్కొన్నారు.

## కేసముద్రం స్టేషన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'పది' విద్యార్థులకు వీడ్కోలు



**కేసముద్రం, మార్చి 11(నంది పత్రిక):**పాఠశాల విద్యలో విజయవంతంగా పదవ తరగతి పూర్తి చేసుకున్న సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థులచే బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బి.రాజు మాట్లాడుతూ విద్య దశలో పదవ తరగతి అనేది ఒక కీలక ఘట్టంగా మారి, తర్వాత దశకు చేరుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. విద్యను ఇష్టంతో చదివి ఉన్నత స్థాయిలో నిలబడాలని, తద్వారా పాఠశాలకు, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, నరసింహారెడ్డి, కృష్ణవేణి, మధు, యాదగిరి, మదన్మోహన్, శ్రీనివాసులు, సదయ్య, విజయచందర్, లక్ష్మీ కుమారి, భద్ర సింగ్, నాగయ్య, శ్రీనివాస్, రాజేందర్, సత్యనారాయణ, జ్యోతి, శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.



### వంశీ రెడ్డి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో, మార్చి 11, ( నంది పత్రిక ):** విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, వంశి రెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు.బుధవారం ములుగు జిల్లా బండారుపల్లి గురుకుల పాఠశాల లో వంశి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, నోట్ బుక్స్, మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ముఖ్యఅతిథిగాహాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన వంశి రెడ్డి ఫౌండేషన్ అభినందిస్తూ,విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు చక్కగా రాయాలని,క్రమశిక్షణ కలిగి ఉండాలని,మీ ముందు భవిష్యత్ కు 10 వ తరగతి మొదటి మెట్టు అని ఇపుడు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఎలాంటి చెడు వ్యసనాలకులోనుకాకూడదని వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కష్టాన్నిగుర్తుంచుకోవాలని ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తున్నారని, తల్లి దండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకూడదని గుర్తు చేశారు.

క్రమశిక్షణను అలవర్చు కంటే తప్పకుండా విజయం సాధించవచ్చని తెలిపారు. 20-25 ఏళ్ల వరకు క్రమశిక్షణతో ఉంటే, మిగిలిన జీవితమంతా ప్రశాంతంగా తల్లిదండ్రులతో గడపవచ్చని వివరించారు. ప్రతిరోజూ లక్ష్యాన్ని గుర్తు చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం జిల్లాలో మరిన్ని వసతులు, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, ములుగు మండల విద్యాధికారి వజ్జ తిరుపతి, వంశీ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధి ఆస్నాల శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు , ప్రజా ప్రతినిధులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ఓటీటీల ఫిర్యాదు.. టెలిగ్రామ్‌కు కేంద్రం షాక్!

పైరసీ కంటెంట్‌ను అరికట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ప్రముఖ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ టెలిగ్రామ్‌కు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ (వీ×దీ) తాజాగా నోటీసులు జారీ చేసింది. కాపీరైట్ ఉన్న సినిమాలు, వెబ్ సిరీస్‌లు తమ ప్లాట్‌ఫామ్‌పై విచ్చలవిడిగా షేర్ అవుతున్నాయని, వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం-2000 కింద ఈ నోటీసులు ఇచ్చింది. జియో సినిమా, అమెజాన్ ప్రైమ్ వీడియో వంటి ప్రముఖ ఓటీటీ సంస్థలు తమ కంటెంట్‌ను అనుమతి లేకుండా టెలిగ్రామ్‌లో విస్తృతంగా పంచుతున్నారని ప్రభుత్వానికి ఫిర్యాదు చేశాయి.

# అమూల్ బ్రాండ్ తరహాలో స్వయం బ్రాండ్




## కౌలు రైతుల రుణాలకు నిబంధనలు అడ్డు కాకూడదు

## అవసరాలకు అనుగుణంగా స్వర్ణ గ్రామ-వార్డుల్లో సిబ్బంది సర్దుబాటు

## 6వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, బ్యూరో చీఫ్ మార్చి 11 నంది పత్రిక** అమూల్ బ్రాండ్ తరహాలోనే డ్వాక్రా ఉత్పత్తుల కోసం రూపొందించిన స్వయం బ్రాండ్‌ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరగనున్న 6వ జిల్లాల కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభమైంది. తొలిరోజు చర్చలో భాగంగా వివిధ అంశాల్లో జరిగిన ప్రగతిని ఆయా శాఖలకు చెందిన అధికారులు ప్రజెంటేషన్లు ఇచ్చారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ అంశాల్లో కొన్ని కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."డ్వాక్రా, మెప్మాలోని స్వయం సహాయ సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను స్వయం పేరిట బ్రాండింగ్ చేస్తున్నాం. దీని కోసం మహిళా దినోత్సవం రోజున లోగోను కూడా ఆవిష్కరించాం. మల్టీ బిలియన్ డాలర్ల కంపెనీ ఉత్పత్తులకు ఎలాంటి బ్రాండింగ్ లభిస్తుందో... డ్వాక్రా ఉత్పత్తులకూ అదే స్థాయిలో బ్రాండింగ్ తెచ్చేలా కృషి చేస్తున్నాం. అమూల్ తరహాలోనే సహకార విధానంలో ఈ ఉత్పత్తుల మార్కెటింగ్ జరగాలి. అమూల్ పాడి రైతుల భాగస్వామ్యంతో నడుస్తోంది... స్వయంలో డ్వాక్రా మహిళల భాగస్వామ్యం ఉంది. బిలియన్ డాలర్ల కంపెనీకి ఉన్నంత క్రెడిబులిటీ డ్వాక్రా మహిళలకు ఉంది. డ్వాక్రా మహిళలు తీసుకునే రుణాలను తప్పకుండా తిరిగి చెల్లిస్తారు. డ్వాక్రా మహిళలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు వస్తాయి.. ఆసక్తిగా ఉంటాయి. ఇంతటి క్రెడిబులిటీ ఉన్న డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు బ్రాండ్ ఎస్టాబ్లిష్ చేయగలిగితే అద్భుతంగా ఉంటుంది. బ్రాండ్ లేకపోతే ఉత్పత్తి విలువ సగానికి తగ్గిపోతుంది. గ్లోబల్ మార్కెట్లకు చేరేలా డ్వాక్రా ఉత్పత్తుల ప్రమాణాలు పెరగాలి. ఈ ఉత్పత్తులకు ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ కూడా ఉండేలా చూడాలి. 28 జిల్లాలు... 28 బ్రాండ్లను రూపొందించి పోటీని పెంచాలి. స్వయం బ్రాండ్ ఎస్టాబ్లిష్ కావాలంటే నాణ్యతా ప్రమాణాలే అత్యంత కీలకం." అని సీఎం వెల్లడించారు.

**జిల్లా స్థాయిలో ఆర్టీజీఎస్ కేంద్రాలు** "జిల్లా స్థాయిలో ఆర్టీజీఎస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుని ఉద్యోగుల పని తీరును విశ్లేషించుకోవాలి. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగానికీ కంప్యూటర్ అవగాహన తప్పనిసరి అర్హతగా చేర్చేలా సాధారణ పరిపాలన శాఖ చర్యలు తీసుకోవాలి. ప్రతి జిల్లాల్లో హెచ్‌ఆర్ ఇనిస్టిట్యూట్‌ను ఏర్పాటు చేసుకోవాలి. తద్వారా సిబ్బంది ఉద్యోగుల సామర్థ్యాలను పెంపొందించుకోవచ్చు. ప్రణాళికా విభాగం ఆన్ లైన్ కోర్సులు తీసుకువచ్చినా ప్రాక్టికల్ నాలెడ్జి వచ్చేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. కౌలు రైతులకు రుణాలివ్వడానికి అడ్డంకిగా ఎలాంటి నిబంధనలు ఉండకూడదు. ఏమైనా నిబంధనలు ఉంటే వాటిపై చర్చించి తొలగించే దిశగా చర్యలు తీసుకోవాలి. వ్యవసాయాన్ని రీఓరియంట్ చేయాలి. వ్యవసాయంతో పాటు... ఉద్యాన, పశు సంవర్ధక రంగాల వైపు రైతులు మళ్లాలి. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డుల్లో మహిళా పోలీసుల సేవలను ఎవరూ వినియోగించుకోవటం లేదు. వారి సేవలను అవసరమున్న శాఖలు వినియోగించుకోవాలి. ఆర్ అండ్ బి, హెల్త్, మున్సిపల్ శాఖలకు ఎక్కువగా అవసరం ఉన్నట్టుగా చెబుతున్నారు. స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లోని సిబ్బంది సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా.. ఆ మేరకు సర్దుబాటు చేసుకునేలా కలెక్టర్లకు అధికారాలిస్తున్నాం. స్వర్ణవార్డు, గ్రామ సిబ్బంది బదిలీలు సిఫార్సుల ఆధారంగా కాదు.. అవసరానికి అనుగుణంగానే జరగాలి.. రేషనలైజేషన్ ప్రకారమే ఈ బదిలీలు జరగాలి."అని సీఎం ఆదేశించారు.

**రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధిపై ఫోకస్ పెట్టాలి** "రైల్వే ప్రాజెక్టుల పరంగా నిధులకు సమస్య లేదు. ఇచ్చాపురం నుంచి చెన్నై వరకూ 4 లేన్ల మార్గం చేస్తున్నారు. అన్ని రైల్వే స్టేషన్లనూ ఆధునీకరించే ప్రక్రియను రైల్వే శాఖ చేపట్టింది. దీనిని అందిపుచ్చుకోవాలి. రైల్వే క్రాసింగ్స్ 1137కు పైగా ఉన్నాయి. ఇక్కడ =ాదీ, =ఖదీలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలి. లాజిస్టిక్స్ పార్కులను రైల్వే లైన్లకు అనుసంధానించండి. తక్కువ వ్యయంతో రవాణాకు ఆస్కారం ఉంది. పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. విద్యుత్ కొనుగోలు వ్యయంపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాలి. దేశంలో ఎక్కడా విద్యుత్ ఛార్జీలు తగ్గించిన పరిస్థితి లేదు.. కానీ మనం ఆ దిశగా ఇప్పటికే అడుగులు వేశాం. దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి. నైపుణ్య శిక్షణ ద్వారా యువతకు ఉద్యోగాల కల్పించడంతోపాటు.. మిగతా వారికి స్ఫూర్తిని ఇచ్చేలా ఆ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా బాధ్యత తీసుకుని విస్తృతంగా ప్రచారం చేపట్టాలి. నైపుణ్యం, కౌశలం పోర్టల్ ద్వారా ఉద్యోగాలు, నైపుణ్య కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి. యువతకు ఉద్యోగాలు, నైపుణ్యం కల్పించే విషయంలో ఒకే తరహా విధానాన్ని అనుసరించాలి. ఏఐ ట్యూటర్, ఏఐ డాక్టర్ వంటి అంశాలను కూడా ప్రాధాన్యతగా చేపట్టాలి. లాజిస్టిక్స్ డెవలప్మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించాలి. లాజిస్టిక్స్ ప్రాజెక్టుల్లో భాగంగా పోర్టులు, ఎయిర్ పోర్టుల వద్ద పారిశ్రామిక టౌన్ షిప్‌లను అభివృద్ధి చేయాలి. ఎంఎస్ఎంఈ విధానం కింద లాజిస్టిక్స్ పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. ఒక్కో జిల్లాలో 5 ఎకరాల్లో హెలీపోర్టులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి, కేంద్రం దీనికి నిధులు ఇస్తుంది. ఆయా జిల్లాల్లో ముఖ్యమైన పట్టణాలు, ప్రాంతాల్లో హెలీపోర్టులు ఏర్పాటు చేస్తే ప్రయోజనం కలుగుతుంది."అని సీఎం సూచించారు.

**స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల సాధనలో పోటీ పడాలి** "కాకినాడ, సామర్లకోటలో పర్యటించినప్పుడు రోడ్ల పక్కన చెత్త కనిపించింది. మున్సిపల్ కమిషనర్లు పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను సాధించటంలో రాష్ట్రంలోని పట్టణాలు, నగరాలు ఒకదానికి ఒకటి పోటీ పడాలి. శానిటేషన్ నిర్వహణపై ప్రజల్లో కూడా విస్తృత అవగాహన కల్పించాలి. ప్రమాణాలకు అనుగుణంగా పట్టణ, నగర ప్రాంతాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేలా ప్రయత్నం చేయాలి. గ్రామాల్లోనూ పరిశుభ్రతపై అంతా దృష్టి సారించాలి. పరిశుభ్రంగా ఉండాలన్నది మన సంస్కృతిలో భాగం, ఆరోగ్య పరంగానూ శుభ్రత అనేది కీలకమైన అంశం. స్మార్ట్ హెల్త్ కేర్, వ్యవసాయంలో సాంకేతికత, విద్య, డిజిటల్ గవర్నెన్సు రంగాల్లో డీప్ టెక్ వినియోగం పెరగాలి. ఏఐ, బ్లాక్ చైన్, ఐఓటీ, రోబోటిక్స్ లాంటి టెక్నాలజీల వినియోగాన్ని పెంచితే వేగంగా, తక్కువ వ్యయంతోనే ఫలితాలు అందుకునే అవకాశం ఉంటుంది. వ్యవసాయంలో సాంకేతికత వినియోగం పెరగాలి. అగ్రిటెక్ సహా ఏఐ అగ్రానమిస్ట్ అంశాన్ని 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ప్రతీ ఇంటింటికీ తీసుకెళ్లాలి. రైతన్నా మీకోసం కార్యక్రమం ప్రతీ నెలలో 16, 17, 18, 23, 24, 25 తేదీల్లో చేపట్టాలి. పంటల్లో యూరియా వినియోగాన్ని తగ్గించేందుకు ప్రోత్సాహకంగా రైతులకు ఉచితంగా నానో యూరియా ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలి. రైతులకు నానో యూరియా ఉచిత సరఫరాపై కేంద్రంతో సంప్రదింపులు జరపాలి"అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ సమావేశానికి మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు హాజరయ్యారు.

# మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి.

## మహిళలు అన్ని రంగాల్లో ముందంజ

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో






**మహబూబాబాద్, మార్చి 11(నంది పత్రిక):** మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థానిక, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తోన్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వ్యవస్థను విస్తరించడంతో పాటు మహిళలకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటూ, తల్లులు, శిశువుల ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడానికి నిరంతరం కృషి చేస్తున్నామని వివరించారు. నిజమైన మహిళా సాధికారత ఇంటి నుంచే ప్రారంభమవుతుందన్నారు. పాఠశాలలో బాలికలను ప్రశ్నలు అడగడానికి, పోటీపడడానికి, నాయకత్వం వహించడానికి ప్రోత్సహించినప్పుడు అది ప్రారంభమవుతుందని, అలాగే సమాజంలో మహిళల భద్రత కేవలం వారి సమస్యగా మాత్రమే కాకుండా అందరి బాధ్యతగా భావించినప్పుడు అది నిజంగా ఆచరణలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా టీఎన్జీవో అధ్యక్షులు శ్రీనివాస్, డి.పి.ఆర్.ఓ రాజేంద్రప్రసాద్, ఎంప్లాయిమెంట్ అధికారి రజిత పాల్గొన్నారు. ఐసిడిఎస్ సీడీపీఓలు, సూపర్వైజర్లు, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, సఖి సిబ్బంది, ఇతర జిల్లా కార్యాలయ సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.





**మహబూబాబాద్, మార్చి 11(నంది పత్రిక):** బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చ్ 6 నుండి జూన్ 12 వరకు షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా గత రెండు మూడు రోజుల నుండి జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాలలో ఫైళ్ల క్లియరెన్స్, సానిటేషన్, కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ తమ పర్యటనలో భాగంగా మున్సిపల్ కార్యాలయ పరిసరాలను పరిశీలించి ఫైళ్లను వెంటనే క్లియరెన్స్ చేయాలని, అనవసరమైన స్క్రాప్ ను వెంటనే ఖండం చేయాలని సూచించారు. సుమారు గంటన్నరకు పైగా కార్యాలయంలో ఆమె తనిఖీలు నిర్వహించి స్వయంగా ఫైళ్లను పరిశీలించారు. వివిధ పనుల దరఖాస్తుల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల యొక్క వివరాలను ఆన్ లైన్ నమోదు చేయాలని, వారి సమస్యలను సావధానంగా పరిశీలించి వారికి తగిన విధంగా పరిష్కారం చూపాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో అంతర్గత ఫైళ్ల క్లియరెన్స్, అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని, నగర పరిధిలో ఉన్నటువంటి కాలనీలలో విద్యుత్, త్రాగునీరు సరఫరా లో ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడాలని, సానిటేషన్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలు, ప్రాంతాలలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహశీల్దార్ రాజేశ్వరరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# వేగంగా పరుగెత్తే జంతువు చిరుతఅని తెలుసుకుందాం.



**మంత్రాలయం మార్చి11 (నందిదినపత్రిక ప్రతినిధి)** చీతాలు చాలా వేగంగా పరుగెత్తుతాయి మరియు జంతువు రాజ్యంలో సుపరిచితమైన వేగంగా పరుగు పెడుతున్నాయి. ఇది కాఫ్రికా మరియు ఇండియాలో ఉండే ప్రాణిజాతిగా కనిపిస్తుంది. చీతాలు చాలా నాలుగుంటాయి.విషాణిలోని పట్టుగా తగు మంచు నుండి నొక్కడం వలన వేగవంతమైన వేగాన్ని అదుపులో పెట్టగలుగు తాయి. ఇది అక్కడి పశుజీవుల మధ్య ఆహార సామర్థ్యంలో ప్రముఖ స్థానం పొందినది. చీతాలు ప్రధానంగా మృగాలను పట్టుకునే ప్రణాళిక ఉండేది. చీతాలు అక్కడి పశు జీవుల మధ్య ప్రముఖ ప్రాణిజాతిగా చూడాల్సి ఉంటుంది. ఇవి తమపట్టున వేగంగాపరుగు పెడతాయి, వేగవంతమైన ప్రాణ జాతిగా గుర్తించబడతాయి. ఇవి మృగాలను ఆక్రమించడం మరియు ఆహారాన్ని పట్టుకునే ప్రణాళిక వలన ప్రఖ్యాతిగల ప్రాణి జాతిగా ఉంటాయి. చీతాలు మెడకుపు మధ్యలో రెండు చివరల చల్లారి నడగుతాయి, అది వేగంగా పరుగుతూ నొక్కడానికి సహాయపడు తుంది.చీతాలు పాల్గొనడానికి పాంతరు మీతో వచ్చి చాలా పోరాడతాయి. సముద్ర పటాన్ని దాటి, గొర్రని మీద నొక్కే నేర్పించేందుకు అవసరమప్పుడు మరింత వివరాలను తెలుపు తుందాం. మీకు మార్గదర్శనం అవసరం అంటే దయచేసి చెప్పండి.

# హార్ముజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తతలు

చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్‌లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడ్డాయి. దీంతో అవి ధ్వంసమయ్యాయి. తాము జరిపిన దాడుల్లో ఇరాన్ కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఈ దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది. జలసంధిలో పేలుడు సృష్టించడానికి ఇరాన్ సన్నాహాలు చేస్తున్నట్లు అమెరికా నిఘా వర్గాలకు సమాచారం అందిందని ఆ దేశ మీడియా పేర్కొంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. జలసంధి సమీపంలో ఇరాన్ ఎక్కడైనా మైన్స్‌ను అమర్చినట్లయితే.. వాటిని తక్షణమే తొలగించాలని ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. లేదంటే పర్యవసానాలు చాలా తీవ్రంగా.. మునుపెన్నడూ చూడని స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు. ఇరాన్ స్వయంగా వాటిని తీసేస్తే.. అది మంచి పరిణామం అన్నారు. లేదంటే కరేబియన్ సముద్రంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా నౌకలను ధ్వంసం చేసేందుకు ఉపయోగించిన క్షిపణులను వాడి జలసంధిలోని మైన్‌లేయర్స్ పడవలను లక్ష్యంగా చేసుకుంటామన్నారు.

# అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ

## 300 బిలియన్ డాలర్లతో భారీ ప్రాజెక్ట్

## రిలయన్స్‌తో అమెరికా ప్రభుత్వం ఒప్పందం

## సోషల్ మీడియా ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 300 బిలియన్ డాలర్ల చమురు శుద్ధి కర్మాగార ప్రాజెక్టును టెక్సాస్‌లో ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో భారతదేశ రిలయన్స్ ఇండస్ట్రీ భాగస్వామి క ఆవడం విశేషం. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఈ ప్రాజెక్టును అమెరికా చరిత్రలో అతిపెద్ద ఒప్పందం గా పేర్కొన్నారు. ఇది అమెరికన్ కార్మికులు, ఇంధన వృద్ధి, దక్షిణ టెక్సాస్ ప్రజలకు భారీ విజయం అని అభివర్ణించారు. ట్రంప్ ప్రకటన ప్రకారం.. ఈ ప్రాజెక్టు దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయడానికి, పారిశ్రామిక పెట్టుబడులను విస్తరించడానికి ఓ ముఖ్యమైన దశగా ఉంటుంది. బ్రౌన్స్‌విల్లే నౌకాశ్రయంలో ఉనికిలో ఉండే అమెరికా ఫస్ట్ రిఫైనింగ్ సంస్థ దీనిని అభివృద్ధి చేస్తుంది. ట్రంప్ ఈ ప్రాజెక్టును ఆర్థిక, వ్యూహాత్మక మైలురాయిగా పేర్కొన్నారు. అయితే, పెట్టుబడి నిర్మాణం, ఖర్చులు లేదా ఆర్థిక వివరాలపై ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. గత 50 ఏళ్లలో అమెరికా గడ్డపై నిర్మించతలపెట్టిన మొట్టమొదటి రిఫైనరీ ఇదే కావడం విశేషం. ఈ మెగా ప్రాజెక్టులో భారతీయ దిగ్గజ సంస్థ 'రిలయన్స్' కీలక భాగస్వామిగా చేరడం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. సుమారు 300 బిలియన్ల డాలర్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా అమెరికా–భారత్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన మరియు అత్యాధునికమైన రిఫైరీగా దీనిని తీర్చిదిద్దనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ డీల్ కుదుర్చుకున్నందుకు రిలయన్స్ యాజమాన్యానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ భాగస్వామ్యం ఇరు దేశాలకు గెలుపు లాంటిదని అభివర్ణించారు. ఈ భారీ ప్రాజెక్టు కేవలం ఇంధన ఉత్పత్తికే పరిమితం కాకుండా, అమెరికా ఇంధన భద్రతను గణనీయంగా పెంచనుంది. దీని ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, టెక్సాస్ ప్రాంత ఆర్థిక పురోగతికి ఇది కీలకం కానుంది. పర్యావరణ హితంగా ఉండేలా గ్రీన్ టెక్నాలజీని ఉపయోగించి ఇంధనాన్ని శుద్ధి చేయడం దీని ప్రత్యేకత. గతంలో పెట్రోలియం రంగంలో రిలయన్స్‌కు ఉన్న అపారమైన అనుభవం, ముఖ్యంగా జామ్‌నగర్ వంటి అతిపెద్ద రిఫైనరీల నిర్వహణ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకునే ట్రంప్ యంత్రాంగం ఈ డీల్‌కు మొగ్గు చూపినట్లు కనిపిస్తోంది. ఈ ఒప్పందం వల్ల అమెరికా చమురు దిగుమతుల పై ఆధారపడటం తగ్గి, అంతర్జాతీయ మార్కెట్లో తన పట్టును మరింత బిగించే అవకాశం ఉంది. ఇది అమెరికాలో ఇంధన ఉత్పత్తిని పెంచి, బిలియన్ డాలర్ల ఆర్థిక ప్రభావాన్ని తీసుకువస్తుంది. ప్రపంచంలోనే అత్యంత శుభ్రమైన శుద్ధి కర్మాగారంగా ఇది నిలుస్తుంది' అని ట్రంప్ పోస్టులో పేర్కొన్నారు. ఇప్పటికే 2024లో డల్లాస్ ప్రాంతానికి చెందిన స్టార్టప్ సంస్థ ఎలిమెంట్ ఫ్యూయల్స్ హోల్డింగ్స్ బ్రౌన్స్‌విల్లేలో దాదాపు 50 సంవత్సరాల తర్వాత పూర్తిగా కొత్త అమెరికన్ చమురు శుద్ధి కర్మాగారం నిర్మించేందుకు ప్రణాళికను తిరిగి ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే అమెరికా ఇంధన రంగంలో పెద్ద మార్పులు తీసుకురావడంతో పాటు భారత్–అమెరికా ఇంధన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# జల్‌జీవన్‌తో శాశ్వత నీటి సమస్య పరిష్కారం అయ్యేనా ?

ఏటా వరదలు, నీటి కరువు సాధారణం అయ్యింది. వర్షాకాలంలో వరదలు ముంచెత్తితే..ఎండాకాలంలో మంచినీటి కటకటలు తప్పడం లేదు. ఈ సమస్య పరిష్కరానికి ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సమస్యపై స్పష్టమైన అవగాహన కలగడం లేదు. మనకు ఎన్నో జీవనదులు, సహజసిద్ధ వనరులు ఉన్నా, వాటిని వినియోగించడం ఎలా అన్న ఆలోచన చేయడం లేదు. ఎండాకాలం రాగానే తాత్కాలిక పథకాలతో మంచినీటి సమస్యను గట్టెక్కిస్తున్నారు. ఇకపోతే కేంద్రం జల్‌జీవన్ మిషన్ కింద లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నా..శాశ్వత పరిష్కారం చూపడం లేదు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా రక్షిత మంచినీరు అందించే జల్ జీవన్ మిషన్ పథకం అమలు కాలపరిమితిని కేంద్ర ప్రభుత్వం 2028 డిసెంబరు వరకు పొడిగించింది. 2019–2024 వరకే పరిమితమైన ఈ పథకం చాలా రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలో అమలుకాని విషయాన్ని ప్రభుత్వం పరిగణనలో తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం దీనిపై నిర్ణయం తీసుకుంది. ఈ పథకం మొత్తం కేటాయింపులను రూ.8.69 లక్షల కోట్లకు పెంచింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన రూ.2.08 లక్షల కోట్ల నుంచి రూ.3.59 లక్షల కోట్లకు పెంచాలని నిర్ణయించింది. దీనివల్ల రాష్ట్రాలకు రూ.1.51 లక్షల కోట్ల అదనపు ప్రయోజనం కలగనుంది. పథకం అమలును పర్యవేక్షించేందుకు జాతీయస్థాయిలో సుజలం భారత్ పేరుతో ఒక డిజిటల్ ఫ్రేమ్‌వర్క్‌ను అమల్లోకి తేనుంది. దీనికింద ప్రతి పల్లెను ఒక సుజల గ్రామంగా గుర్తించి ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయిస్తారు. ఈ పథకం కింద చేపట్టిన పనులు పూర్తయినట్లు గ్రామపంచాయతీలు ధ్రువీకరించి, ప్రతి ఇంటికీ కొళాయి నీరు అందించేందుకు సిద్ధమైనట్లు ప్రకటించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే పథకం నిర్వహణకు అవసరమైన యంత్రాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేస్తాయి. పథకాన్ని ప్రజలు సొంతం చేసుకొని సామాజికంగా, ఉమ్మడిగా నిర్వహించేలా ప్రోత్సహించేందుకు ఏటా 'జల్ ఉత్సవ్' కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అన్ని గ్రామాలనూ 'హర్‌ఘర్ జల్' గ్రామాలుగా తయారు చేస్తామని ప్రకటించారు. అయితే ఈ పథకానికి అవసరమైన నీటి వనరులను సమకూర్చడంలో మాత్రం రాష్ట్రాలు దృష్టి సారించడం లేదు. జల్‌జీవన్ పథకం అమల్లో ఉన్నా గ్రామాల్లో మంచినీటి సమస్యలు తీరడం లేదు. కారణం నీటి వనరులను వినియోగించక పోవడమే. వేసవి వస్తున్నదంటే మంచినీటికి కటకటలాడాల్సిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని ప్రజలు ఆందోళన చెందడం సర్వసాధారణ మైపోతున్నది. పాలకుల అసమర్థత, కొందరు అధికారుల అవినీతి, అవగాహనారాహిత్యంతో పాటు ప్రకృతి సహాయనిరాకరణ కూడా తోడుకావడంతో అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగి రోగాల బారిన పడుతున్నారు. ప్రజల్లో అవ గాహనలోపం కారణంగా భూగర్భజలాల సమస్య రాను రాను తీవ్ర రూపం దాల్చుతున్నది. మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటి నుంచే పటిష్టమైన ప్రణాళికతో యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. వేసవి వచ్చిందంటే తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో నగరాలు, పట్టణాల్లో మంచినీటి వ్యాపారం అదుపు లేకుండాపోతున్నది. ఇప్పుడు ఈ వ్యాపారం నగరాలకేకాక, మండల కేంద్రాలకు, గ్రామాలకు శివారు పల్లెలకు కూడా విస్తరించింది. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇష్టానుసారంగా మంచినీటి పేరుతో కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతున్నాఅడిగేవారు, అడ్డగించేవారు లేకుండా పోతున్నారు. కలుషితనీరు అనేక వ్యాధులకు కారణాలవుతున్నాయి. పాలకులు మంచినీటి విషయంలో ప్రత్యేక చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది. భూగర్భజలాల మట్టాలు తగ్గిపోవడం మానవాళికి ఏ మాత్రం క్షేమంకాదు. ఇకపోతే లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు వివిధ నదుల ద్వారా పొంగిపొర్లి యేటా సముద్రంపాలవుతున్నది. ఇప్పటికీ దేశంలోని ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన నీరు అందించ లేని అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నాం.దేశవ్యాప్తంగా ఇప్పటివరకు లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. పెడుతున్నా రు. కానీ వ్యయం చేస్తున్న నిధుల్లో ఏ మేరకు క్షేత్ర స్థాయి వరకు వెళ్లి ప్రజలకు ఉపయోగపడుతున్నాయనేదే ప్రశ్న. కరవుల్లోనే కాదు వర్షాలు సమృద్ధిగా కురిసిన సంవత్సరాల్లో అనేక ప్రాంతాల్లో మంచినీటి సమస్యతీవ్రంగా ఉంటుంది. ఈసారి వేసవిలో నీటికొరత తీవ్రంగా ఉండే అవకాశాలు న్నట్లు భూగర్భశాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు. బోరు బావుల వినియోగం దేశవ్యాప్తంగా విపరీతంగా పెరిగిపో తున్నది. విద్యుత్ డిమాండ్ తోపాటు నీటి వృధా కూడా పెరుగు తున్నదనే చెప్పొచ్చు. తగ్గిపోతున్న భూగర్భజలాల భర్తీకి అవసరం మేరకు ప్రయత్నాలు జరగకపోవడంతో దేశం లోని అనేక రాష్ట్రాల్లో నీటి మట్టాలు పడిపోతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే భూగర్భ జలాలు పూర్తిగా అంతమయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చునని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నానాటికీ బోరుబావుల మీద ఆధారపడాల్సిన పరిస్థితి పెరిగిపోతే అనేక అనర్థాలకు దారితీస్తున్నది. భూగర్భ జలాల వినియోగం మూడింతలు పెరగడం వల్ల భూగర్భ జలమట్టాలు పడిపోతున్నాయి. దేశరాజధాని ఢిల్లీతోసహా పంజాబ్, రాజ స్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్లో ఇష్టానుసారంగా లక్షలాది కోట్ల లీటర్ల భూగర్భజలాలు తోడేస్తున్నారు. దేశంలో మూడోవంతు జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో భూగర్భజలాలు తాగు యోగ్యమైనవి కావని గతంలోనే కేంద్రం అంగీకరించింది. రాబోయే వేసవిలో మంచినీటి కొరతను దృష్టిలో పెట్టుకుని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంది.

# యుద్ధవేళ.. భారత్ ప్రయోజనాలే ముఖ్యం

అమెరికా విదేశాంగ విధానంలోని నిర్హేతుకతను ఈ యుద్ధం బహిర్గతం చేసింది. అమెరికా సామ్రాజ్యవాద దురహంకార వైఖరి మరోసారి ప్రపంచానికి తెలిసివచ్చింది. రష్యా, చైనాతో సహా అనేక దేశాలు గత పది రోజులుగా పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాయి. భారత్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఒక వైపు ఇరాన్‌తోను, మరోవైపు గల్ఫ్ దేశాలు, అమెరికాతో ఉన్న సంబంధాలే ప్రస్తుత సందర్భంలో భారత్ దౌత్యనీతిని ప్రభావితం చేస్తున్నాయి. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు ఉత్పన్నమైన ప్రతిసారీ భారత్ ఒక నైతిక సవాల్ నెదుర్కోవలసివస్తోంది. 1980 దశకంలో ఇరాన్‌ఇరాక్ యుద్ధంలో భారత్ తటస్థ పాత్ర పోషించినా, సద్దాం హుస్సేన్ వైపే సానుకూలత చూపింది. అయితే సద్దాం 1990 దశకం తొలినాళ్లలో కువైట్‌ను దురాక్రమించినప్పుడు మొదలైన గల్ఫ్ యుద్ధంలో ఇరాక్‌కు వ్యతిరేకంగా నిలబడింది. అందుకు దేశ ఆర్థిక ప్రయోజనాలే ముఖ్య కారణం. ఆ యుద్ధం సందర్భంగా ఇరాక్‌పై దాడులకు ఫిలిప్పీన్స్ నుంచి గల్ఫ్‌కు వెళ్లే అమెరికా యుద్ధ విమానాలకు భారత్‌లో ఇంధనం నింపడానికి నాటి ప్రధానమంత్రి చంద్రశేఖర్ ప్రభుత్వం అనుమతినిచ్చింది. దీనిపై పార్లమెంటు లోపల, బయట ఆ ప్రభుత్వంపై పెనుదుమారం చెలరేగింది. చమురు నిల్వలు దాదాపు అంతరించి దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా పతనమవుతున్న రోజులవి. బ్రిటన్, స్విట్జర్లాండ్‌కు 67 టన్నుల బంగారం తీసుకెళ్ళి తాకట్టు పెట్టి రుణం తీసుకోవలసినంత అగత్యమేర్పడిన సందర్భమది. చంద్రశేఖర్ ప్రభుత్వం అలీనోద్యమ విధానాలకు విరుద్ధంగా అమెరికాకు సహాయం చేయడాన్ని నాటి ప్రతిపక్ష నేత రాజీవ్‌గాంధీ తీవ్రంగా గర్హించారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటును స్తంభింపజేసింది. ఈ పరిణామాల ఫలితంగా గల్ఫ్ దేశాల దౌత్యవేత్తలు రాజీవ్‌గాంధీని వ్యక్తిగతంగా కలిసి మాట్లాడారు. అప్పటి ఆర్థికమంత్రి యశ్వంత్ సిన్హా దేశ ఆర్థిక వ్యవస్థ నిజ పరిస్థితిని ప్రతిపక్షాలకు లోపాయికారీగా వెల్లడించి గల్ఫ్ దేశాలకు మద్దతుగా నిలవాల్సిన ఆవశ్యకతను వివరించారు. కొన్ని వారాల తర్వాత కువైట్ నుంచి ఇరాక్ సేనలు వెనక్కి వెళ్లిపోయే సమయానికి అమెరికా విమానాలకు భారత్‌లో ఇంధనం నింపే వెసులుబాటును కేంద్రం విరమించింది. ఆ యుద్ధం రోజుల్లో గల్ఫ్ దేశాలలో జీవనోపాధి పొందుతున్న భారతీయులు 20 లక్షల మంది దాకా ఉండేవారు. అప్పుడు భారతదేశ ఆర్థిక వ్యవస్థ దిగజారి బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం పొందవల్సిన దుస్థితిలో ఉన్నది. నేడు భారత్ ఖజానాలో దాదాపు 750 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు ఉన్నాయి. అప్పుడైనా ఇప్పుడైనా దేశ ఆర్థిక ప్రయోజనాలే ప్రభుత్వానికి కీలకమైనవి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా గల్ఫ్‌లో ఉద్రిక్తతలు నెలకొన్న సందర్భాలలో అవి దేశ ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే వ్యవహరించాయి. ఈ రోజు కోటి మంది భారతీయులు అమెరికా మిత్ర రాజ్యాలైన గల్ఫ్ దేశాలలో జీవనోపాధి పొందుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మలుగా ఉన్నారంటే అందుకు 1991లో చంద్రశేఖర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే ప్రధాన కారణమనడం సత్యదూరం కాదు. గల్ఫ్ దేశాలలోని ప్రవాస భారతీయులలో ఒంటెల కాపరులు మొదలు, వైద్యుల దాకా అనేక వృత్తులవారు ఉన్నారు. గల్ఫ్ దేశాలలో మన వాణిజ్య ప్రయోజనాలూ విశేషంగా ఉన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థ పురోగమనానికి చమురు ఒక ప్రాథమిక అవసరం. తనకు అవసరమైన చమురులో దాదాపు 85 శాతాన్ని గల్ఫ్ దేశాల నుంచే భారత్ దిగుమతి చేసుకుంటోంది. రోడ్లపై వాహనాల నుంచి పంట పొలాలకు అవసరమైన యూరియా, వంటగదులలో వినియోగించే గ్యాస్, ఇతరత్రా అనేక పరిశ్రమలకు అవసరమైన సామగ్రి, రసాయనాలు ఈ చమురు నుంచే లభిస్తాయి. యుద్ధం ప్రారంభమైన వారం రోజులకే మన దేశంలోని రెస్టారెంట్లు ఆందోళన చెందుతున్నాయంటే గల్ఫ్ దేశాల నుంచి చమురు దిగుమతులు నిలిచిపోతే ఏర్పడే పరిస్థితిని ఊహించుకోవచ్చు. పీపా చమురు ధర ఒక డాలర్ చొప్పున పెరిగినా భారత్ అదనంగా రూ. 16 వేల కోట్లు నష్టపోతుంది. ఇది విస్మరించలేని వాస్తవం. ఐరోపా, అమెరికా, ఇంకా ఆఫ్రికా విమానయానానికి కూడా గల్ఫ్ దేశాల గగనతలం కీలకవారధిగా ఉండడంతో భారతీయ విమానయానం అతలాకుతలమైంది. ఇరాన్ చమురుపై కీలకంగా ఆధారపడ్డ చైనా, ఇరాన్ ఉత్పాదక డ్రోన్లతో ఉక్రెయిన్‌పై దాడులు కొనసాగిస్తున్న రష్యాకు లేని తొందరపాటు భారత్‌కు ఉండకూడదు.

# నవ నేపాల్

సినిమా ఆఖరుఘట్టంలో దుష్టనాయకులను జనం తరిమితరిమికొట్టినట్లుగా నేపాల్ ప్రజలు తమకు నచ్చనివారిని అవమానకరమైన రీతిలో దింపేశారు. ఇది క్షణికావేశమనీ, సోషల్‌మీడియా నిషేధం ద్వారా ఖడ్గప్రసాద్ శర్మ ప్రభుత్వం కొరివితో తలగోక్కుందని అంతా అనుకున్నారు. ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు చేసిన సోషల్ మీడియా సంస్థలను చూసీచూడనట్టుగా వదిలివేసి ఉంటే నేపాల్‌లో ఏ మార్పూ ఉండేది కాదా? అన్నది అటుంచితే, ప్రజల్లో ఏళ్ళతరబడి గూడుకట్టుకొని ఉన్న నిరాశానిస్పృహలు ఒక్కసారిగా పెల్లుబుకడానికి ఆ నిషేధం దోహదం చేసింది. పాలకులు తక్షణమే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నా, వీధుల్లోకి వచ్చిన జనం నాయకులను దించేసేవరకూ వెనక్కుపోలేదు. దశాబ్దాలుగా అధికారంలో ఉన్నవారిని ఒక మహోద్యమంతో స్వల్పకాలంలోనే గద్దెదించేసిన ప్రజలు తగిన విచక్షణతో సరైనవారిని ఎన్నుకోగలరా? అన్న ప్రశ్నకు సమాధానంగా నేపాలీలు ఇప్పుడు బాలెన్‌షాను ముందుకు తెచ్చారు. పాతతరాన్ని వెనక్కునెట్టి, నవనాయకత్వాన్ని అధికారంలో కూచోబెట్టుకున్నారు. బాలెన్ సారథ్యంలో నేపాల్ ఒక కొత్త ప్రయాణం ఆరంభించింది. గతంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా, పహాడీలు, మధేశీలు అంటూ ఒక విభజన ఉండేది. ఇప్పుడు కొండ, లోయ ప్రాంతాలవారిద్దరూ ఒక్కటిగా బాలెన్‌కు పట్టం కట్టారు. మధేశీ, మైథిలీ మూలాలున్న వ్యక్తి ప్రధాని కావడం కూడా ఇదే మొదటిసారి. జెన్‌జీ ఉద్యమానికి నాయకత్వం వహించి నేపాలీలందరినీ ఏకతాటిపై నిలబెట్టడమేకాక, ఎన్నికలకు రెండునెలల ముందే ఆర్ఎస్‌పితో చేయి కలిపి దానికి ఘనవిజయాన్ని చేకూర్చడం విశేషం. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, ఇతరత్రా చిన్నా చితకా పార్టీలన్నీ ఒక్కటై బాలెన్‌ను అధికారంలోకి రాకుండా అడ్డుకుంటాయన్న భయం కూడా ప్రజల్లో ఉన్నందునే ఆయనకు ఇంతటి ఘన విజయం చేకూరి ఉంటుంది. జెన్‌జీ ఉద్యమం దెబ్బకు కకావికలైన నాయకులంతా తిరిగి ఎన్నికల బరిలో నిలవడం, పార్టీ అంతర్గత సంస్కరణల పేరిటా, హామీల పేరిటా మళ్ళీ మభ్యపెట్టే ప్రయత్నం చేయడంతో, ఎన్నికల అనంతరం వీరంతా ఒక్కటై తమ నెత్తిన కూచోకుండా ప్రజలు ముందుగానే జాగ్రత్తపడ్డారని అర్థం. అనాదిగా సంకీర్ణ ప్రభుత్వాలనే అనుభవిస్తూ వచ్చిన నేపాలీలు ఇకపై ఆ అవసరమే లేని ప్రభుత్వాన్ని ప్రతిష్ఠించుకున్నారు. ఆయా రాజకీయపార్టీల మధ్య కుట్రలకు, వాటి నాయకుల మధ్య వెన్నుపోట్లకు తావులేకుండా చేశారు. అత్యంత కీలకమైన, విధానపరమైన నిర్ణయాలకు మోకాలడ్డుతూ తమదే పై చేయి కావడంకోసం ప్రజావ్యతిరేకంగా వ్యవహరించే పార్టీలకు స్వస్తిపలికారు. దశాబ్దంన్నరకు పైగా ఏ ఒక్క ప్రభుత్వమూ ఐదేళ్ళకు మించి నిలవని దేశంలో ఒక పార్టీకి కనీవినీ ఎరుగనంత మెజారిటీ కట్టబెట్టి సుస్థిరత సాధించుకున్నారు. ఒక గాయకుడు, ఒక టీవీస్టార్ చేయీచేయీ కలిపి అధికారంలోకి రావడం బాగున్నది కానీ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలించడమే పెద్ద సవాల్. పాలనానుభవం లేని ఈ యువనాయకుల మీద ప్రజలు నమ్మకం పెట్టుకున్నారు. పదిహేడేళ్ళుగా తమను మోసం చేస్తున్న నాయకుల మాదిరిగా వీరు వ్యవహరించబోరని, తమను అష్టదరిద్రాలనుంచి బయటపడవేస్తారని జనం ఆశిస్తున్నారు. ప్రజలు ఎక్కువ కాలం ఓపికగా నిరీక్షించలేరన్న మాట నిజమే కానీ, వారి ఆశలన్నీ నెరవేర్చలేకపోయినా, అవినీతి, ఆశ్రితపక్షపాతాలకూ ఖర్చుదారీ విధానాలకూ దూరంగా ఉంటూ దేశాన్ని క్రమంగా గాడినపెట్టడానికి వీరిద్దరూ ప్రయత్నిస్తే అంతే చాలు. అధికారంలోకి రావడంకోసం అతివేగంగా ఒక్కటైన ఈ నాయకులు ఇద్దరూ రేపటిరోజుల్లో తమ మధ్య తలెత్తే విభేదాలను త్వరితంగా పరిష్కరించుకుంటూ ఐదేళ్ళూ కొనసాగడం మరింత ముఖ్యం.

# తాను పార్టీ మారలేదు..కాంగ్రెస్‌లో చేరలేదు

తాను బిఆర్ఎస్ ప ఆర్టీ మారలేదని, అలాగే తాను పార్టీ మారానని ఏనాడు పార్టీ నుంచి నోటీసులు రాలేదని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు.

స్పీకర్ అనర్హత విషయంలో సరైన నిర్ణయం తీసుకున్నారని దానం నాగేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఎంపీగా పోటీ చేయడం తన వ్యక్తిగత విషయమని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి పనిచేస్తున్నానని తెలిపారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఏరోజు పనిచేయలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తనకు ఎప్పుడూ విప్ ఇవ్వలేదని చెప్పుకొచ్చారు. స్పీకర్ పరిధిలో తాను ఎక్కడా పొరపాటు చేయలేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ సంచలన తీర్పు వెలువరించారు. రెండు పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇద్దరు సభ్యులు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పష్టం చేశారు. దీంతో దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు బిగ్ రిలీఫ్ లభించింది. ఈ అంశంపై మీడియాతో మాట్లాడారు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్.. 'నేను కేసీఆర్‌కు జవాబుదారీగా ఉంటాను.. ఇన్ని రోజులు నాపై ఫిర్యాదు చేసిన వాళ్ల గురించి మాట్లాడలేదు. నాపై ఏ అధికారంతో ఫిర్యాదు చేశారని ఇప్పుడు అడుగుతున్నాను. నాపై కొందరు వ్యక్తిగతంగా ఫిర్యాదు చేశారు. స్పీకర్ పరిధిలో నేను ఏ తప్పూ చేయలేదు. తీర్పు ఎలా ఉన్నా నాకు ఒకే. ఉప ఎన్నికలకు వెళ్లాల్సి వస్తే సిద్ధమే. పాదయాత్ర చేసి మళ్ళీ గెలుస్తాను. స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటాను. ఉపఎన్నిక వస్తే భయపడేది లేదు.

పోటీ చెయ్యడానికి జీనా బితిప၊ స၊జీటా. నేను కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదు.. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చెయ్యలేదు. హైదరాబాద్ వాసిగా నాకు ఎప్పటికైనా ఎంపీ అవ్వాలని నా కోరిక..

అందుకే నేను ఎంపీగా పోటీ చేశానని తీర్పు తరవాత మీడియాతో వెల్లడించారు. తనకు క్రమశిక్షణ పరంగా ఏవైనా చర్యలు తీసుకోవాల్సి ఉంటే కెసిఆర్‌కు అధికారం ఉందన్నారు. తనపై కేసు వేయడానికి కౌశిక్ రెడ్డి ఎవరని అన్నారు. తనకు కెసిఆర్ అంటే గౌరవం ఉందన్నారు.

# ఆస్కార్ వేడుకకు రంగం సిద్ధం

## 15న సాయంత్రం ప్రత్యక్ష ప్రసారం

ప్రపంచ సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే అతి పెద్ద వేడుక 'ఆస్కార్స్ 2026' 98వ అకాడమీ అవార్డ్స్ కు సర్వం సిద్ధమైంది. 2025లో విడుదలైన ఉత్తమ చిత్రాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కారాలు అందించేందుకు లాస్ ఏంజెల్స్ లోని డాల్బీ థియేటర్ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. అగ్రశ్రేణి హాలీవుడ్ తారలు, ప్రతిభావంతులైన దర్శకులు, నిర్మాతలు ఒకే వేదికపై సందడి చేయనున్నారు. ఈ ఏడాది ఆస్కార్ వేదికపై భారతీయ నటి ప్రియాంక చోప్రా కూడా ప్రెజెంటర్‌గా వ్యవహరించనున్నారు. రాబర్ట్ డౌనీ జూనియర్, అన్నే హాత్‌వే, గ్వినేత్ పాల్ట్రో, పాల్ మెస్కల్ వంటి ప్రముఖ స్టార్స్‌తో కలసి ఆమె వేదికపై అవార్డులను ప్రదానం చేయనున్నారు.98వ అకాడమీ అవార్డ్స్ ఈనెల 15న ఆదివారం అమెరికా కాలమానం ప్రకారం సాయంత్రం 7 గంటలకు లాస్ ఏంజెల్స్‌లోని ప్రఖ్యాత డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరగనున్నాయి. కాల వ్యత్యాసం కారణంగా భారతదేశంలో ఈ వేడుకలను మార్చి 16 సోమవారం వేకువ ఝామున 4:30 గంటల నుంచి వీక్షించవచ్చు. తారల తళుకులతో రెడ్ కార్పెట్ ఈవెంట్ ప్రారంభమవుతుంది. ఆ తర్వాత అవార్డుల ప్రదానోత్సవం మొదలవుతుంది. ప్రముఖ హాస్యనటుడు, టెలివిజన్ వ్యాఖ్యాత కోనన్ ఓబ్రియన్ వరుసగా రెండో ఏడాది కూడా ఈ వేడుకలకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. భారతీయ ప్రేక్షకులు ఆస్కార్స్ వేడుకలను డిజిటల్, టెలివిజన్ ప్లాట్‌ఫామ్‌లలో వీక్షించవచ్చు. స్టార్ మూవీస్‌లో ఉదయం 4:30 గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ఉదయం చూడలేని వారి కోసం అదే రోజు రాత్రి ఈ వేడుకను పునః ప్రసారం చేయనున్నారు. అలాగే జియో హాట్‌స్టార్ యాప్‌లోనూ ప్రత్యక్ష ప్రసారం అవుతుంది.

# 17న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

## వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన టిటిడి

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో 19న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని 17వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది ఉత్సవాలకు ముందు మంగళవారం కోయిల ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆపవాయితీగా వస్తోంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా 17న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. 16వ తేది ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. అదేవిధంగా మార్చి 19న ఉగాది ఆస్థానం సందర్భంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడమైనది. ఈ కారణంగా 18వ తేది విఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరని టిటిడి తెలిపింది.

# నైతిక విలువలు నా ఒక్కడికేనా

### కెసిఆర్ కూడా నైతికత పాటించారా.

### ఫిరాయింపు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఎలా ఇచ్చారు

### స్పీకర్ తీర్పును స్వాగతించిన కడియం శ్రీహరి

అనర్హత పిటిషన్‌పై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వాగతించారు. ప్రస్తుతం తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. కేసీఆర్‌తో తనకు సిద్ధాంతపరంగా విభేదాలు ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ సుప్రీం కోర్టుకు వెళ్లినా ఎదుర్కొంటానని.. ప్రజాక్షేత్రంలో తేల్చుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో జరిగిన ఫిరాయింపులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నైతిక విలువలు తనకు మాత్రమే వర్తిస్తాయా? కేసీఆర్‌కు వర్తించవా? అని ప్రశ్నించారు. కేసీఆర్ తన హయాంలో జరిగిన ఫిరాయింపులకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. 'కేసీఆర్ క్షమాపణ చెప్పితే నేను రాజీనామాకు సిద్ధం' అని స్పష్టం చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను కేసీఆర్ మంత్రులుగా చేయలేదా? అని ప్రశ్నించారు. టీడీపీ శాసనసభా పక్షం బీఆర్ఎస్‌లో విలీనం కాకముందే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మంత్రిని చేశారని, ఇది నైతికమా? అని సవాల్ విసిరారు. రాజకీయంగా తమను ఎదగకుండా చేయడానికే కేసీఆర్ జిల్లాల విభజన చేశారని కడియం శ్రీహరి ఆరోపించారు. ఎంతో చరిత్ర ఉన్న వరంగల్‌ను ఆరు జిల్లాలుగా చేయడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించి నట్లు తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన్ని సిద్ధాంతపరంగా విభేదించానని ఎమ్మెల్యే అన్నారు. మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రైవేట్ యూనివర్సిటీలు ఇవ్వడానికే తన స్థానంలో సబితను విద్యాశాఖ మంత్రిని చేశారని ఆయన ఆరోపించారు. ప్రైవేట్ యూనివర్సిటీలకు తాను వ్యతిరేకమని.. అన్ని విషయాలు త్వరలోనే బయటపెడతానని హెచ్చరించారు.

# ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి

### కడియం, దానంలకు క్లీన్‌చిట్‌పై కెటిఆర్

పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి శాసనసభాపతి ప్రసాద్ కుమార్ క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు. ఇది కేవలం ఒక తీర్పు కాదు.. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించే ఉదాహరణ అని పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయన్నారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. సరైన సమయంలో సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్‌చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అవమానించడమేనని వ్యాఖ్యానించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు అని కేటీఆర్ అభివర్ణించారు. ఇది కేవలం తీర్పు కాదు.. అధికారంలో ఉన్న వారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థను ఉపయోగించే ఉదాహరణ అన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన పదవులను లాభాల కోసం మార్చుకుంటే.. స్పీకర్ దానికి ఆమోద ముద్ర వేస్తే.. ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ నిలుస్తాయని ప్రశ్నించారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసానికి దెబ్బ అని అన్నారు.

# అంబేడ్కర్ రాజ్యాంగం కాదు.. కాంగ్రెస్ రాజ్యాంగం

### స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి అనర్హత పిటిషన్లను స్పీకర్ గడ్డం ప్రసాద్ కొట్టివేయడంపై బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పందించారు. స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నది అంబేద్కర్ రాజ్యాంగం కాదు.. కాంగ్రెస్ రాజ్యాంగమని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ద్వంద్వ నీతికి స్పీకర్ తీర్పు నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రజల తీర్పును కాలరాసి కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ టికెట్ మీద ఎంపీగా పోటీ చేసిన దానం నాగేందర్, కూతుర్ని కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేయించి, కండువా వేసుకుని తిరిగి చేతి గుర్తుకు ఓటేయమని కోరిన కడియం శ్రీహరికి క్లీన్‌చిట్ ఇవ్వడం కాంగ్రెస్ మార్క్ రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు.నిత్యం రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణలో ఆరు గ్యారంటీల అమలును గాలికి వదిలేయడమే కాదు.. రాజ్యాంగాన్ని కూడా గాలికి వదిలేశాడని నిరంజన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ

నిధుల దోపిడీకి ఇక్కడ అధికారాన్ని అడ్డుపెట్టుకున్నారు అనడానికి ఇంతకన్నా సాక్ష్యం ఏం కావాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంలా మారిందని అన్నారు. అందుకే ఇక్కడి పరిణామాలపై, ఇక్కడి ప్రభుత్వ అరాచకాలపై కాంగ్రెస్ అధిష్ఠానం నోరెత్తడం లేదని విమర్శించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com